తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ : fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
8-11-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 278, పేజీలు : 10+4 వెల : 6.50



# సిఆర్‌డిఎ చట్ట సవరణలు వద్దు

## అమరావతి రైతుల నిరసన

**విజయవాడ, నవంబరు7, ప్రభాతవార్త ప్రతినిధి:** సీఆర్డీఏ చట్ట సవరణపై అమరావతి రైతులు అభ్యంతరం వ్యక్తం చేసారు. విజయవాడలోని సీఆర్డీఏ కార్యాలయం సోమవాకం ఎదుట కొద్ది సేపు నిరసన వ్యక్తం చేసారు.ఇతర ప్రాంతాల పేదలకు ప్లాటు కేటాయింపును తప్పుపట్టారు.తమ డిమాండ్‌లను పరిగణనలోకి తీసుకోవాలని కోరుతూ సీఆర్డీఏ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు.గతంలో రైతులకు, ప్రభుత్వానికి జరిగిన ఒప్పందాలు,ఇళ్ళ ప్లాట్లు కేటాయింపుపై జరిపిన అగ్రిమెంట్‌లు, చట్టాలు చేసిన విషయాన్ని వివరిస్తూ వినతి పత్రంలో 22 అంశాలను రైతులు ప్రస్తావించారు. వైకాంగ్రెస్ ప్రభుత్వం స్వప్రయోజనాల కోసం చట్టాలను మారుస్తోందని నిరసన సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేసారు.

రాజధాని ప్రాంతంలో పేదలకు ప్లాట్లు ఇవ్వాలని చట్టం ఉందని తెలిపారు. సీఆర్డీఏ చట్టం మార్పును వ్యతిరేకిస్తున్నారు.ఈ విషయంలో ప్రభుత్వం దిగిరాకుంటే న్యాయపోరాటానికైనా సిద్దమన అమరావతి రైతులు స్పష్టం చేసారు.విజయవాడ, గుంటూరు ప్రాంతాలకు చెందిన భిన్న వర్గాలకు చెందిన పేదలకు ఇళ్ళ స్థలాలు అమరావతి ప్రాంతంలో కేటాయించాలనే నిర్ణయం మేరకు ఏపీ ప్రభుత్వం సీఆర్డీఏ చట్టంలో సవరణలు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసింది.

ఇందుకు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఆమోదం తెలపడంతో ప్రభుత్వ సవరణలపై నోటిఫికేషన్ ఇచ్చింది.ఈ పరిణామాల నడుమ అమరావతి రైతులు సీఆర్డీఏ చట్ట సవరణలపై తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నారు.సీఆర్డీఏ కార్యాలయంలో చట్ట సవరణ వ్యతిరేకిస్తూ వినతి పత్రం సమర్పించారు.



సోమవారం న్యూఢిల్లీలో నర్సింగ్ సిబ్బందికి నేషనల్ ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డులు ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

# 10% కోటా సబబే

వచ్చినట్లయింది. అగ్రవర్ణాల్లో వెనుకబడిన వర్గాలకు 10శాతం కల్పిస్తూ, 103వ రాజ్యాంగ సవరణ చేపట్టింది కేంద్రం. అయితే చెల్లుబాటును సవాల్ చేస్తూ పలు పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఈ పిటిషన్లపై ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణ చేపట్టింది. గతనెలలో తీర్పును రిజర్వ్‌లో ఉంచింది సుప్రీం ధర్మాసనం. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ప్రవేశాలు,ఉద్యోగాల్లో పది శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి గత రాజ్యాంగపరమైన చెల్లుబాటు గురించి 40 దాకా పిటిషన్లు దాఖలు అయ్యాయి. చీఫ్ జస్టిస్ యు.యు.లలిత్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణ చేపట్టి అన్ని వాదనలు వింది. ఇడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రిజర్వేషన్లలో కేటా కల్పిస్తూ 2019లో కేంద్ర ప్రభుత్వం 103వ రాజ్యాంగ సవరణ చేసింది. ఈ రిజర్వేషన్ల చెల్లుబాటును సవాలు చేస్తూ అదే యేడాది పలు పిటిషన్లు దాఖలు కగా, అందులో జన్‌హిత్ అభియాన్' ప్రముఖంగా ఉంది. ఇడబ్ల్యూఎస్ కోటా అమలు చేస్తే, ఎస్సీ, ఎస్టీలతోపాటు ఇతర వెనుకబడిన వర్గాలకు ప్రస్తుతమున్న 50 శాతం రిజర్వేషన్ల పరిధి దాటుతుందన్నది ప్రధాన అభ్యంతరం. రిజర్వేషన్లపై ఇందిరాసాహ్నీ తీర్పుద్వారా విధించిన 50 శాతం సీలింగ్ పరిమితిని అగ్రవర్ణపేదలకోటా ఉల్లంఘించలేదని ముగ్గురు న్యాయమూర్తులు పేర్కొన్నారు. రాష్ట్రం అన్నింటిని కలుపుకొని సమానత్వసమాజం కోసం మార్చిలో ఎప్పటికప్పుడుప్రత్యేకనిబంధనలు చేయవచ్చని, ఇడబ్ల్యుఎస్‌కోటా పై ఈముగ్గురు కూడా పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన చర్యను సమర్థిందగినదేనన్నారు. ప్రైవేట్ అన్ ఎయిడెడ్ సంస్థలకు అగ్రవర్ణ పేదలకోటాను వర్తింపచేయడం రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణక్రమాన్ని ఉల్లంఘించలేదని వారన్నారు. చీఫ్‌జస్టిస్ యుయులలిత్ తన చివరి పనిదినంరోజున కీలక తీర్పును వెలువరించే బెంచ్‌కు అధ్యక్షత వహించారు. జస్టిస్ ఎస్ రవీంద్రభట్‌యొక్క మైనార్టీ అభిప్రాయంతో ఆయన ఏకీభవించారు. ఆర్థిక ప్రనమాణాల ఆధారంగా రిజర్వేషన్లను ప్రత్యేకంగా అనుమతించదగినవేనని అన్నారు. అయితే సమానత్వంతో పేదలను మనిహాయించినందున రాజ్యాంగసవరణలను కొట్టివేయాలని, వారన్నారు. అయితే దీనివల్ల వెనుకబడిన తరగతులకు డబుల్ ప్రయోజనాలుంటాయన్న వాదనను కూడా తెచ్చారు. అయితే ప్రభుత్వం విచక్షణతో అధ్యయనంచేసి నిరుపేదలకు ఆర్థికంగా బలహీనవర్గాలకు ఈ రిజర్వేషన్ల ప్రత్యేకకేటాయింపులు చేయవచ్చని అభిప్రనాయపడ్డారు. ఇది ఎంతమాత్రం రాజ్యాంగ ఉల్లంఘన కిందకు రాదని పేర్కొన్నారు. ఏడురోజులపాటు రాజ్యాంగధర్మాసనం వివిధ వర్గాల వాదనలనువిన్నతర్వాత సెప్టెంబరు 27వ తేదీన తీర్పుకోసం వాయిదావేసింది. తదనంతరం సుదీర్ఘ విచారణ తర్వాత సోమవారం తన తీర్పును వెల్లడించింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ ఎన్నికల్లో అధికార బిజెపి ఓటమి తర్వాత వెంటనే 103వ రాజ్యాంగసవరణద్వారా 2019 జనవరిలో కేంద్రం ఆమోదించింది. ఈ కోటాను పలువురు సుప్రీంకోర్టులో సవాల్‌చేసారు. ఐదుగురు న్యాయమూర్తుల విస్తృత ధర్మాసనం సుదీర్ఘవిచారణజరిపింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యుయులలిత్; జస్టిస్ దినేశ్ మహేశ్వరి, జస్టిస్ ఎస్?రవీంద్రభట్, జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ జెజి పార్దీవాలాలతోకూడిన ఐదుగురుసభ్యుల రాజ్యాంగ ధర్మాసనం విచారణనుపూర్తిచేసి తీర్పును రిజర్వులో ఉంచింది. ధర్మాసనంలోని నలుగురు న్యాయమూర్తులు 10శాతం కోటాను సమర్థించగా మరొక్క న్యాయమూర్తిమాత్రం భిన్నమైన తీర్పురాసారు. చివరిగా ధర్మాసనం మెజార్టీ న్యాయమూర్తులు సమర్థించడంతో తీర్పు కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగానే వచ్చింది.

# నేడు సంపూర్ణ చంద్రగ్రహాణం

సంభవించనుంది. ఈ గ్రహణం బారత కాలమానం ప్ర కారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు మొదలై రాత్రి ఆరున్నర గంటల వరకు వుంటు ంది. భారత్‌లో మాత్రం సాయంత్రం ఐదు గంటల 20 నిమిషాలకు మొదలై ఏడు గంటల 26 నిమిషాలకు ముగుస్తుంది. భారత్‌లో మంగళవారం నాడు చంద్రోదయం సాయంత్రం ఐదు గంటల 59 నిమిషాలకు అవుతుంది. అంతకు ముందే గ్ర హణం మొదలై విడిచే సమయం అవుతుండడంతో చంద్రోదయం సమయంలోనే గ్రహణం వుంటుంది. భారత్‌లోని అన్ని నగరాలలో ఒక్కో సమయంలో గ్రహణం కని పిస్తుండడం గమనార్హం. సూర్యుడు, చంద్రుడి మధ్య భూమి వచ్చినపుడు చంద్ర గ్రహణం ఏర్పడుతుంది సూర్యుడి నుంచి వచ్చే కిరణాలు చంద్రుడిపై పడకుండా భూమి ఆపుతుంది. దీన్నే చంద్ర గ్రహణంగా పిలుస్తారు. ఇలాంటి పాక్షిక సుదీర్ఘ చంద్ర గ్రహణం 1440లో సంభవించిందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఆ తరువాత ఇదే తొ లిసారి. దీని తరువాత 2489లో మళ్లీ ఇలాంటి చంద్ర గ్రహణం ఏర్పడనుందని వారం టున్నారు.

ఈ గ్రహణం ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా, ఆస్ట్రేలియా, ఈశాన్య ఆసియా దేశాలలో బాగా కనిపించనుంది. సంపూర్ణ చంద్ర గ్రహణం నేపథ్యంలో ప్రసిద్ధ తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రంతో పాటు శ్రీశైలం క్షేత్రం, యాదాద్రి సహా అన్ని దేవాలయాలు ఉద యం తొ మ్మిది గంటలకే మూసివేస్తున్నారు. తిరిగి రాత్రి శుద్ధి కార్య క్రమాలు జరిగాక రాత్రి తొమ్మిది గంటలకు తెరుస్తారు. కాగా ఇళ్లలో పూజా గృహాలు కలిగిన వారు కూడా ఉదయం తొమ్మిది గంటలకే పూజాదికాలు పూర్తి చేసి, మూ సివేయాలని, ఆ తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవకూడదని ప్రముఖ ఆగమన పండితులు శేషం రామచ ంద్రా చార్య తెలిపారు. ఈ సారి వచ్చే చంద్ర గ్రహణం మేష రాశి వారిపై ప్రభావం చూపనుందని ఇదే సమయంలో వృశ్చికం, వృషభ రాశి, తులా, కన్యా రా శి వారు కూడా జాగ్రత్తగా వుండాలని ఆయన తెలిపారు. మేష రాశి వారు గ్రహణాన్ని వీక్షించక పోవడం మంచిదని, గ్రహణ సమయంలో దైవారధన చేయడం మంచిదని ఆయన తెలిపారు. భారత్‌లో ఈశాన్య రాష్ట్రాలైన అరుణాచల్ ప్ర దేశ్, అస్సాం సహా తూర్పు రాష్ట్రాలైన పశ్చిమ బెంగాల్, ఒడిషాలలో సంపూర్ణ చ ంద్ర గ్రహణం పూర్తి గా కనిపి స్తుందని అధికారులు తెలిపారు. హైదరాబాద్ సహా ఇ తర ప్రాంతాలలో పాక్షికంగానే కనిపిస్తుందని వారు తెలిపారు. కాగా ఈ గ్రహణం ఢిల్లీ నగరంలో సాయ ంత్రం 5.28 గంటలకు మొదలై 7.26 గంటలకు ముగుస్తుంది. కోల్‌కతాలో 4.52 గంటలకు మొదలై 7.26 గంటలకు ముగుస్తుంది. ముంబాయి లో 6.01 గంటలకు మొ దలై 7.26 గంటలకు ముగుస్తుంది. హైదరాబాద్‌లో 5.42 గంటలకు మొదలై 7.26 గంటలకు ముగుస్తుంది. చెన్నై నగరంలో 5.38 గ ంటలకు మొదలై 7.26 గంటలకు ముగుస్తుంది.

# పేరు మార్పుపై పబ్లిక్ నోటీస్

తెలియజేయునది ఏమనగా ఎన్నికల సంఘం వద్ద నమోదైన రాజకీయ పార్టీ అనగా తెలంగాణ రాష్ట్ర సమితి,ప్రధాన కార్యాలయం,తెలంగాణ భవన్,రోడ్ నెం.10,బంజారాహిల్స్, హైదరాబాద్ 34,దాని పేరును భారత్ రాష్ట్ర సమితిగా మార్చుటకు ప్రతిపాదిస్తున్నది. ప్రతిపాదిస్తున్న కొత్త పేరు పట్ల ఎవరికైనా ఏదైనా అభ్యంతరం ఉంటే వాటికి గల కారణాలతో తమ అభ్యంతరమును ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాకు ప్రకటన ప్రచురణ నుంచి 30 రోజులలోగా పంపవలెను అని ప్రకటించారు. ఇదిలా ఉండగా, నాడు సిద్దిపేట ఉప ఎన్నిక ఫలితాలు టిఆర్ఎస్ ఏర్పాటుకు,నేడు మునుగోడు ఉప ఎన్నిక ఫలితాలు బిఆర్ఎస్ ఏర్పాటుకు వెన్నుదన్నుగా నిలిచాయని చెప్పవచ్చునని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. స్థాపించిన టిఆర్ఎస్‌ను గెలిపించిన నాటి సిద్దిపేట ఉప ఎన్నిక, తెలంగాణను స్వారాష్ట్రంగా దేశంలో భాగస్వామ్యం చేస్తే నేటి మునుగోడు ఉప ఎన్నిక తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి దశ దిశను చూచించమని నిర్దేశిస్తుందని వెల్లడించాయి. మునుగోడు ఉప ఎన్నికను కేవలం రాజకీయాల కోణంలోంచి మాత్రమే కాకుండా తెలంగాణ ప్రస్తానంలో మేలి మలుపు కోణంలోంచి పరిశీలించాలని పేర్కొన్నాయి.

# ఒకరోజు ముందే..

పదవీవిరమణ గడువు మంగళవారం వరకూ ఉన్నప్పటికీ గురునానక్ జయంతిని పురస్కరించుకుని సెలవు దినం కావడంతో ఆయన సోమవారమే పదవీవిరమణచేసారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆయన 74 రోజులపాటు విదుల్లో కొనసాగారు. జస్టిస్ ఎన్వీరమణ పదవీవిరమణ తర్వాత సిజెఐగా పదవీబాధ్యతలుచేపట్టిన జస్టిస్ లలిత్‌సుప్రీంకోర్టులో సుదీర్ఘకాలంగా న్యాయమూర్తిగా సేవలందించారు. జస్టిస్ లలిత్ తన వారసుడిగా జస్టిస్ వైవిచంద్రచూడ్‌ను సిఫారసుచేసారు. ఈక్రమంలోసోమవారం జస్టిస్ లలిత్ పదవీవరహనచేయడంతో కొత్తజస్టిస్ చంద్రచూడ్ తదుపరి భారతప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలుచేపట్టనున్నారు. ఆయన ఈనెల 9వ తేదీ బాధ్యతలు స్వీకరిస్తారని సుప్రీం కోర్టు న్యాయవాదులు చెపుతున్నారు. జస్టిస్ చంద్రచూడ్ నియామకానికి సంబంధించి గతంలోనే కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. లలిత్ సిఫారసుచేసిన చంద్రచూడ్‌పేరును రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకూడా ఆమోదించారు. దీనితో కేంద్ర ప్రభుత్వం ప్రత్యే గజిట్‌నోటిఫికేషన్‌కూడా వెలువరించింది.



న్యూఢిల్లీలో సోమవారం కేంద్రం హోంమంత్రి అమిత్‌షాకు నివేదిక సమర్పిస్తున్న గవర్నర్ తమిళిసై

# అమిత్‌షాకు నివేదిక

పరిస్థితులు,రతాష్ట్ర ప్రభుత్వ వ్యవహార శైలి,మునుగోడు బైపోల్ పరిణామాలు,మొయినాబాద్ ఫాంహౌజ్ వ్యవహారంపైనా చర్చ జరగి ఉండొచ్చనే అంచనాలు వెలువడుతున్నాయి. మునుగోడు బైపోల్ ఫలితాలు వచ్చిన మరుసటి రోజే గవర్నర్ తమిళిసై ఢిల్లీకి వెళ్లి అమిత్‌షాతో భేటీ కావడంపై రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది.

# చెప్తున్నా పట్టించుకోరా?

బిల్లును వర్షాకాల సమావేశాల సందర్భంగా సెప్టెంబర్ 13నే రాష్ట్ర శాసనసభ,శాసనమండలి ఏకగ్రీవంగా ఆమోదించింది. ఆ తర్వాత దాన్ని అసెంబ్లీ సచివాలయం నుంచి గవర్నర్ ఆమోదానికి పంపారు. సాధారణంగానైతే ఉభయ సభలు ఆమోదించిన బిల్లులపై గవర్నర్ వారంలోగా సంతకం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతారు. అనంతరం న్యాయశాఖ గెజిట్లు విడుదల చేయగానే ఆ బిల్లులు అమల్లోకి వస్తాయి. తెలంగాణ శాసనసభ, శాసన మండలి ఆమోదించిన 7 బిల్లులు ప్రస్తుతం గవర్నర్ వద్దే పెండింగ్‌లో ఉన్నాయి. అందులో కీలకమైన విశ్వవిద్యాలయాల ఉమ్మడి నియామక బిల్లు ఒకటి. పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలు,విశ్వవిద్యాలయాల్లోనూ అధ్యాపకుల భర్తీని చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందుకోసం ఉమ్మడి నియామక బోర్డును ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు గవర్నర్ ఆమోదం పొందకపోవడంతో ప్రస్తుతం విశ్వవిద్యాలయాల్లో నియామకాలు చేపట్టేందుకు వీలు లేకుండా పోయింది. ఇటీవల విద్యార్థి సంఘాలు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి బిల్లు ఆమోదంపై ఒత్తిడి వస్తోంది. రెండు రోజుల్లో బిల్లు ఆమోదించకపోతే రాజ్‌భవన్ ముట్టడిస్తామని తెలంగాణ విశ్వవిద్యాయాల విద్యార్థి జేఏసీ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలోనే గవర్నర్ తమిళిసై రాష్ట్ర ప్రభుత్వానికి,యుజీసీకి లేఖ రాశారు. గత మూడేళ్లుగా ఖాళీలను భర్తీ చేయాలని పదేపదే చెబుతున్నా, ఎందుకు పట్టించుకోవడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కొత్తగా ఉమ్మడి నియామక బోర్డు తీసుకురావడం ద్వారా మళ్లీ న్యాయపరమైన చిక్కులు తలెత్తుతాయని, నియామకాలు ఆలస్యమవుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేగాక విశ్వవిద్యాలయాలు దెబ్బతింటాయని లేఖలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి రాజ్‌భవన్‌కు వచ్చి బిల్లుపై చర్చించాలని తమిళిసై సూచించారు.

## వారం - వర్జ్యం

**8-11-2022 మంగళవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
కార్తిక మాసం, శుక్ల పక్షం, కార్తి విశాఖ
పూర్ణిమ మ.3-11; భరణి రా.01-09
వర్జ్యం ఉ.10-21 ల 11-59
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** స్త్రీలకు శుభ యోగం. భాగస్వామ్య వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

**వృషభం:** ఆకస్మిక ధన లాభం. ఖర్చులు కూడా అదే స్థాయిలో ఉంటాయి.

**మిథునం:** వృధా కాలక్షేపం చేస్తారు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**కర్కాటకం:** డ్రైవింగ్‌లో మెళకువలు నేర్చుకుంటారు. వ్యాపారులకు పోటీ అధికం.

**సింహం:** సొంతింటి స్వప్నం సాకారమవుతుంది. చిరు వ్యాపారులకు సామాన్యం.

**కన్య:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. దేవాలయాలు సందర్శిస్తారు.

**తుల:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటారు.

**వృశ్చికం:** సాహస యాత్రలు చేస్తారు. ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి.

**ధనుస్సు:** ప్రారంభించిన పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఆకస్మిక ప్రయాణ సూచన.

**మకరం:** విలువైన వస్తువులు కొనుగోలు. ఆరోగ్య సమస్యలు ఉంటాయి.

**కుంభం:** విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం. అనుకోని ప్రయాణం చేస్తారు.

**మీనం:** వృద్ధాశ్రమాలకు చేయూతనిస్తారు. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# సుప్రీంలో ఊరట

ఊరట లభించింది. ఈ వ్యాజ్యాలు నిర్వహించదగినవి కావని కావని వెల్లడించారు. బెంచ్‌పై జస్టిస్ సుధాంశు ధూలియాకూడా ఇదే అభిప్రనాయం వ్యక్తంచేసారు. అంతకుముందు సుప్రీంకోర్టు జార్ఖండ్ హైకోర్టు జారీచేసిన ప్రసీడింగ్స్‌ను కూడా పెండింగ్‌లో ఉంచింది. సోరెన్‌ప్రజాప్రాతినిథ్యచట్టం నిబంధనలను కూడా ఉల్లంఘించారని కేసులు దాఖలయ్యాయి. విచారణకు అనుమతించడం అన్న అంవాలపై దాఖలయిన రిట్‌పిటిషన్లను కొట్టివేయలేమని జార్ఖండ్ హైకోర్టు వెల్లడించింది.

అంతకుముందు మే 24వ తేదీ టాప్‌కోర్టు హైకోర్టును ముందు ప్రాథమిక అభ్యంతరాలను విచారించాలని, ఆ తర్వాతనే పిటిషన్లు విచారణయోగ్యమా కాదా అన్నది నిర్ధారించాలన్నారు. వివిధ సంక్షేమ నిధులను డొల్లకంపెనీల సాయంతో దారిమళ్లిం చారని ఆయనపై అభియోగాలు దాఖలయ్యాయి. సోరెన్; మరికొందరు ఈ డొల్లకంపెనీల తోనే అవకతవకలు,అవినీతికి పాల్పడ్డారని అభియోగాలు ఎదురయ్యాయి. తనపై దాఖలయిన అవినీతి, దారిమళ్లింపు, మనీలాండరింగ్ ఆరోపణలను ముఖ్యమంత్రి సోరెన్ కొట్టివేసారు. ప్రత్యర్థులకుట్రలేనని ప్రత్యారోపణలుచేసారు.

# అప్రూవర్‌గా అరోరా

రాధా ఇండస్ట్రీస్ బ్యాంకు ఖాతాకు కోటి రూపాయలు బదిలీ అయినట్లు సిబిఐ తేల్చింది. అరోరా, ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియాకు అత్యంత సన్నిహితుడుగా సిబిఐ చెబుతోంది. ఈ క్రమంలోనే వీరిపై ఐపిసి 120(బి)తో పాటు ఐపిసి 477, అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 7 కింద కేసులు న మోదు చేశారు. ఈ కేసులో అరోరాతో పాటు అభిషేక్ రావు, సమీర్ మహేంద్రును సిబిఐ అరెస్టు చేయడం తెలిసిందే.

అయితే అరోరా అనూహ్యంగా తాను అప్రూవర్‌గా మారుతానని సిబిఐకి చెప్పడం సంచలనం రేపింది. దీంతో సిబిఐ అరోరా నుంచి వాంగ్మూలం తీసుకోవడంతో పాటు ఢిల్లీ సిబిఐ కోర్టు న్యాయమూర్తి ఎంకె నాగ్‌పాల్ ఎదుట హాజరు పరిచారు. అనంతరం అరోరా తాను అప్రూవర్‌గా మారుతున్నట్లు న్యాయ మూర్తి ఎదుట చెప్పాడు. ఈ కేసులో తాను అప్రూవర్‌గా మారుతున్నానని, ఈ విషయంలో ఎవరి ఒత్తిడి తనపై లేదని అతను న్యాయమూర్తికి తెలిపాడు.

ఈ కేసులో సిబిఐ విచారణకు తాను పూర్తిగా సహకరిస్తానని, ఎలాంటి ఇబ్బందులకు గురిచేయనని అరోరా తెలిపాడు. దీని తరువాత ఈ కేసును విచారించిన న్యాయమూర్తి తదుపరి విచారణను ఈ నెల 14 తేదీకి వాయిదా వేశారు. మరోవైపు ఈ కేసులో సి బిఐ అరెస్టు చేసిన హైదరాబాద్ వాస్తవ్యుడు అభిషేక్ రావు బెయిలు పిటిషన్‌ను ఢిల్లీ సిబిఐ కోర్టు కొట్టివేసిన వారం రోజుల వ్యవధిలోనే కీలక నిందితుడు అరోరా అప్రూ వర్‌గా మారడంతో పాటు దీనిపై న్యాయమూర్తి ఎదుట వాంగ్మూలం ఇవ్వడంతో ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించి మరిన్ని అరెస్టులు జరిగే వీలుందని తెలుస్తోంది.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:07/11/22

DAY - SINGAM SERIES Dr No:160
1st Prize Rs.100000/- 826794
2nd Prize Rs.7000/- 41482
3rd Prize Rs.3500/-
03306 16218 19189 22452 41904
67181 73701 75097 77067 88633
4th Prize Rs.200/-
0026 2441 3776 4731 4920 6231 6531
6774 9810 9898
5th Prize Rs.100/-
0460 0595 3050 3071 3195 4165 4565
7460 8443 8931
6th Prize Rs.50/-
0007 1032 3444 4689 6036 7322 9237
0103 1042 3468 4772 6160 7568 9246
0152 1542 3513 4800 6227 7668 9531
0184 1889 3517 5074 6329 7849 9644
0213 1960 3851 5088 6382 8148 9676
0494 2149 4133 5164 6438 8164 9692
0641 2186 4183 5180 6566 8188 9913
0652 2272 4188 5302 6691 8306 9971
0757 2464 4222 5430 6710 8509 9974
0806 2487 4229 5531 6968 8519 9980
0860 2753 4240 5659 7051 8572
0882 3096 4280 5699 7053 8715
0889 3198 4395 5812 7137 8831
0963 3279 4527 5992 7146 9015
0968 3401 4596 6003 7295 9129

DAY - KUIL SERIES Dr No:160
1st Prize Rs.100000/- 333458
2nd Prize Rs.7000/- 36153
3rd Prize Rs.3500/-
09838 13438 36003 38030 39772
41538 51208 55612 84973 90847
4th Prize Rs.200/-
0030 1571 2771 3548 3714 4062 4368
5613 6066 7032
5th Prize Rs.100/-
0277 1043 1718 3010 5067 5341 5656
5761 6081 6218
6th Prize Rs.50/-
0014 2235 3418 4913 6229 7748 8742
0032 2425 3424 4941 6306 7820 9125
0033 2532 3442 5073 6393 7862 9244
0259 2697 3511 5105 6444 7930 9268
0454 2752 3728 5177 6541 8128 9361
0777 2813 3740 5216 6601 8196 9457
0896 2864 3845 5309 6641 8338 9628
0995 2907 3869 5914 6653 8385 9892
1050 2949 4174 5951 6726 8408 9896
1143 2996 4180 5957 7128 8431 9950
1316 3008 4319 6060 7140 8560
1359 3013 4487 6087 7440 8584
1673 3179 4712 6098 7473 8691
1759 3231 4785 6121 7475 8700
1874 3265 4853 6135 7650 8707

ROSA DEER ROYAL MONDAY
DrawDate on:07/11/22

DAY - ROSA SERIES Dr No:160
1st Prize Rs.100000/- 172533
2nd Prize Rs.7000/- 89266
3rd Prize Rs.3500/-
04865 06890 07364 07740 10502
30895 42043 46834 80665 90747
4th Prize Rs.200/-
0359 0832 2459 5962 6871 7722 8164
8524 9273 9864
5th Prize Rs.100/-
0482 3038 3151 3643 4102 6380 7100
7716 7928 9001
6th Prize Rs.50/-
0008 1784 2816 3901 6064 7557 8757
0016 1850 2821 3912 6323 7597 8824
0184 1915 2969 4240 6505 7709 8833
0216 1942 3166 4441 6539 7852 8922
0328 2038 3171 4930 6555 7906 9191
0873 2086 3178 4974 6597 7997 9435
0903 2208 3265 5067 6641 8137 9459
0929 2283 3275 5232 6647 8254 9806
0944 2374 3329 5239 6655 8278 9818
1011 2471 3351 5274 6733 8424 9869
1020 2475 3375 5571 6842 8461
1445 2607 3558 5591 6921 8479
1527 2654 3693 5599 7046 8594
1584 2745 3701 5603 7286 8648
1723 2781 3719 5724 7382 8662

DAY - DEER SERIES Dr No:160
1st Prize Rs.100000/- 257925
2nd Prize Rs.7000/- 33361
3rd Prize Rs.3500/-
06079 10417 17620 21732 22277
26911 54207 59250 80517 87622
4th Prize Rs.200/-
0089 1892 3238 4432 4740 5592 5647
7334 8147 9524
5th Prize Rs.100/-
0302 1212 1669 2830 3055 4595 5383
6517 6810 8089
6th Prize Rs.50/-
0000 0749 1911 3174 4619 6646 8953
0008 0793 1913 3202 4730 7137 9161
0010 0816 1932 3223 5043 7181 9263
0107 0957 2044 3402 5190 7385 9288
0177 1071 2069 3464 5219 7589 9306
0236 1089 2099 3539 5220 7662 9548
0278 1234 2127 3571 5245 7731 9710
0301 1328 2349 3721 5272 7779 9752
0345 1491 2469 3753 5388 8193 9816
0460 1508 2488 3928 5520 8260 9875
0489 1523 2625 4290 5626 8337
0568 1592 2826 4420 5960 8566
0664 1638 2942 4468 6026 8737
0696 1705 3002 4486 6084 8812
0717 1712 3099 4572 6418 8831

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:07/11/22

DAY - THANGAM SERIES Dr No:160
1st Prize Rs.100000/- 581251
2nd Prize Rs.7000/- 65236
3rd Prize Rs.3500/-
07186 10859 31340 44417 53684
63264 77045 86260 99831 99959
4th Prize Rs.200/-
0491 1332 3465 3482 4179 4279 4316
6354 9708 9857
5th Prize Rs.100/-
1102 1287 1375 1999 4676 5628 5850
6131 6447 8215
6th Prize Rs.50/-
0043 2486 3670 4869 6238 7548 9111
0061 2600 3712 4979 6286 7577 9211
0401 2732 3773 4996 6638 7620 9258
0467 2801 3913 5021 6652 8014 9386
0657 2802 3923 5064 6740 8041 9401
0760 3087 4083 5065 6763 8050 9421
0982 3131 4112 5325 6911 8199 9787
1506 3194 4160 5383 7002 8358 9798
1656 3267 4442 5494 7038 8433 9877
1711 3383 4444 5505 7040 8604 9891
1819 3516 4559 5508 7056 8624
1854 3519 4562 5794 7179 8672
1878 3560 4744 5807 7238 8911
2194 3567 4758 5961 7302 9081
2254 3632 4831 6176 7497 9107

DAY - VAIRAM SERIES Dr No:19
1st Prize Rs.50000/- 945287
2nd Prize Rs.7000/- 57060
3rd Prize Rs.3500/-
04732 07507 21949 22743 36236
45192 47317 61395 73868 95095
4th Prize Rs.200/-
0994 1280 1872 2966 3592 6328 7578
7821 8338 8374
5th Prize Rs.100/-
0224 2266 2847 3166 4302 5344 7384
7649 8275 9285
6th Prize Rs.50/-
0084 1342 2768 3950 5753 6940 9348
0127 1364 2787 3973 5758 7144 9485
0470 1448 2918 3980 5808 7331 9589
0526 1547 2922 4357 5851 7400 9651
0805 1869 3014 4407 5872 7514 9658
0806 1940 3049 4673 5990 7546 9661
0839 1971 3057 4741 6076 7719 9667
0901 1994 3248 4805 6123 7746 9674
0943 2230 3249 4829 6199 7757 9806
1009 2265 3263 4928 6205 7866 9906
1070 2426 3556 5015 6207 8225
1081 2484 3576 5050 6367 8637
1082 2517 3677 5100 6800 8968
1143 2672 3707 5242 6832 9004
1305 2718 3932 5621 6925 9324

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:07/11/22

DAY - NALLANERAM SERIES Dr No:160
1st Prize Rs.50000/- 672123
2nd Prize Rs.7000/- 56417
3rd Prize Rs.3500/-
02248 14249 44645 58561 67450
73150 80969 81949 84433 96840
4th Prize Rs.200/-
0046 1847 2132 2506 4436 5558 6859
6940 9575 9765
5th Prize Rs.100/-
1260 2389 5051 6059 6230 6641 8004
8907 9311 9933
6th Prize Rs.50/-
0014 1879 3052 4835 6116 7280 8595
0127 1922 3199 4905 6223 7432 8622
0172 2090 3200 4907 6401 7476 8633
0218 2151 3272 4909 6415 7509 8784
0530 2166 3316 4984 6424 7510 8906
1048 2210 3634 5045 6458 7515 8941
1053 2219 3655 5162 6581 7662 9051
1272 2322 3747 5372 6681 7877 9259
1279 2416 3849 5377 6765 8105 9483
1285 2434 3974 5436 6776 8155 9688
1293 2528 4239 5460 6926 8195
1314 2529 4559 5539 7032 8217
1519 2541 4636 5765 7189 8523
1821 2690 4723 5885 7204 8538
1840 2749 4803 6041 7217 8570

DAY - MANI SERIES Dr No:19
1st Prize Rs.50000/- 197215
2nd Prize Rs.7000/- 58337
3rd Prize Rs.3500/-
12125 20495 22703 38333 38968
46695 52755 87297 95509 97959
4th Prize Rs.200/-
0215 0288 0817 1070 2347 2385 2900
3056 4531 5892
5th Prize Rs.100/-
0406 1125 1316 3359 3432 4087 5910
7311 7994 9689
6th Prize Rs.50/-
0092 1226 3429 4413 6760 7863 9247
0148 1489 3455 4693 6922 7903 9313
0196 1603 3476 5223 6969 8009 9473
0519 1625 3493 5308 6996 8036 9526
0558 1696 3546 5420 7076 8049 9651
0650 1785 3560 5598 7231 8343 9681
0684 2124 3571 5665 7556 8631 9751
0712 2375 3675 5817 7559 8708 9931
0722 2622 3770 5899 7618 8756 9934
0855 2666 4066 5992 7626 8800 9981
0907 2700 4081 6176 7657 8870
0912 2753 4186 6307 7692 8921
0977 2912 4246 6375 7742 8956
1069 3338 4319 6386 7802 8971
1219 3353 4392 6474 7826 9102

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:07/11/22

DAY - KUMARAN SERIES Dr No:160
1st Prize Rs.50000/- 934439
2nd Prize Rs.7000/- 26525
3rd Prize Rs.3500/-
05508 07331 18590 23881 27688
49179 58730 82274 87464 94208
4th Prize Rs.200/-
0352 0508 1349 1718 2877 3978 4584
5975 6159 7330
5th Prize Rs.100/-
1093 1579 2817 3402 5784 6268 7141
7423 7876 8683
6th Prize Rs.50/-
0020 0922 2620 4310 5930 7181 8944
0047 1193 2729 4318 6075 7291 9126
0282 1720 2821 4486 6104 7372 9176
0293 1741 2870 4554 6157 7487 9301
0348 1751 3051 4729 6163 7544 9411
0382 1831 3082 5081 6389 7703 9519
0414 1934 3324 5278 6547 7999 9697
0445 1941 3373 5320 6714 8027 9757
0461 2059 3412 5377 6758 8033 9805
0539 2085 3609 5439 6841 8115 9869
0609 2176 3874 5548 7016 8224
0639 2198 3896 5620 7048 8291
0698 2238 3918 5626 7064 8318
0864 2555 4123 5659 7075 8534
0900 2566 4282 5768 7169 8915

DAY - VISHNU SERIES Dr No:160
1st Prize Rs.50000/- 934115
2nd Prize Rs.7000/- 64632
3rd Prize Rs.3500/-
00083 07426 21605 24647 35212
37953 57448 63845 76079 94395
4th Prize Rs.200/-
2012 2063 3934 4437 4908 5077 5614
8479 9356 9857
5th Prize Rs.100/-
1269 1417 2205 3171 3254 3315 7487
7680 8504 9966
6th Prize Rs.50/-
0127 1765 3469 4884 6333 7552 9051
0681 1771 3549 4913 6337 7741 9177
0683 1796 3564 4925 6465 7809 9201
0839 2235 3643 5087 6475 7945 9338
0841 2318 3665 5236 6564 7961 9378
0872 2634 3716 5260 6710 8030 9590
0882 2704 3911 5337 6746 8168 9622
0901 2713 4039 5346 6821 8188 9659
1270 2735 4252 5451 6872 8290 9690
1315 2755 4385 5481 6996 8528 9998
1389 2886 4463 5499 7061 8565
1476 2967 4534 5572 7082 8748
1539 3050 4558 5745 7179 8754
1561 3069 4618 6180 7379 8855
1622 3163 4883 6221 7495 8873

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:07/11/22

DAY - SWARNALAXMI SERIES Dr No:160
1st Prize Rs.50000/- 436124
2nd Prize Rs.7000/- 58534
3rd Prize Rs.3500/-
14247 25441 36507 47426 58108
69581 71406 82352 93230 93740
4th Prize Rs.200/-
0454 1162 1379 2368 2561 4469 5549
5941 6181 6795
5th Prize Rs.100/-
1422 3128 5027 6684 6845 7073 7868
7919 8263 9227
6th Prize Rs.50/-
0076 2139 3591 4527 6032 7279 9181
0156 2173 3593 4540 6034 7502 9196
0412 2315 3595 4565 6199 7505 9325
0657 2367 3682 4693 6527 7825 9441
0719 2438 3717 4757 6582 7903 9458
0748 2496 3789 4787 6656 7966 9571
0871 2598 3809 5025 6692 8099 9760
1218 2630 3820 5059 6699 8188 9768
1250 2706 3844 5088 6732 8289 9842
1368 2715 3851 5158 6791 8450 9851
1546 3148 3864 5194 6925 8477
1716 3195 3965 5411 6926 8568
1897 3433 4179 5506 7050 8796
2012 3456 4211 5790 7131 9004
2115 3476 4292 6005 7262 9171

DAY - LION SERIES Dr No:19
1st Prize Rs.50000/- 135993
2nd Prize Rs.7000/- 79549
3rd Prize Rs.3500/-
13914 24845 35584 46606 57892
68154 79410 81103 81718 92538
4th Prize Rs.200/-
1080 1986 3012 3506 4851 5187 5562
5595 7855 8926
5th Prize Rs.100/-
0842 2573 3724 3903 5383 6262 6941
7353 7830 9521
6th Prize Rs.50/-
0169 1607 2957 4065 5666 7336 8678
0347 1650 3050 4068 5743 7516 8711
0487 1874 3131 4169 5750 7547 8894
0524 1884 3147 4198 5809 7570 8937
0539 2169 3209 4239 6009 7612 8943
0603 2275 3348 4355 6102 7626 8957
0651 2325 3395 4488 6443 7649 9299
0688 2350 3453 4499 6457 7726 9393
0739 2421 3531 4644 6476 7800 9475
0820 2440 3585 4784 6615 8040 9968
0965 2504 3587 5071 6636 8383
1179 2620 3805 5124 6969 8526
1497 2673 3883 5143 6972 8633
1521 2775 3902 5371 7054 8643
1556 2857 3977 5441 7263 8651

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-11-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 278, పేజీలు : 10+4 వెల : 6.50


**మోర్బీ ఘటనపై గుజరాత్ హైకోర్టు విచారణ** 5లో

**యుపిలో మహిళలపై విరిగిన పోలీసు లాఠీ**



తెలంగాణలో యాత్ర ముగింపు సందర్భంగా సోమవారం సాయంత్రం కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలో ప్రసంగిస్తున్న రాహుల్‌గాంధీ

# ఎవరూ అడ్డుకోలేరు

## వచ్చే ఎన్నికల్లో తెలంగాణ అధికారం కాంగ్రెస్‌దే

## మహారాష్ట్రలోకి ప్రవేశించిన రాహుల్ యాత్ర

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్7:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర తెలంగాణలో సోమవారం సాయంత్రం ముగిసింది. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం మేనూర్ వద్ద నిర్వహించిన ముగింపు సభలో రాహుల్‌గాంధీ మాట్లాడారు. భారత్ జోడో యాత్ర... కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు సాగుతోంది.యాత్రలో భాగంగా గత 10 రోజులుగా తెలంగాణలో పర్యటించానని, తెలంగాణ నుంచి మహారాష్ట్రలో యాత్ర ప్రవేశిస్తుందని ఆయన తెలిపారు. తెలంగాణలో ఎంతో మంది ప్రజలతో మాట్లాడాను, వారి కష్ట సుఖాలు తెలుసుకున్నారు. ఈ రాష్ట్ర ప్రజలను కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. అయితే, వదిలి వెళ్లాలంటే చాలా బాధగా ఉంది. ఇక్కడి కాంగ్రెస్ కార్యకర్తల పనితీరు ఎంతో గొప్పగా ఉంది.ఇవేమీ మీడియాలో కనిపంచవు, ≫7

# 10% కోటా సబబే



## ఒకరోజు ముందే..

### పదవీ విరమణ చేసిన సిజెఐ లలిత్

### 9న చంద్రచూడ్ బాధ్యతల స్వీకారం

**న్యూఢిల్లీ, నవంబరు 7:** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉదయ్ ఉమేశ్ లలిత్ సోమవారం పదవీ విరమణ చేసారు. తన ≫2

## అగ్రవర్ణ పేదల రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత ఉన్నదన్న సుప్రీంకోర్టు

## కేంద్రానికి భారీ విజయం

## చివరి పనిదినం రోజున కీలక తీర్పు ప్రకటించిన చీఫ్ జస్టిస్ లలిత్



**న్యూఢిల్లీ, నవంబరు 7:** అగ్రవర్ణాల్లో వెనుకబడిన వర్గాల ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై సోమవారం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. సిజెఐతో పాటు నలుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధత ఉంటుందని తీర్పు ఇచ్చింది. న్యాయమూర్తుల్లో ముగ్గురు ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధత ఉంటుందని ప్రకటించగా, ఒక్కరు మాత్రం తీర్పునతో విబేధించారు. దీంతో ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వానికి భారీ విజయం దక్కినట్లయింది. తీర్పు వెలువరించే సమయంలో సిజెఐ యూయూ లలిత్ ఉన్నత విద్యలో ఆర్థికంగా వెనుకబడిన విభాగం (ఇడబ్ల్యూఎస్) రిజర్వేషన్ల రాజ్యాంగ చెల్లుబాటు, ఆర్థిక పరిస్థితుల ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగ సమస్యలకు సంబంధించిన అంశంపై నాలుగు తీర్పులు వెలువడాల్సి ఉందని తెలిపారు. మొదట జస్టిస్ దినేశ్ మహేశ్వరి మాట్లాడుతూ, ఇడబ్ల్యూఎస్ సవరణ సమానత్వ కోడ్‌ను ఉల్లంఘించదు. రాజ్యాంగంలోని ముఖ్యమైన లక్షణాలను ఉల్లంఘించలేదు. 50శాతం ఉల్లంఘన ప్రాథమిక నిర్మాణాన్ని ఉల్లంఘించదని తీర్పు ఇచ్చారు. ఆ వెంటనే జస్టిస్ బేలా ఎం త్రివేది మాట్లాడుతూ, తన తీర్పు జస్టిస్ మహేశ్వరితో ఏకీభవించిందని, జనరల్ కేటగిరీలోని ఇడబ్ల్యూఎస్ కోటా చెల్లుబాటు అయ్యేదని, రాజ్యాంగబద్ధమని చెప్పారు. జస్టిస్ జెబి పార్దివాలా రాజ్యాంగం యొక్క 103వ సవరణ చట్టం 2019 యొక్క చెల్లుబాటును కూడా సమర్ధించారు, ఇది సాధారణ వర్గంలో 10 శాతం ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ను అందిస్తుందన్నారు. అయితే జస్టిస్ రవీంద్ర భట్ మాత్రం భిన్నాభిప్రాయంతో తీర్పు వెల్లడించారు. 103వ రాజ్యాంగ సవరణ యొక్క చెల్లుబాటును సమర్ధిస్తూ మెజారిటీ తీర్పుతో విభేదించారు. దీంతో మెజార్టీ తీర్పు కేంద్ర నిర్ణయానికి అనుకూలంగా ≫2

**హత్యాచార కేసులో ఆ ముగ్గురికి ఉరిశిక్ష రద్దు: సుప్రీం** 5లో



## జార్ఖండ్ సిఎంకు సుప్రీంలో ఊరట

### ప్రజాప్రయోజన వ్యాజ్యాల విచారణకు నో

**రాంచి,నవంబరు7:** జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్‌పై దాఖలయిన ప్రజాప్రయోజన వ్యాజ్యాలను సుప్రీంకోర్టు కొట్టివేసింది. డొల్లకంపెనీల సాయంతో మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారని దాఖలయిన ప్రజాప్రయోజనవ్యాజ్యాలు విచారణకు అనుమతించలేమని స్పష్టంచేసింది. అంతే కాకుండా సిబిఐ దర్యాప్తునకు ఆదేశించాలని కోరిన పిటిషన్లను కూడా సుప్రీం అనుమతించలేదు. ఈ పిటీషన్లపై సోరెన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. రాష్ట్ర హైకోర్టుమాత్రం ఆయనపై దాఖలయిన ప్రజాప్రయోజనవ్యాజ్యాలను విచారణకు స్వీకరించింది. డొల్లకంపెనీలసాయంతో మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారని, అలాగే మైనింగ్ లీజును పొందడం కూడా ఆమోదయోగ్యమేనని స్పష్టంచేసింది. చీఫ్‌జస్టిస్ యుయు లలిత్ అధ్యక్షతన ఉన్న బెంచ్ ఇచ్చిన తీర్పుతో సోరెన్‌కు ≫2

**ఢిల్లీ లిక్కర్ స్కాం:**

## అప్రూవర్‌గా అరోరా

### విచారణ 14కు వాయిదా

**హైదరాబాద్, నవంబర్ 7, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సోమవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడుగా అరెస్టయి అప్రూవర్‌గా మారిన దినేష్ అరోరాను సిబిఐ అధికారులు కోర్టులో హాజరు పరచడంతో పాటు అతని వాంగ్మూలాన్ని న్యాయమూర్తికి ఇప్పించారు. ఇదే సమయంలో అరోరాను సాక్షిగా పరిగణించాలని సిబిఐ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు విచారణను సిబిఐ అధికారులు వేగవంతం చేశారు. ఈ కేసులో ఇప్పటి వరకు ముగ్గురు అరెస్టు కాగా ఇందులో దినేష్ అరోరా ఒకడు. అరోరా అప్రూవర్‌గా మారేందుకు అంగీకరించడంతో సిబిఐ అధికారులు ఇదే విషయమై ఢిల్లీ సిబిఐ కోర్టులో సోమవారం ఒక పిటిషన్ దాఖలు చేశారు. అరోరా నిర్వహిస్తున్న ≫2

## మూడేళ్లుగా చెప్తున్నా

# పట్టించుకోరా?

### ఎనిమిదేళ్లుగా వర్సిటీల్లో రిక్రూట్మెంట్లు ఎందుకు చేయలేదు?

### విద్యాశాఖ మంత్రి రాజ్‌భవన్‌కు వచ్చి నాతో మాట్లాడాలి:

### మంత్రి సబితకు, యుజిసికి రాష్ట్ర గవర్నర్ తమిళిసై లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్ 7:** తెలంగాణలోని విశ్వవిద్యాలయాల్లో ఉద్యోగ నియామకాల భర్తీని పర్యవేక్షించే 'కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటుపై ఉద్దేశించిన బిల్లుపై రాష్ట్ర ప్రభుత్వానికి గవర్నర్ తమిళిసై లేఖ రాశారు. రాజ్‌భవన్‌కు వచ్చి ఈ బిల్లు గురించి తనతో చర్చించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఆమె సూచించారు. గత 8 సంవత్సరాలుగా వర్సిటీల్లో రిక్రూట్మెంట్స్ ఎందుకు చేయలేదో చెప్పాలని ప్రశ్నించారు. రిక్రూట్మెంట్స్ చేస్తే ఎలా చేస్తారు? లోకల్ అభ్యర్థులకు ఎంత మేరకు ప్రాధాన్యత ఉంటుంది? కేటగిరీల విభజన ఎలా ఉంటుంది? అనే అంశాలపై రాష్ట్ర సర్కారును గవర్నర్ వివరణ కోరారు. యుజీసీ గైడ్‌లైన్స ప్రకారం రిక్రూట్మెంట్స్ చేయాల్సిన అవసరం ఉందని లేఖలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. మధ్యలో ఎన్నికల కోడ్ వస్తే వర్సిటీల్లో నియామక ప్రక్రియలు నిలిచిపోయే అవకాశం ఉందని గవర్నర్ ఆందోళన వ్యక్తం చేశారు. 'కామన్‌రిక్రూట్‌మెంట్ బోర్డు' ఏర్పాటుకు సంబంధించిన అంశంపై గవర్నర్ తమిళిసై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యుజీసీ)కి కూడా లేఖ రాశారు. యూనివర్సిటీల ఉద్యోగ ఖాళీలను కామన్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా భర్తీ చేయడం చెల్లుబాటు అవుతుందా?కాదా? అనే దానిపై యుజీసీ అభిప్రాయాన్ని కూడా గవర్నర్ కోరారు. వాస్తవానికి కామన్ రిక్రూట్మెంట్ బోర్డు ఏర్పాటు ≫2



## అమిత్‌షాకు నివేదిక

### రాష్ట్ర పరిస్థితులపై సమర్పించిన గవర్నర్ తమిళిసై

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్ 7:** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరాజన్ సోమవారం కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షాను ఢిల్లీలో కలిశారు. గవర్నర్‌గా మూడు సంవత్సరాలు పదవీ కాలాన్ని పూర్తి చేసుకొని,నాలుగో సంవత్సరంలోకి ప్రవేశించిన సందర్భంగా అమిత్‌షాను కలిశానని ఆమె తెలిపారు. ఇది సాధారణ సమావేశం మాత్రమేనని గవర్నర్ స్పష్టం చేశారు. గత మూడేళ్లకు సంబంధించిన రిపోర్టును కేంద్రానికి ఇచ్చానని తెలిపారు. అయితే, ఈ భేటీలో తెలంగాణలోని ≫2




## బిఆర్‌ఎస్ పేరు మార్పుపై పబ్లిక్ నోటీస్

### అభ్యంతరాలకు 30 రోజుల గడువు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్ 7:** తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ పేరును భారత్ రాష్ట్ర సమితిగా మార్చాలని ప్రదిపాదిస్తూ సోమవారం టిఆర్‌ఎస్ పార్టీ బహిరంగ ప్రకటనను (పబ్లిక్ నోటిఫికేషన్) జారీ చేసింది. గత నెల దసరా పర్వదినం రోజున టిఆర్‌ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పార్టీని బిఆర్ ఎస్‌గా మారుతున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు పార్టీ సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేసి, కాపీని ఎన్నికల సంఘానికి సైతం అందజేశారు. ఈ క్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ పేరుపై ఏవైనా అభ్యంతరాలుంటే 30 రోజుల్లోపు ఎన్నికల సంఘానికి తెలపాలని పార్టీ కోరింది. ఈ మేరకు సెక్రటరీ(పొలిటికల్ పార్టీ), ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా, నిర్వాచన్ సదన్, అశోకా రోడ్,న్యూఢిల్లీ అడ్రస్‌కు కారణాలతో సహా అభ్యంతరాలను పంపాలని పబ్లిక్ నోటీస్‌లో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షుడి పేరుతో ఓ పత్రికా ప్రకటనను విడుదల చేసింది. సాధారణ ప్రజలకు ≫2



## నేడు సంపూర్ణ చంద్రగ్రహణం

### కొన్ని ప్రాంతాలలో పాక్షికం!

### బ్లడ్‌మూన్‌గా పేర్కొంటున్న శాస్త్రవేత్తలు

### హైదరాబాద్‌లో సాయంత్రం 5.42 నుంచి 7.20 గం॥ వరకు

**హైదరాబాద్, నవంబర్ 7, ప్రభాతవార్త:** శ్రీ మహావిష్ణువుతో పాటు పరమశివుడికి ఎంతో ప్రీతిపాత్రమైన కార్తిక పౌర్ణమి రోజున సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పడుతోంది. కార్తికమాసంలో మంగళవారం పౌర్ణమి రావడం అరుదుగా వుండగా ఆ రోజున సంపూర్ణచంద్ర గ్రహణం ఏర్పడడం మరింత అరుదైన ఘటనగా ఆగమన పండితులు చెబుతున్నారు. గత నెలలో ఆశ్వయుజ అమావాస్య రోజున అంటే దీపావళి నాడు సూర్యగ్రహణం సంభవించడం తెలిసిందే. దీని తరువాత పక్షం రోజులకే పౌర్ణమినాడు సంపూర్ణ చంద్రగ్రహణం సంభించనుండడం మరో అరుదైనదిగా ఆగమన పండితులు చెబుతున్నారు. ఇదే సమయంలో ఈ గ్రహణాన్ని బ్లడ్‌మూన్‌గా శాస్త్రవేత్తలు అభివర్ణిస్తున్నారు. ఈ ఏడాదిలో ఇది రెండవ చంద్ర గ్రహణం కాగా ఇదే చివరి గ్రహణం కావడం విశేషం. దీని తరువాత 2025 మార్చి 14వ తేదీన సంపూర్ణ చంద్రగ్రహణం ≫2

# సిఎంను కలిసిన కూసుకుంట్ల

### మునుగోడు విజయానికి కృషి చేసిన పార్టీ నేతలకు కెసిఆర్ అభినందనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్7:** మునుగోడు ఉప ఎన్నికలో గెలిచిన టిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి,ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సోమవారం ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. తనకు అవకాశమిచ్చి తన విజయానికి కారణమైనందుకు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి... సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కూసుకుంట్లకు శుభాకాంక్షలు తెలిపిన సిఎం కెసిఆర్ శాలువాతో ఆయనను సత్కరించి దీవించారు. కాగా, మునుగోడు అభ్యర్థి విజయం కోసం కృషి చేసినందుకు పార్టీ నేతలను సిఎం కెసిఆర్ ఈ సందర్భంగా అభినందించారు. పార్టీ మీద, నాయకత్వం మీద విశ్వాసంతో మునుగోడు ప్రజలు టిఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించారని సిఎం పేర్కొనా న్నరు. ప్రజలకు ఇచ్చిన హామీలను కార్యాచరణలో పెట్టేందుకు పూనుకోవాలని సిఎం కెసిఆర్ సూచించారు. సంబంధిత శాఖల మంత్రులు అధికారులతో సమన్వయం చేసుకుంటూ అందుకు తగిన విధంగా ప్రణాళికలు సిద్దం చేసుకోవాలని మంత్రి జగదీశ్‌రెడ్డిని సిఎం కెసిఆర్ ఆదేశించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రి జి.జగదీశ్‌రెడ్డి నేతృత్వంలో ప్రజాప్రతినిధులు పలువురు పార్టీ నేతలు సిఎం కెసిఆర్‌ను కలిశారు. సిఎంను కలిసిన వారిలో మంత్రి జగదీశ్‌రెడ్డి,ఎమ్మెల్యేలు గ్యాదరి కిశోర్,కంచర్ల భూపాల్‌రెడ్డి,చిరుమర్తి లింగయ్య,గొంగిడి సునీత, బొల్లం మల్లయ్య యాదవ్,ఆశన్నగారి జీవన్‌రెడ్డి,పైళ్ల శేఖర్‌రెడ్డి, సైదిరెడ్డి,రవీంద్ర నాయక్,భాస్కర్‌రావు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి,ఎగ్గె మల్లేశం,ఎంసీ కోటిరెడ్డి, పార్టీ నేత సోమా భరత్‌కుమార్,ఉమా మాధవరెడ్డి,చైర్మన్లు దూదిమెట్ల బాలరాజు, మేడే రాజీవ్‌సాగర్, ఎ.సందీప్‌రెడ్డి, మందాడి సైదిరెడ్డి, చాడా కిషన్‌రెడ్డి, వేంరెడ్డి నర్సింహారెడ్డి,శంకర్ తదితరులు ఉన్నారు.



సోమవారం ప్రగతిభవన్ కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని అభినందిస్తున్న సిఎం కెసిఆర్



## ద. మ. రైల్వే జిఎంగా అరుణ్‌కుమార్

**హైదరాబాద్, నవంబర్ 7,ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా అరుణ్‌కుమార్ జైన్ బాధ్యతలు స్వీరించారు. ఈయన గతంతో దక్షిణమధ్య రైల్వేలో ఇంచార్జ జనరల్ మేనేజర్‌గా, అదరపు జనరల్ మేనేజర్‌గా, ప్రిన్సిపల్ ఛీఫ్ సిగ్నల్ అండ్ టెలికమ్ ఇంజనీర్‌గా, హైదరాబాద్ డివిజన్ డివిజనల్ మేనేజర్‌గా విధులు నిర్వహించారు. దీంతో భారత్ ప్రభుత్వం క్యాబినేట్ నియామకాల ఉత్తర్వుల మేరకు తాజాగా దక్షిణ మధ్య రైల్వే జిఎంగా పదోన్నతి పొందారు. ఈయన గతంలో డిఆర్‌ఎంగా భాధ్యతలు నిర్వహించిన సమయంలో డివిజన్‌లోని వివిధరైల్వేస్టేషన్లలో ప్రయాణికుల కోసం వసతులను మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషించారు.

## సిఆర్‌డిఎ చట్ట సవరణలు వద్దు

### అమరావతి రైతుల నిరసన

### సర్కార్ దిగిరాకపోతే న్యాయపోరాటానికి సిద్ధం..

2లో

వార్త

మానవుని మనస్సు ఒక ఊటబావి. నిత్యనూతనంగా ఉండగల అంతర్‌శక్తి దానికొక్క దానికే ఉంది.

-జిడ్డు కృష్ణమూర్తి

# భద్రతకు సవాల్!

రాజకీయ అస్థిరతతో కొట్టుమిట్టాడే దేశాల్లో తరచూ ప్రభుత్వ మార్పిడిని కోరుతూ దాడులు చేయడం, అశాంతిని రేకెత్తించడం ప్రపంచదేశాల్లో తరచూ మనం చూస్తూనే ఉన్నాం. కొన్ని దేశాల్లో ఉగ్రవాద కూటములు బలోపేతం కావడం, సర్కారుపై వారిదే పైచేయి కావడం వంటివికూడా కొన్ని దేశాల్లో కనిపిస్తున్నాయి. ఇక అధికారం కోసం ఎవరికివారే చేసుకునే ప్రయత్నాల్లో కొన్నిసార్లు విపక్ష నేతలపై హత్యాయత్నాలు, ఆత్మాహుతి దాడులు కూడా జరిగిన సందర్భాలు కోకొల్లలుగా ప్రపంచదేశాల్లో ఉన్నాయి. అంతెందుకు పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌లో మళ్లీ రాజకీయ అస్థిరత పెరిగింది. ఎన్నికలు నిర్వహించి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధం కావాలనికోరుతూ పాకిస్థాన్ పిటిఐ పార్టీ అధినేత మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ చేపట్టిన సుదీర్ఘ ర్యాలీలో ఆయనపైనే హత్యాయత్నం జరిగింది. పంజాబ్ ప్రావిన్స్‌లోని వజీరాబాద్‌లో ప్రజలనుద్దేశించి ప్రసంగించేందుకు ఇమ్రాన్ కంటైనర్‌పైకి ఎక్కిన సందర్భంలోనే నిందితుడు సమీపం నుంచి కాల్పులుజరిపాడు. దీనితో ఇమ్రాన్‌ఖాన్ కుడికాలికి గాయం కాగా మరికొందరు ఆయన సన్నిహితులు, సమకాలీకులకు గాయాలై అక్కడి ఆసుపత్రుల్లోనే చికిత్సలు పొందుతున్నారు. ప్రజల్ని తప్పుదారిపట్టిస్తున్నారని, లాంగ్ మార్చ్ సాకుతో పాక్‌ప్రజలను మరింత రెచ్చగొట్టి పక్కదారి పట్టిస్తున్నారని అందుకే ఆయన్ను చంపాలనుకున్నానని నిందితుడు వెల్లడించాడు. ఒక్క ఇమ్రాన్‌ను మాత్రమే హత్యచేసే లక్ష్యంతో వచ్చానని, వేరెవ్వరిని చంపే ఉద్దేశ్యంలేదని కూడా తెగేసి చెప్పాడు. తన కూటమిలోని భాగస్వాములు విపక్షాలతో కలిసి అవిశ్వాసం ప్రవేశపెట్టడంతో ఖాన్ ఓటమిపాలై పదవీచ్యుతి పొందారు. అయినా కూడా ప్రజల్లో ఇమ్రాన్‌కున్న ఇమేజ్‌కు తగ్గట్లుగానే దేశవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించేందుకు నిర్ణయించి ప్రారంభించారు. ఇక మాజీ ప్రధానిపై హత్యాయత్నం సంఘటనను పరిగణనలోనికి తీసుకుంటే పాక్‌లో ఈ తరహా దాడులు కొత్తేమీకాదు. పాక్ మొట్టమొదటిప్రధాని లియాఖత్ అలీఖాన్‌పై జరిగిన దాడినుంచి ఇప్పటివరకూ అడపాదడపా అవే దాడులు జరుగుతున్నాయి. 1951లో లియాఖత్‌ను రావల్పిండిలో జరిగిన ర్యాలీలో కాల్చిచంపేసారు. ఏడుదశాబ్దాలుగా పాక్‌లో ఈ తరహా దాడులు నిత్యకృత్యంగా కొనసాగుతున్నాయి. మాజీ ప్రధాని బేనజీర్‌భుట్టో, ఆమెసోదరుడు మీర్ ముర్తజా భుట్టో, చౌదరి జహూర్ ఇలాహి, మాజీ హోం మంత్రి షుజా ఖాంజదా మైనార్టీ మాజీమంత్రి సాబాజ్‌తోసహా పలువురు రాజకీయ నాయకులు ఈ దాడులకే ప్రాణాలు కోల్పోయారు. ఖైబర్‌ఫక్తున్‌క్వాఅసెంబ్లీ సభ్యుడు అవామి నేషనల్‌పార్టీనేత బషీర్ అహ్మద్ బిలోర్, అతని కుమారుడు హారూన్ బిలోర్‌తోసహా అనేకమంది హతులయ్యారు. రాజకీయ కక్షలు కొంత కారణంఅయితే, అధికార కాంక్ష పతాకస్థాయికి చేరిన స్థితిలో జరిగిన హత్యలు మరికొన్ని. వీటన్నింటికంటే బేనజీర్‌భుట్టోపై జరిగిన దాడిని చరిత్రలో అత్యంత క్రూరమైన, కిరాతకమైన హత్యగా పాకిస్థాన్ ప్రజలు చెప్పుకుంటారు. కేవలం రాజకీయ నాయకులేకాకుండా దైవదూషణ చట్టంపై మాట్లాడినందుకు కూడా కొందరిని మట్టుబెట్టారు. రావల్పిండి ఎన్నికల ర్యాలీలోనే ఆత్మాహుతి దాడితో అప్పటి ప్రధాని బేనజీర్‌భుట్టో ప్రాణాలు వదిలారు. అలాగే పోలీస్ ఎన్‌కౌంటర్‌లో ఆమెసోదరుడు మరో నలుగురు సహచరులుకూడా మృతిచెందారు. హింస, తీవ్రవాదం ఉన్న చోట ప్రజాస్వామ్యం బలహీనమైపోతుందని దేశంలో ప్రజాహక్కులనేతలు, పౌరహక్కుల సంఘాలు ఘోషిస్తున్నా అధికార కాంక్ష వెంటాడుతుండటంతో నేతల హత్యల పరంపర కొనసాగుతోంది. ఒకరినొకరు దేశద్రోహులుగా అభివర్ణించుకోవడం పొరుగుదేశంలో పరిపాటి అయిపోయింది. ఉగ్రవాదసంస్థలకు నిలయంగా కొన్ని ప్రాంతాలు మారిపోవడం, అల్‌ఖైదా, ఐఎస్‌ఐ వంటి ఉగ్రవాదుల ఛాయలు కూడా అక్కడి నేతలపై కనిపించడం వంటి వాటితో అంతర్జాతీయంగా అప్రతిష్ట మూటగట్టుకున్న పాకిస్థాన్‌లో మారిన ప్రభుత్వం ఈ అపప్రధను తొలగించుకునేందుకు ఇపుడు ఆపసోపాలు పడుతోంది. ఈ అపప్రధ నుంచి గట్టెక్కడం మాట అటుంచితే దేశంలో రాజకీయ అస్థిరత అంతకంతకూ పెరుగుతున్నదనడానికి ఇమ్రాన్ సుదీర్ఘ రాజకీయ ర్యాలీలేనని చెప్పవచ్చు. ఎన్నికలు నిర్వహించాలని, దొడ్డిదారిన ఏర్పడిన ప్రభుత్వం మనుగడ సాగించలేదని, ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌పైనే ఇమ్రాన్‌చేస్తున్న ప్రయత్నాలకు ఆయనపై హత్యాయత్నాలు ముందుముందుకూడా జరగవన్న నమ్మకం లేదు. ఏడుదశాబ్దాలుగా రాజకీయ నేతలు, ప్రత్యర్థుల హత్యలు జరిగిన చరిత్ర ఉన్న పాకిస్థాన్‌లో ఈ అమానుష వైఖరి ఇంకెంతకాలం కొనసాగుతుందో చెప్పలేం. అతివాదం, తీవ్రవాద భావజాలం మెండుగా ఉన్న పొరుగుదేశంలో ఏ ఒక్క అధ్యక్షుడు కూడా పూర్తిస్థాయి పాలన కొనసాగించిన దాఖలాలులేవు. సైనిక ప్రభుత్వాలే ఎక్కువ కాలం కొనసాగాయి. తిరుగుబాట్లతోనే ఎక్కువ కాలం మిలిటరీ పాలన కొనసాగింది. 1954 నుంచి నేటివరకూ కూడా సైనిక తిరుగుబాటు కొనసాగింది. 1977లో జియావుల్ హక్, 1999లో పర్వేజ్‌ముషారఫ్ వంటి వారు సైనికపాలనను కొనసాగించారు. మరికొన్నిసార్లు తిరుగుబాట్లు కూడా విఫలం అయిన దాఖలాలున్నాయి. అయితే ఎన్నికల్లో గెలిచి సంకీర్ణ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇమ్రాన్ ఇపుడు విపక్షనేతగా తిరిగి తన పోరాటం కొనసాగిస్తున్నారు. ఎదురయ్యే ప్రాణహానిపట్ల అప్రమత్తంగా లేకుంటే పాకిస్థాన్‌లో ఈతరహా దాడులు మరికొన్ని చోటుచేసుకోవడం తద్వారా రాజకీయ అస్థిరత మరింత పెరగడం ఖాయమని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు.

మత బోధలన్నీ ఎల్లప్పుడూ నిర్మాణాత్మకంగా ఉండాలే గాని విధ్వంసాత్మకాలు కాకూడదు.



స్వామి వివేకానంద

భోగభాగ్యాలు మంచితనాన్ని తీసుకురావు. కాని మంచితనం మాత్రం అభిమానాన్ని, ఆశీర్వచనాలను తీసుకువస్తుంది.



సోక్రటీస్

# ప్రజావాక్కు

## శంకుస్థాపనలతో ఒరిగేది శూన్యం?

విశాఖ పర్యటనకు రానున్న ప్రధాని అనేక ప్రాజెక్టులకు, అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు పత్రికల్లో వార్తలువస్తున్నాయి. అయితే గతంలో ఏడుసంవత్సరాల క్రితం ప్రధానమంత్రి శంకుస్థాపనచేసిన అమరావతి రాజధాని నిర్మాణం ప్రస్తుతంపాలకుల నిర్వాకంతో అర్ధాంతరంగా ఆగిపోయింది. కోర్టు ఉత్తర్వులు స్పష్టంగా ఉన్నా పాలకులు నిర్లక్ష్యంగా, ఉద్దేశపూర్వకంగా అడుగుముందుకు పడకుండా సకల ప్రయత్నాలు చేస్తున్నారు. అమరావతి శంకుస్థాపన చేసిన ప్రధాని గంగాజలం, పార్లమెంట్ భవనం నుంచి తెచ్చిన మట్టిని భూమిపూజలో సమర్పించిన వైనాన్ని రాష్ట్ర ప్రజలు మరిచిపోలేదు. రాజధాని లేకుండా రాష్ట్రాన్ని విభజించిన కేంద్రానికి, రాష్ట్రానికి రాజధాని నిర్మించి ఇవ్వాల్సిన నైతిక బాధ్యత ఉంది. రాజధాని విషయంలో కేంద్రవైఖరిపై అనేక అనుమానాలు ఉన్నాయి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## విద్యలో ఫలిస్తున్న ఆంధ్రప్రదేశ్ కృషి

రాష్ట్రాల్లో పాఠశాల విద్యాప్రమాణాల్ని యేటేటా కేంద్రం పెర్ఫార్మన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ ద్వారా మదింపు వేస్తుంది. ఫలితాలు నిర్వహణ తదితర అంశాల్లో 70 సూచీలను ఆధారం చేసుకుని ఇచ్చే ర్యాంకుల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలోఉండడం అభినందనీయం. సూచీల్లో వచ్చే పాయింట్స్ ఆధారంగా లెవెల్ 2 పొందిన ఏడురాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ కూడా నిలవడం గర్వకారణం. 2019కి ముందు లెవెల్ 6లో ఉన్న రాష్ట్రం గుజరాత్, కేరళ, మహారాష్ట్రలతో సమానంగా ముందువరుసలోకి రావడం ప్రభుత్వం చేస్తున్న కృషికి తగ్గఫలితం. పాఠశాలలో విద్యాప్రమాణాలు పెంచడానికి, సౌకర్యాలు కల్పించడానికి బోధనలో నాణ్యతను మెరుగుపర్చడానికి ముఖ్యమంత్రి శ్రద్ధచూపెడుతున్నారు. ఫలితంగా ప్రభుత్వపాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెరిగాయి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలి

రాష్ట్రంలో సహకార వ్యవసాయ పరపతి సంఘాల పాలకవర్గాల గడువు ముగిసి ఆరు సంవత్సరాలు గడిచినా ఆయా సంఘాలకు ఎన్నికలు జరపకపోవడం పాలకుల వైఫల్యమే! పార్టీకార్యకర్తలతో నామినేటెడ్ డైరెక్టర్లను నియమించి ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడటం సరికాదు. సెంటు భూమి లేకపోయినా నాయకుల అండదండలతో డైరెక్టర్లుగా నియమితులైనవారు పెత్తనం చెలాయిస్తున్నారు. రాష్ట్రంలోని రైతు సంఘాలు, రాజకీయ పక్షాలు ఎన్నికల కోసం న్యాయ, రాజకీయ పోరాటం చేయాలి.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

## నిరుపయోగంగా ఆర్టీసీ బస్టాండ్లు

ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించాలనే సదుద్దేశంతో గ్రామీణ, మండల కేంద్రాల్లో బస్టాండ్లను నిర్మించింది. ప్రయాణికులకు ఎండ, వాన నుంచి రక్షణనిచ్చే ప్రయాణ ప్రాంగణాలునిర్వహణలేక నిరుపయోగంగా మారుతున్నాయి. చాలా చోట్ల బస్టాండ్లలోకి బస్సులు రాకపోవడం, కొన్నేళ్లుగా వీటిని వినియోగించకపోవడంతో శిధిలావస్థకు చేరుకుంటున్నాయి. బస్టాండ్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటున్నాయి. రాత్రి సమయాలలో మందుబాబులకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్నాయి. ఆర్టీసీ అధికారులు బస్టాండ్లలోకి బస్సులు వెళ్లేలాచర్యలు తీసుకోవాలి. మండల కేంద్రాల్లోని బస్టాండ్లలో కంట్రోలర్లను నియమించి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలి. బస్టాండ్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలి. ప్రయాణికుల ఇబ్బందులను తీర్చాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## రోడ్లను బాగు చేయాలి

ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలోని రహదారులు గుంతలమయం అయ్యాయి. దీంతో ద్విచక్రవాహనదారులుతరచుగా ప్రమాదాలకు గురవుతున్నారు. దీంతో మధ్యతరగతి ప్రజలు వాహనాలురిపేర్లకు, ఆరోగ్య సమస్యల బాగుకు అధికశాతం డబ్బువెచ్చించాల్సి వస్తోంది. ప్రస్తుతం అధికశాతం రోడ్లపై వాహనాలు నడపలేని స్థితిలో ప్రమాదాలసంఖ్య ఎక్కువ అవుతున్నాయి. అంతేగాకుండా రోడ్ల మీద నీరు నిల్వకారణంగా దోమలు, ఈగలు ఇతర క్రిమికీటకాలు పెరగడంతో అనేకవ్యాధులు విజృంభించడానికి కారణమవుతోంది. కురిసిన భారీ వర్షాలకు రోడ్లపై కాలువలలో ఉన్న దోమల వల్ల ప్రజలు అల్లాడిపోతున్నారు. దీనివల్ల విషజ్వరాలు ఎక్కువై తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం దోమల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం స్పందించి బ్లీచింగ్ తోపాటు దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు

## నకిలీ బాబాలు

నేడు ఎందరో నకిలీ బాబాలు పుట్టుకొస్తున్నారు. డబ్బు సులువుగా సంపాదించడానికి బాబా అవతారలెత్తుతున్నారు. అమాయక ప్రజల భక్తిని సొమ్ము చేసుకుంటున్నారు. వీళ్ల చెప్పే తీయని మాటలకి, వారి రూపాలకి, హంగులకి ఆకర్షితులైన కొందరు వాళ్ల వలలోపడిపోతూ, ధనాన్ని సమర్పించుకుంటూ వారి పాదసేవకులుగా మారిపోతున్నారు. ఇప్పటికైనా ప్రజలు చైతన్యవంతులై ఈ మాయగాళ్లబారిన పడకుండా ఉండాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# చెమటోడ్చి గెలిచిన టిఆర్ఎస్

*2018 ముందస్తు శాసనసభ ఎన్నికలలో రాజగోపాల్ రెడ్డి ఐదు పార్టీల మహాకూటమితో తొంభైఏడు వేల ఓట్లు సాధిస్తే ఇప్పుడు ఒంటరిగా 86వేల ఓట్లు సాధించడం రాజగోపాల్‌రెడ్డి నైతిక విజయం. మునుగోడు ఉపఎన్నికల ప్రజా విజయంకాదు. అది పార్టీలు ప్రలోభాల విజయమే కానీ మునుగోడు ఉపఎన్నిక 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికలను ప్రభావితం చేస్తుందనడంలో సందేహంలేదు. రాబోయే ఎన్నికలలో పోటీ ఎవరి మధ్య జరుగుతుంది అనే సంకేతం ఈ ఎన్నిక ఇచ్చినట్లుగానే భావించాలి. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలు రక్తి కట్టిస్తాయనడంలో సందేహంలేదు. మునుగోడు ఉప ఎన్నికలలో ఏపార్టీ గెలిచినా ప్రజలను ప్రలోభాలకుగురిచేసి అత్యంత ఖరీదైనఎన్నికగా మార్చి వేసి ప్రజాస్వామ్యాన్ని నియోజకవర్గంలో ఖూనీచేశారనే చెప్పాలి.*

డాక్టర్ తిరునాహరి శేషు

ఎట్టకేలకు మునుగోడు శాసనసభ ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ గెలిచేసింది. ఈ గెలుపు టిఆర్ఎస్ పార్టీకి సునాయాసంగా లభించిన విజయం కాదు. హోరాహోరీగా జరిగిన ఉప పోరులో టిఆర్ఎస్ పార్టీ అంతిమవిజేతగా నిలిచింది. మునుగోడు ఉపఎన్నికలలో టిఆర్ఎస్ గెలిచి ఓడితే బిజెపి ఓడి గెలిచిందనే చెప్పాలి. సాధారణంగా ఉప ఎన్నికలలో అధికార పార్టీకి సానుకూలమైన ఫలితాలు వస్తాయి. అదే వరవడిలో మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ స్వల్పఆధిక్యతతో బిజెపిపై విజయం సాధించింది. త్రిముఖపోటీ జరిగిన ఈ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తన సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోలేకపోవడమే కాదు డిపాజిట్ కూడా కోల్పోయి దారుణమైన ఓటమి చెందిందనే చెప్పాలి. ఈ ఉప ఎన్నికలో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించినా ఈ విజయం రాజకీయంగా టిఆర్ఎస్ పార్టీకి పెద్దగా ఉపయోగపడకపోవచ్చు. భారతీయ జనతా పార్టీ ఓడిపోయినా గణనీయమైన ఓట్లుసాధించి 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల నాటికి టిఆర్ఎస్‌కి రాష్ట్రంలో బలమైన ప్రత్యర్థిగా నిలబడబోతుందనే చెప్పాలి. మునుగోడు శాసనసభ ఉప ఎన్నికలో టిఆర్ఎస్ గెలుపులో వామపక్షాల ఓట్లు కీలకంగా కనిపిస్తున్నాయి. ఈ నియోజకవర్గంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఐదు పర్యాయాలు గెలుపు సాధించింది అంటే మునుగోడు శాసనసభ స్థానంలో వామపక్షాలు దరిదాపు పది నుండి 15 వేల ఓటుబ్యాంకు కలిగి ఉన్నారనే అభిప్రాయం ఉంది. వామపక్షాల ఓట్ల వల్లనే టిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించినట్లుగా ఓటింగ్ సరళి స్పష్టం చేస్తుంది. వామపక్షాలు టిఆర్ఎస్‌కి మద్దతు ఇవ్వడమే కాదు వామపక్ష నాయకులు, కార్యకర్తలు టిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేయడంతో వామపక్షాల మద్దతు టిఆర్ఎస్ గెలవడానికి ఉపపోరులో సానుకూలమైన రాజకీయ వాతావరణం కల్పించిందనే చెప్పాలి. 18వేల కోట్ల రూపాయల కాంట్రాక్టు పొంది పార్టీ మారి ఉప ఎన్నికకు రాజగోపాల్ రెడ్డి కారణమయ్యారనే ఆరోపణతోపాటు ఉప ఎన్నికకు ముందు మొయినాబాద్ ఫామ్ హౌస్ ఎమ్మెల్యేల కొనుగోలు ఉదంతం రాజగోపాల్‌రెడ్డి ఓటమికి దారితీసాయనే చెప్పాలి. కాంట్రాక్టుకు సంబంధించిన వ్యవహారాన్ని ప్రచారంలో టిఆర్ఎస్ విస్తృతంగా ఉపయోగించుకొని ఆరోపణలు చేస్తుంటే ఆ ప్రచారాన్ని తిప్పి కొట్టడంలో ప్రజలను ఒప్పించడంలో భారతీయ జనతాపార్టీ చేష్టలుడికి నిలబడిపోయింది అని చెప్పాలి. కాంట్రాక్టు ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారాలను టిఆర్ఎస్ ప్రచారం చేసినంతగా లిక్కర్ స్కాంని ప్రజల్లోకి తీసుకుపోవడంలో బిజెపి నాయకులు పూర్తిగా విఫలమవ్వటం వలన ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ లబ్ధిపొందింది అని చెప్పాలి. సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఓట్లతో గ్రామీణ ప్రాంతాలలో టిఆర్ఎస్ ఎక్కువఓట్లను సాధించగలుగుతుంది కాబట్టి చౌటుప్పల్ చండూర్ రెండు మున్సిపాలిటీల్లో ఎక్కువ ఓట్లు సాధించడం ద్వారా గెలుపు సాధించాలని భారతీయ జనతాపార్టీ భావించింది. కానీ చౌటుప్పల్ చండూరు మున్సిపాలిటీలలో భారతీయ జనతాపార్టీకి మెజార్టీ రాకపోగా టిర్ఎస్ కంటే తక్కువ ఓట్లు రావడంతో బిజెపి కూటమి అంచుల్లోకి చేరిపోయింది. మొత్తం 15 రౌండ్ల ఓట్ల లెక్కింపులో చౌటుప్పల్‌కు చెందిన రెండు మూడు రౌండ్ల ఓట్ల లెక్కింపులో మాత్రమే బిజెపికి స్వల్ప ఆధిక్యత లభించింది. రెండు మున్సిపాలిటీలలో బిజెపి అంచనాలకు తగినట్లుగా ఓట్లు రాకపోవడానికి





ప్రధాన కారణం ఆ రెండు మున్సిపాలిటీలలో ఓటింగ్ శాతం తగ్గిపోవడమే. గ్రామీణ ప్రాంతాలలో 90శాతానికిపైగా ఓట్లు పోల్ అయితే చండూర్ చౌటుప్పల్ మున్సిపాలిటీలలో కేవలం 70శాతం ఓట్లు మాత్రమే పోలయ్యాయి. కాబట్టి ఈ రెండు మున్సిపాలిటీలలో బిజెపికి ఆశాజనక ఫలితాలు రాకపోవడం ఓటమికి దారితీసింది. ఉప ఎన్నికల ప్రచారంలో బిజెపితో పోలిస్తే టిఆర్ఎస్ దూసుకుపోయింది అనే చెప్పాలి. అధికారంలో ఉన్న అనుకూలతతో ప్రచారంలోనూ ఓటర్లను ప్రలోభపెట్టడంలో టిఆర్ఎస్ దూకుడుని ప్రదర్శించడంలో స్వల్పతేడాతో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించింది అనేచెప్పాలి. ప్రచారానికి 86 మంది ఎమ్మెల్యేలను 15 మందిమంత్రులను మోహరించడం స్వయంగా ముఖ్యమంత్రి రెండుసార్లు నియోజకవర్గంలో బహిరంగ సభలోపాల్గొనటం అంటే ఎన్నికను టిఆర్ఎస్ పార్టీ ఎంత ప్రతిష్టాత్మకంగా భావించిందో అర్థమవుతుంది. ఓటర్లకు డబ్బులు పంచడంలో సంక్షేమ పథకాల లబ్ధిదారులను బెదిరించడంలో అధికార పార్టీ ముందంజలో ఉండటం టిఆర్ఎస్ పార్టీని విజయతీరాలకు చేరవేసిందనే చెప్పాలి. మునుగోడుకు చెందిన బయటి ప్రాంతాలలో హైదరాబాద్‌లో ఉన్న ఓటర్ల ఓట్లు వేయించుకోవడంలో బిజెపి పార్టీ కంటే టిఆర్ఎస్ ముందు ఉండటంతో కొద్దిపాటి ఓట్ల తేడాతో టిఆర్ఎస్ పార్టీ ఉప ఎన్నికలో విజయం సాధించింది. మునుగోడు శాసనసభకు జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తన సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోలేకపోగా డిపాజిట్‌ని కూడా కోల్పోవడంతో కాంగ్రెస్‌కి రాజకీయంగా తీవ్ర నిరాశకు గురిచేసే అంశమే. ఈ నియోజకవర్గానికి 13 సార్లు ఎన్నికలు జరిగితే ఆరు పర్యాయాలు కాంగ్రెస్ గెలిచింది. కాంగ్రెస్‌కి బలమైన ఓటుబ్యాంకు ఉంది కానీ కాంగ్రెస్ మునుగోడు ఉప ఎన్నికలో మూడోస్థానానికి పరిమితం అవటం ఆ పార్టీకి తీవ్ర నష్టం కలిగించే అవకాశం లేకపోలేదు. కాంగ్రెస్ తనకేడర్ని కాపాడుకోడంలో విఫలమవటమేకాదు రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేసిన తరువాత కాంగ్రెస్ వ్యవహరించిన తీరు మధుహాష్కి రామిరెడ్డి దామోదర్ రెడ్డి లాంటి వాళ్లపై ప్రచారబాధ్యతలు పెట్టడం వారిద్దరూ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వ్యతిరేకులు అనే ముద్ర ఉండటంతో కాంగ్రెస్ వ్యూహాత్మక తప్పిదాలు కాంగ్రెస్ పుట్టముంచాయి. ఫలితంగా కాంగ్రెస్ దారుణమైన ఓటమిపాలైంది. 2014లోపాల్వాయి స్రవంతి స్వతంత్ర అభ్యర్థిగా 27వేలఓట్లు సాధిస్తే ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ కేవలం 24వేలఓట్లను మాత్రమే సాధించి దారుణమైన ఓటమిపాలైంది. ఎన్నిక ప్రారంభమైన దగ్గర నుండి టిఆర్ఎస్ కాంగ్రెస్ మధ్యనే పోటీ బిజెపి మూడో స్థానానికే పరిమితం అనే ప్రకటనలు ప్రత్యర్థి పార్టీలు చేసినా భారతీయ జనతాపార్టీ 12వేల ఓట్ల నుండి 86వేల పైచిలుకు ఓట్లు సాధించి ఓడినా గౌరవప్రదమైన స్థానంలో నిలబడింది. రాజగోపాల్‌రెడ్డి కేంద్రంగా టిఆర్ఎస్ కాంగ్రెస్ చేస్తున్న దాడికి ఎదురొడ్డి రాజగోపాల్ రెడ్డి నిలబడటం నైతిక విజయం అని అభిప్రాయంవ్యక్తం అవుతుంది. ఈ ఉప ఎన్నికలో టిఆర్ఎస్ గతంలోకంటే 23వేల ఓట్లు అదనంగా సాధించడానికి వామపక్షాల ఓట్లేకారణం అంటే ఈ నియోజకవర్గంలో టిఆర్ఎస్ అదనంగా సాధించిన ఓట్లు ఎక్కడ అనే ప్రశ్న తలెత్తుతుంది. 2018 ముందస్తు శాసనసభ ఎన్నికలలో రాజగోపాల్ రెడ్డి ఐదు పార్టీల మహాకూటమితో తొంభైఏడు వేల ఓట్లు సాధిస్తే ఇప్పుడు ఒంటరిగా 86వేల ఓట్లు సాధించడం రాజగోపాల్‌రెడ్డి నైతిక విజయం. మునుగోడు ఉపఎన్నికల ప్రజా విజయంకాదు. అది పార్టీలు ప్రలోభాల విజయమే కానీ మునుగోడు ఉపఎన్నిక 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికలను ప్రభావితం చేస్తుందనడంలోసందేహం లేదు. రాబోయే ఎన్నికలలో పోటీ ఎవరి మధ్య జరుగుతుంది అనే సంకేతం ఈ ఎన్నిక ఇచ్చినట్లుగానే భావించాలి. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలు రక్తి కట్టిస్తాయనడంలో సందేహంలేదు. మునుగోడు ఉప ఎన్నికలలో ఏపార్టీ గెలిచినా ప్రజలను ప్రలోభాలకుగురిచేసి అత్యంత ఖరీదైనఎన్నికగా మార్చి వేసి ప్రజాస్వామ్యాన్ని నియోజకవర్గంలో ఖూనీచేశారనే చెప్పాలి. ●

# అనాథ పిల్లల చదువులకు వెలుగులెక్కడ!


అంకం నరేష్

మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని వెనుకబడిన వర్గాల నిరుపేద, అనాథ బాలికలకు గుణాత్మక విద్యను అందించాలని ఉద్దేశ్యంతో ప్రారంభమైన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు సమస్యలకు నిలయాలుగా మారాయి. తమ పిల్లలు బాగా చదువుకునే అవకాశం వచ్చిందని కొండంత ఆశతో ఎంతోమంది నిరుపేదలు ఈ విద్యాలయాల్లో చేర్పిస్తే వారి ఆకాంక్షలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీళ్లు చల్లుతున్నాయి. అటు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కాక ఇటు విద్యార్థుల మౌలిక వసతులు నెరవేరక ప్రభుత్వాలు ఏటా చెప్పే మాటలు నీటి మూటలుగా మిగులుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 474 కస్తూర్బా పాఠశాలలు పనిచేస్తున్నాయి. ఇందులో 12వేల మంది మహిళా ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. ఈ యేడాది తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మరో 20కేజిబివీలను మంజూరు చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో 208కేజిబివిలలో ఇంటర్‌వరకు విద్యను అందిస్తున్నారు. ఈ విద్యాసంవత్సరం మరో 37 కస్తూర్బా పాఠశాలల్లో ఇంటర్ స్థాయి వరకు విస్తరించారు. అన్నివర్గాలకు చెందిన నిరుపేదల బాలికలకు విద్యను అందిస్తున్న కస్తూర్బా ఉపాధ్యాయులు 2004 నుండి గత 18 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారు. ప్రతియేడాది ఏప్రిల్ రాగానే తీసివేయడం మరల వారం రోజుల లోగా రెన్యువల్ చేయడం ఆనవాయితీగా వస్తుంది. చాలీచాలని జీతంతో ఇంటర్ వరకు పాఠాలు చెప్తారు. రోజుకొక మహిళ ఉపాధ్యాయురాలు రాత్రిపూట వార్డెన్ డ్యూటీ చేయాల్సిందే. శుభకార్యం వచ్చినా, పండుగ వచ్చినా విధుల్లో ఉండాల్సిందే. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో పాఠాలు చెబుతున్న ఉపాధ్యాయులకు పే స్కేల్ ఇవ్వాలన్న ఆలోచన ప్రభుత్వానికి లేకుండా పోయింది. సమాన పనికి సమానవేతనం చెల్లించాలని సుప్రీం కోర్టు తీర్పు చెప్పినప్పటికీ ఈ ఉపాధ్యాయుల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. సాధారణ ప్రత్యేక సెలవుల విషయంలో కూడా ఈ మహిళా ఉపాధ్యాయుల పట్ల వివక్ష ఎదురవుతున్నది. ప్రభుత్వ స్థానిక సంస్థల ఉపాధ్యాయులతో సమానంగా సెలవులు ఇవ్వడం లేదు. ప్రత్యేక ఆకస్మిక సెలవులు కేవలం 15మాత్రమే ఇస్తున్నారు. ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు, మెడికల్ రియింబర్స్‌మెంట్ వంటి సదుపాయం లేకపోవడంవల్ల పదుల సంఖ్యలో ఉపాధ్యాయులు ఆస్పత్రుల పాలై అప్పుల పాలవుతున్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాలల్లో వెనుకబడిన వర్గాల బాలికల నమోదు శాతం తక్కువగా ఉందన్న ఉద్దేశంతో బాలికల విద్యను ప్రోత్సహించడానికి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు ఏర్పాటు చేశారు. లక్ష్యం బాగానే ఉన్నా నిర్వహణ మాత్రం అస్తవ్యస్తంగా తయారైంది. విద్యాలయాలు కష్టాలకు నిలయాలుగా మారాయి. అరకొర వసతుల మధ్య విద్యార్థులు ఇబ్బందులు పడుతూ చదువుతున్నారు. ముఖ్యంగా గదుల కొరత తీవ్రంగా ఉంది. సరైన సంఖ్యలో మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. పాఠశాలల భవనాలకు కిటికీలు, అద్దాలు అమర్చకపోవడంతో భయం గుప్పిట్లో విద్యను అభ్యసిస్తున్నారు. అంతేకాకుండా రాత్రివేళల్లో పాములు స్వైర్య విహారం చేస్తున్నాయి. దుప్పట్లు ఏకరూప దుస్తులు సకాలంలో అందడం లేదు. పురుగుల అన్నం తింటూ, మురికినీళ్లు తాగుతూ ఇటీవల అస్వస్థతకు గురైన సంఘటనలు రాష్ట్రంలో జరిగాయి. రాష్ట్రంలో అన్ని కస్తూర్బా పాఠశాలలో 2015 సంవత్సరంలో చలికాలంలో వేడి నీటిని అందించేందుకు సౌర వేడి నీటిప్లాంట్లు ఏర్పాటు చేశారు. ఆ తర్వాత చాలా ఏళ్లుగా అవి పనిచేయడం లేదు. వాటి మరమ్మతుల విషయంలో అధికారులు జాగ్రత్తలు తీసుకోవడం లేదు. ●

# బాలకార్మిక వ్యవస్థకు తెరపడేదెప్పుడు?

ఐ.పి.రావు

భారతదేశంలో బంధిత శ్రమ చట్టరీత్యానేరం. అనేక చట్టాలు బాండెడ్ లేబర్‌ను నిషేధిస్తున్నాయి. అయినప్పటికీ దేశవ్యాప్తంగా అనేక పరిశ్రమల్లో బాండెడ్ లేబర్, బాలకార్మిక వ్యవస్థ కొనసాగుతోంది. ముఖ్యంగా ఇటుకల తయారీ పరిశ్రమ, గాజుల తయారీ పరిశ్రమ, వ్యవసాయరంగంలో ఎక్కువగా ఉంటుంది. 'డబుల్ ఇంజన్' ప్రభుత్వం, దేశ రాజధాని ఢిల్లీ ఉన్న ప్రాంతం అనగా ఉత్తరప్రదేశ్‌లో ఉన్న వివిధ ఇటుకలు తయారీ, గాజుల పరిశ్రమల్లో బాండెడ్ లేబర్, బాలకార్మికులు అధికంగా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 18 లక్షల మంది వీరిలో 1.4 శాతం మంది భారతదేశ ప్రజలు ముఖ్యంగా ఇటుకల తయారీ, తివాచీలు తయారీ, గాజుల పరిశ్రమల్లో బానిసలుగా పనిచేస్తున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇక రోడ్డుపక్కన పలు పరిశ్రమల్లో, దుకాణాల్లో కొన్ని లక్షలమంది బాండెడ్ లేబర్ బాలకార్మికులుగా పనిచేస్తూ, అతి దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నట్లు పౌరహక్కుల నేతలు చెబుతున్నారు. ఈ విషయాలు అన్ని పైకి నామమాత్రంగా కనపడేవి. కానీ వాస్తవంగా లోతుగా అధ్యయనం చేస్తే దేశవ్యాప్తంగా కోట్లసంఖ్యలో ప్రజలు కనపడతారు అని తెలిపారు. మానవ హక్కుల కమిషన్ నివేదిక ప్రకారం 14 లక్షల మంది పిల్లలు బానిసలుగా జీవిస్తున్నట్లు తెలిపింది. కానీ వాస్తవంగా 30లక్షల పైమాటే అని 'నేషనల్ కన్వీనర్ ఆఫ్ పీపుల్స్ విజిలెన్స్ కమిటీ ఆన్ హ్యూమన్ రైట్స్ (పి.వి.సి.హెచ్.ఆర్) తెలిపింది. 'సేవ్ ది చిల్డ్రన్' ప్రతినిధి మాట్లాడుతూ సుమారు 2.1 చిన్నారులు ఉత్తరప్రదేశ్‌లో బడిమానేసి, బాలకార్మికులుగా పనిచేస్తున్నారు అని తెలిపారు. బాండెడ్ లేబర్ నిషేధిత చట్టం 1976, ఐ.పి.సి.లోని పలు సెక్షన్లు కింద రేప్, అక్రమ రవాణా, అఘాయిత్యాలు, కిడ్నాప్, బానిసత్వం, ప్రజలను బానిసలుగా అమ్మటం, కొనటం వంటివి చట్టవిరుద్ధం. అయినా ఈ వ్యవహారాలు అనేకపరిశ్రమల్లో అనేకచోట్ల ప్రతినిత్యం దేశంలో జరుగుతున్న సామాజిక దౌర్భాగ్యం. దీనికి ప్రధాన కారణం పేదరికం, నిరక్షరాస్యత, అణగారిన కులాలు, జాతులు, మతాల వారే ఈ రొంపిలోకి దిగబడి, తమతమ జీవితాలను దుర్భరం చేసుకొనుట తరచూ జరుగుతున్న పరిణామాలు. తరచూ మధ్యవర్తుల మాయమాటల్లో పడి తమ భవిష్యత్తును చీకటిమయం చేసుకుంటున్నారు. ముందుగా ఏజెంట్లు అడ్వాన్స్‌గా డబ్బులు ఇవ్వడం, ఉచిత నివాసం, ఉద్యోగం వంటి ఆశలుచూపి ఈ పేదవారిని ఆకర్షించి, ఇటుకలు పరిశ్రమలు యజమానులకు, కార్పెట్ తయారీ, గాజుల పరిశ్రమల యజమానులకు బాండెడ్ లేబర్‌గా అప్పచెప్పుతున్నారు. దీంతో వీరి జీవితాల్లో చీకటి కమ్ముకుని కనీస అవసరాలు లేకుండా, చివరికి మహిళలు శీలం సైతం కోల్పోతున్న సంఘటనలు కోకొల్లలు. బడిముఖం చూడని చిన్నారులు బాలకార్మికులుగా, లక్షల సంఖ్యలో ఉండుట అత్యంత దయనీయ పరిస్థితి. జువైనల్ జస్టిస్ యాక్ట్ 1986 ప్రకారం, చిన్నపిల్లలు చేత పనిచేయిస్తే మూడు సంవత్సరాల జైలుశిక్ష, జరిమానా విధిస్తారు అని తెలిపినా, బేఖాతరు చేస్తూ బాలకార్మికుల చేత పనిచేయిస్తూ ఇటుక, కార్పెట్, గాజుల తయారీ పరిశ్రమ యజమానులు కోట్లు గడిస్తున్నారు.



మనదేశం 'సంక్షేమ రాజ్యం'అని చెప్పుకుంటున్నా, పలు విషయాల్లో సంక్షోభం ఎదుర్కొంటున్నసంగతి మరువరాదు. ఒక్కమాటలో చెప్పాలంటే సంక్షేమ రాజ్య విఫలానికి ఈ బాండెడ్ లేబర్ ప్రత్యక్ష నిదర్శనం అని చెప్పవచ్చు. వీరికి కనీస అవసరాలు తిండి/బట్ట/గూడు లేకుండా ఉండుట గమనార్హం. దీనికి ప్రధాన కారణం వీరు పనిచేసే ప్రదేశాలు ఇటుక బట్టీలు, గాజుల పరిశ్రమలు ఊరుకి దూరంగా, జనసంచారం తక్కువగా ఉన్న చోట ఉండుట. క్లోజ్డ్ గృహాల్లో, నలుగురికి కనపడకుండా ఉండే ప్రాంతాల్లో ఈ పరిశ్రమలు ఏర్పాటు చేస్తారు. అందుచేతనే యజమానులు చేతుల్లో తరచూమోసాలకు గురవుతున్నట్లు సమాచారం. వీరికి చదువురాకపోవడం, కనీసం డబ్బులు లెక్క చూసుకోవడంరాని పరిస్థితుల్లో వీరు ఉండుట అత్యంత బాధాకరమైన విషయం. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా భారతదేశంలో సుమారు 14 లక్షల మంది బానిసలుగా బతుకుతున్నట్లు యు.యస్. సెనేట్ కమిటీ ఆన్ ఫారిన్ రిలేషన్స్ నివేదికలో 2016లోనే పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా 27 లక్షల మంది బానిసలుగా బతుకుతున్నట్లుగా కూడా ఈ నివేదిక పేర్కొంది. ఉత్తరప్రదేశ్‌లో వివిధ ఇటుకలు తయారీ, గాజుల, కార్పెట్ తయారీ పరిశ్రమల్లో పనిచేయడానికి ఎక్కువగా బుందేల్‌ఖండ్, జార్ఖండ్, బీహార్ రాష్ట్రాల నుంచి అత్యంత పేద తరగతి ప్రజలు, వెనుకబడిన ప్రాంతాల నుంచి వచ్చి పనిలో చేరుతారు. ముఖ్యంగా కుటుంబ సభ్యులతో పని చేయడానికి వస్తారు. వీరు అందరూ యజమాని ఇచ్చిన స్థలం లేదా పొలంలో మట్టితీసి, నీరుతో తడిపి, ముద్ద చేసి, ఇటుకలు తయారు చేస్తారు. తదుపరి కాల్చి యజమాన్యానికి అప్పచెప్పుతారు. వెయ్యి ఇటుకలకు కేవలం 200 రూపాయలు ఇస్తూ వీరి శ్రమను అత్యంత ఘోరంగా దోచుకుంటున్నారు. బయట మార్కెట్లో యజమానులు వెయ్యి ఇటుకలను ఏడువేల రూపాయలకు అమ్మి కోట్ల రూపాయలు గడిస్తున్నారు. కొంతమంది మహిళలు, ఏజెంట్లు మాయమాటల్లో పడి తమ శీలాన్ని పోగొట్టుకుంటున్నారు అని తెలిపారు. ఇక చిన్న పిల్లలు బడికి వెళ్లకుండా తల్లిదండ్రులు చేసే ఇటుకలు తయారీలో సహాయపడుతున్నారు. పెద్దాయ్యాక వీరు ఇలాగే జీవితాలు కొనసాగిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజలే ఎక్కువగా ఈ పనుల్లో ఉంటున్నారు అని సెంటర్ ఫర్ రూరల్ ఎడ్యుకేషన్ యాక్షన్ సెక్రటరీతెలిపారు. ఇక గాజులతయారీ విధానాన్ని చూస్తే 350గాజులు తయారు చేస్తే కేవలం ఆరు రూపాయలు కూలీగా ఇస్తున్న విషయం విస్మయం కలిగిస్తోంది. రోజుకు 12 నుంచి 14గంటలు పనిచేస్తే, కేవలం 180 రూపాయలు దక్కటం లేదు అని బంధీ శ్రామికులు వాపోతున్నారు. ఇదే విషయాన్ని 'నేషనల్ కన్వీనర్ క్యాంపైన్ ఫర్ ఉమెన్ అండ్ చైల్డ్ రైట్స్' వారు ధృవీకరిస్తున్నారు. ఇటువంటి విషయాలు బయట ప్రపంచానికి, అధికారుల దృష్టికి తెలియకపోవడానికి ప్రధాన కారణం వీరు పనిచేసే ప్రదేశాలు ఊరికి దూరంగా, జనసంచారం తక్కువగా ఉన్నచోట ఉండటం. వీరిలో ఎక్కువ మంది నిరక్షరాస్యులుగా ఉంటారు. మన ప్రాంతంలో కూడా ఇటుక బట్టీలు గాజుల పరిశ్రమలు ఊరికి దూరంగా ఉండటం గమనార్హం. కావున ఇకనైనా కార్మికశాఖ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రభుత్వ శాఖలు ఇటువంటి పరిశ్రమలపై ప్రత్యేకశ్రద్ధ వహించాలి. తరచూ తనిఖీ చేయాలి. అక్కడ పనిచేస్తున్న కార్మికుల మంచి చెడ్డలు, సౌకర్యాలు పరిశీలించాలి. వివిధ అంశాలపై అవగాహన కల్పించాలి. అక్షరాలు నేర్పించాలి. దేశ రాజ్యాంగం కల్పించిన హక్కులు, సమానత్వం, గౌరవంగా బతికే పరిస్థితి కల్పించాలి. బడిఈడు పిల్లలు బడిలో ఉండేటట్లు విద్య, స్త్రీ సంక్షేమ శాఖ పర్యవేక్షించాలి. బానిస బతుకులకు భరోసా కల్పించాలి. బంధిత శ్రమ నుంచి విముక్తి కలిగించాలి. ●



## యుపి అంబేద్కర్‌నగర్‌లో మహిళలపై విరిగిన పోలీస్ లాఠీ

**లక్నో, నవంబరు 7:** ఉత్తరప్రదేశ్‌లో మహిళలపైపోలీసులు లాఠీలు ఝుళిపించారు. వారిని కొడుతూ చెదరగొట్టారు. అంబేద్కర్‌నగర్‌జిల్లా జలాల్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. ఆ ప్రాంతంలో కొందరు అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసారు. ఆ విగ్రహాన్ని కొందరు ధ్వంసంచేసారు. దానికి వ్యతిరేకంగా మహిళలు నిరసన వ్యక్తంచేసారు. తీవ్రస్థాయిలో ఆందోళనకు దిగారు. అక్కడకు వెళ్లినపోలీసులు వారిని చెదరగొట్టారు. లాఠీలతోనే కాకుండా పైపులు, కట్టెలతోకూడా వారిపై విరుచుకుపడ్డారు. ఒక మహిళకు తలపై బలమైన గాయం తగలడంతో ఆమె స్పాట్‌లోనే పడిపోయింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్‌మీడియాలోవైరల్ అయింది. ఆ వీడియోను చూసిన చాలామంది పోలీసులు మహిళలపట్ల ప్రవర్తించిన తీరును తప్పుపడుతున్నారు. పోలీసులు ఈ విధంగా వ్యవహరించడం సరికాదంటున్నారు. అయితే దీనిపై పోలీసుల వాదన వేరేగా ఉంది. మహిళలు తమపై ఇటుకలతో దాడిచేసారని పోలీసులు చెప్పారు. అంతేకాదు ఓ మహిళా అధికారిని జుట్టుపట్టుకుని కొట్టారని ఆరోపించారు. ఆక్రమంలోనే తాము లాఠీలకు పనిచెప్పామని అన్నారు. కొందరు నిరసనకారులు పోలీసుకారుపై దాడిచేసి ధ్వంసం చేసారని అంబేద్కర్‌నగర్‌పోలీస్ అధికారి అజిత్‌కుమార్‌సిన్హా తెలిపారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి మైనర్‌ఫోర్స్ ఉపయోగించాల్సి వచ్చిందని ఆయన తెలిపారు.



## మోర్బీ ఘటనపై గుజరాత్ హైకోర్టు విచారణ

### నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశం

**గాంధీనగర్:** గుజరాత్‌లోని మోర్బీలో జరిగిన తీగల వంతెన దుర్ఘటనను ఆ రాష్ట్ర హైకోర్టు సుమోటోగా విచారణకు తీసుకుంది. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వంతోపాటు స్థానిక అధికారులకు నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనకు సంబంధించిన నివేదికను ఈ నెల 14లోగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గుజరాత్ హైకోర్టు ఆదేశించింది. బ్రిటీష్ కాలంనాటి తీగల వంతెన అక్టోబర్ 30న మచ్చూ నదిలో కూలిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 135మంది ప్రాణాలు కోల్పోయారు. వంతెన కూలిన దుర్ఘటనకు సంబంధించిన వార్తలు పత్రికల ద్వారా తెలుసుకున్న హైకోర్టు సుమోటోగా విచారణ చేపట్టాలని నిర్ణయించింది. ఈ క్రమంలో ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ, రాష్ట్ర హోంశాఖ, మోర్బీ మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్‌తోపాటు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు హైకోర్టు చీఫ్ జస్టిస్ అరవింద్‌కుమార్, జస్టిస్ అశుతోష్‌శాస్త్రిలతో కూడిన ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. దీనికి సంబంధించిన పూర్తి నివేదికను ఇవ్వాలని మానవ హక్కుల కమిషన్‌కు సూచించింది. తదుపరి విచారణను ఈ నెల 14న చేపడ్తామని తెలిపింది. ఇప్పటికే ఈ ఘటనకు బాధ్యులుగా గుర్తించిన వారిపై గుజరాత్ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. స్థానిక మున్సిపాలిటీ చీఫ్ ఆఫీసర్‌ను సస్పెండ్ చేసింది. వంతెనకు మరమ్మతులు నిర్వహించిన కంపెనీకి సంబంధించిన 9మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.

## హత్యాచార కేసులో ముగ్గురికి ఉరిశిక్ష రద్దు

**న్యూఢిల్లీ, నవంబరు 7:** పదేళ్ల కిందట దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఓ సామూహిక అత్యాచార, హత్య కేసులో సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో ముగ్గురు దోషులకు ఢిల్లీ హైకోర్టులో మరణశిక్ష పడగా, వారిని సర్వోన్నత న్యాయస్థానం సోమవారం నిర్దోషులుగా ప్రకటించింది. 2012లో ఢిల్లీలోని ఛావ్లా ప్రాంతంలో ఓ 19 యేళ్ల యువతి సామూహిక అత్యాచారం, హత్యకు గురైంది. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన ఢిల్లీ పోలీసులు ఉత్తరాఖండ్‌కు చెందిన ముగ్గురు యువకులపై కేసు నమోదు చేశారు. ఉత్తరాఖండ్‌కు చెందిన రవి కుమార్, రాహుల్, వినోద్ అనే యువకులు ఆ యువతిని కిడ్నాప్ చేసి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డారని దర్యాప్తులో తేలింది. అత్యాచారం తర్వాత ఆమెను అత్యంత పాశవికంగా చిత్రహింసలు పెట్టి చంపినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. హతురాలి మృతదేహాన్ని హరియాణాలోని ఓ పొలంలో గుర్తించారు. అనంతరం పోలీసులు వారిని అరెస్టు చేశారు. ఈ కేసులో మొదట విచారణ జరిపిన ట్రయల్ కోర్టు, ముగ్గురు నిందితులను దోషులుగా నిర్ధారించి మరణ శిక్ష విధించింది. ఈ తీర్పును సవాల్‌చేస్తూ నిందితులు ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం, ట్రయల్ కోర్టు తీర్పును సమర్థించింది. ఈ హత్యాచార ఘటన అత్యంత అరుదైనదిగా' అభివర్ణించిన హైకోర్టు, నిందితులకు ఉరిశిక్ష ఖరారు చేస్తే 2014లో తీర్పు వెలువరించింది. అయితే ఆ ముగుర్గు దోషులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం దోషుల ఉరిశిక్షను రద్దుచేసి, వారిని నిర్దోషులుగా ప్రకటిస్తూ సంచనల తీర్పునిచ్చింది.

## ఆడపిల్ల జన్మిస్తే ఆ ఆస్పత్రిలో ఫీజు లేదు..!

### ఉచిత సేవలందిస్తున్న పూణె డాక్టర్



**పూణె:** పూణేకు చెందిన ఓ వైద్యుడు తన ఆస్పత్రిలో ఆడపిల్లలు జన్మిస్తే ఫీజులు మాఫీ చేస్తున్నారు. పూణె నగరంలోని హదప్సర్ ప్రాంతంలో మెటర్నిటీ కమ్ మల్టీ స్పెషాల్టీ హాస్పిటల్‌ను నడుపుతున్న డాక్టర్ గణేశ్‌రఖ్ 11 ఏళ్ల క్రితం బేటీ బచావో జనాందోళన్ పేరుతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇప్పటి వరకూ తన ఆస్పత్రిలో 2430మంది ఆడపిల్లలు జన్మించారని ఆయన తెలిపారు. అంతేగాక, ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాక ఆడపిల్లల కుటుంబ సభ్యులను ఆటోరిక్షాలో వారి ఇళ్లకు చేర్చే బాధ్యత కూడా చేపట్టారు. ఆడపిల్లలు పుడితే చూడటానికి కూడా ఇష్టపడని సామాజిక ధోరణిలో మార్పు తెచ్చేందుకే ఈ మిషన్‌ను ప్రారంభించానని డాక్టర్ గణేశ్‌రఖ్ తెలిపారు. ఇప్పుడు తమ వైద్య సంస్థ మెడికేర్ హాస్పిటల్‌తో 4 లక్షల మందికిపైగా వైద్యులు, 13 వేల సామా జిక సంస్థలు, 25 లక్షలమంది వాలంటీర్లు కలిసి పని చేస్తున్నారని గణేశ్‌రఖ్ తెలిపారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 930, మృతులు 2

### దేశంలో మొత్తం బాధితులు 4,46,61,516

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 930 కేసులు నమోదయ్యాయి. ఇద్దరు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,61,516కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,16,492 మంది కోలుకోగా 14,515మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,509కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,33,403కి చేరగా,79,83,449మంది వరకు కోలుకున్నారు.1,48,394మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,23,222కి చేరింది. అందులో 67,49,131మంది కోలుకున్నారు.71,422మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,69,649కి చేరింది.అందులో 40,27,418మంది కోలుకున్నారు.40,300మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,92,810కి చేరింది.అందులో 35,53,707మంది కోలుకున్నారు.38,048మంది మరణించారు.

# సిబిఐ సాక్షిగా మారిన లిక్కర్ బిజినెస్‌మాన్!

### మలుపులు తిరుగుతున్న ఢిల్లీ ఎక్సైజ్‌కేసు



**న్యూఢిల్లీ, నవంబరు 7:** ఢిల్లీ మద్యంపాలసీ అవినీతి అవకతవలకు సంబంధించిన కేసులో నిందితుడిగా ఉన్న వ్యాపారి ఇపుడు ప్రభుత్వం తరపు సాక్షిగా మారారు. సిబిఐ తన దర్యాప్తులో భాగంగా సిటీ కోర్టులో ఈ సమాచారం దాఖలుచేసింది. ఢిల్లీ డిప్యూటీ సిఎం మనిష్ సిసోడియా కూడా ఈకేసులో నిందితునిగా ఉన్న సంగతి తెలిసిందే. బిజినెస్‌మాన్ దినేష్ అరోరాకు ఢిల్లీకోర్టు గతవారంలోనే ఢిల్లీకోర్టు బెయిల్ మంజూరుచేసింది. అయితే సిబిఐ ఆ బెయిల్‌ను వ్యతిరేకించింది. సోమవారం దాఖలుచేసిన ఈకేసులో అరోరా ఈకేసులో తమకు సాక్షిగా ఉన్నారని తెలిపింది. వ్యాపారి దర్యాప్తునకు సహకరించారని, కీలకమైన సమాచారం ఇచ్చారని సిబిఐ వెల్లడించింది. ఢిల్లీ ప్రభుత్వం ఒక కొత్త మద్యం విధానాన్ని ప్రవేశపెట్టింది. దేశరాజధానిలో మద్యం విక్రయాలపై కొత్తపద్దతిని తెచ్చింది. అయితే లెఫ్టినెంట్ గవర్నర్ అభ్యంతరాలు వ్యక్తం చేసారు. పలుసందేహాలు వ్యక్తంచేస్తూ సిబిఐ దర్యాప్తునకు లేఖరాసారు. అరవింద్‌కేజ్రీవాల్ ప్రభుత్వం ఈ కొత్త మద్యం పాలసీని రద్దుచేసి పాత విధానాన్నే పునరుద్ధరించింది. లెఫ్టినెంట్ గవర్నర్ ప్రమేయం వల్లనే తమ ప్రభుత్వం వేలకోట్ల రూపాయల రాబడిని కోల్పోయిందని, కొత్తపాలసీ ఫలితాల వెల్లడి కాకముందే గవర్నర్ జోక్యం పెచ్చుమీరిందని పేర్కొన్నారు. ఆమ్ ఆద్మీపార్టీ ప్రభుత్వం ఎక్సైజ్ పాలసీ నాలు గునుంచి ఐదువేలకోట్ల రాబడిని తెస్తుం దని అంచనా వేసింది. అయితే అమలు కు రెండురోజులముందే లెఫ్టినెంట్ గవర్నర్ అనేక మార్పులను సూచిం చారు. 300 నుంచి 400 షాపులు ఈ సవరణల వల్ల ప్రారంభించలేని పరిస్థితి నెలకొంది.వారి లైసెన్సుఫీజులు, రెవె న్యూ కూడా రాలేదని ఆప్ వాదించింది. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు కొద్దిరోజుల ముందే సిబిఐ తన దర్యాప్తునుప్రారంభించింది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ ఇదే అదునుగా తన విమర్శలు సంధించారు. లెఫ్టినెంట్ గవర్నర్ కేంద్రానికి పావుగా పనిచేస్తున్నారని,తమ పార్టీప్రభుత్వాన్ని దెబ్బతీయడంద్వారా ఆప్‌ను గుజరాత్ ఎన్నికలకు వెళ్లకుండా అడ్డుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. మోడీ, అమిత్‌షాల స్వరాష్ట్రం గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ గట్టిపోటీ ఇస్తున్న సంగతి తెలిసిందే.

# ప్రధాని సమక్షంలో ఒక్కటైన 551 జంటలు



**గాంధీనగర్:** ప్రధాని నరేంద్రమోడీ సమక్షంలో 551 జంటలు వివాహబంధంతో ఒక్కటయ్యాయి. గుజరాత్‌లోని భావ్‌నగర్‌లో జరిగిన సామూహిక వివాహ కార్యక్రమానికి హాజరైన ప్రధాని, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఓ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక జవహర్ మైదానంలో 'పాపా ని పర్లీ' పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ జంటల్లో వధువులంతా తండ్రిని కోల్పోయినవారే కావడం గమనార్హం.

ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ నూతన జంటలు సమాజ హితం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. గుజరాత్ క్రమక్రమంగా సామూహిక వివాహాల సంస్కృతిని అలవరచరుకుంటోంది. గతంలో ప్రజలు గొప్పలకుపోయి అప్పు చేసి పెద్ద మొత్తాల్లో ఖర్చు చేసి పెళ్లి వేడుకలు నిర్వహించేవారని ప్రధాని గుర్తు చేశారు. ఇప్పుడు ఖర్చు తగ్గించాలన్న చైతన్యం వచ్చింది. ఈ క్రమంలోనే సామూహిక వివాహాలవైపు మొగ్గు చూపుతున్నారని ప్రధాని అన్నారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తన వంతుగా సామూహిక వివాహ కార్యక్రమాలకు హాజరై ప్రోత్సహించానని ప్రధాని గుర్తు చేశారు. సామూహిక వివాహాల్లో ఒక్కటైన జంటల్లో కొందరు..ఇంటికెళ్లాక బంధువుల ఒత్తిడితో మరోసారి వేడుకలు నిర్వహించడం కూడా తన దృష్టికి వచ్చిందని, అలా చేయొద్దని ప్రధాని హితవు పలికారు. అందుకు అయ్యే ఖర్చును మీ పిల్లల కోసం పొదుపు చేయాలని సూచించారు. ఆహార వృథాను అరికట్టడం, పొడి చెత్తను వేరు చేనయడంలాంటి చర్యలతో సమాజ హితం కోసం కృషి చేయాలని నూతన వధూవరులకు ప్రధాని సూచించారు.

# అమెరికా, దక్షిణ కొరియా వైమానిక కసరత్తులు

**ప్యాంగ్యాంగ్, నవంబరు 7:** ఉత్తరకొరియా గతవారమే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించిన విషయం విదితమే. దీంతో అమెరికా దక్షిణ కొరియా తమ ఉమ్మడి వైమానిక దళ విన్యాసాలతో ఉత్తరకొరియాకి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చాయి. ఈ విషయమై ఉత్తర కొరియా చాలా గట్టిగా ప్రతి స్పందించింది. దీన్ని ఉత్తర కొరియా ఉద్దేశపూర్వంగా బహిరంగంగా రెచ్చగొట్టే చర్యగా అభివర్ణించింది. యుద్ధ సన్నాహాల్లో భాగంగానే ఇలా చేస్తుందంటూ సీరి యస్ అయింది. ఈ విన్యాసాల వల్ల ప్రపంచానికి ఎలాంటి ముప్పు ఉండ దంటూ ఉత్తర కొరియా వ్యాఖ్యలను కొట్టిపారేసింది అమెరికా. వైమానిక దళ స్థావరాలపై దాడులు జరిపే బాలిస్టిక్ క్షిపణులతో పాటు శత్రు విమానాలను ధ్వంసం చేసే విన్యాసాలను కూడా ప్రాక్టీస్ చేసినట్లు ఉత్తరకొరియా పేర్కొంది. ఈ విషయమై సుమారు 500 విమానాలతో ఉత్తరకొరియా ఒక భారీ కంబాట్ ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపింది. అంతేకాకుండా సైనిక కార్యకలాపాలకు సంబంధించిన చిత్రాలను కూడా విడుదల చేసింది. విజిలెంట్ స్మార్మ్ వంటి వైమానిక విన్యాసాలను ఉత్తరకొరియా చాలా సీరియస్‌గా తీసుకుంది. ఎందుకంటే వైమానిక దళంపరంగా ఉత్తరకొరియా చాలా బలహీనంగా ఉంటుంది. వాస్తవానికి ఉత్తరకొరియా వద్ద ఉన్న యుద్ధ విమానాల కంటే యుఎస్ దక్షిణ కొరియాల వద్ద ఉన్న విజిలెంట్ స్టార్మ్ ఎఫ్ 35 స్టెల్త్ ఫైటర్‌లతో పాటు అత్యంత ఆధునిక యుద్ధ విమా నాలు ఉన్నాయి. అందువల్లే ఈ వైమానిక విన్యాసాల విషయంలో ఉత్తరకొరియా మండిపడుతోంది. అదీగాకుండా ఉత్తర కొరియా గతవారం వరుస క్షిపణి ప్రయోగాల దృష్ట్యా యుఎస్ దక్షిణ కొరియాలు ఈ విన్యాసాలను ఒకరోజు పొడిగించారు. దీంతో ఉత్తర కొరియా దీన్ని వార్ రిహార్సిల్స్ అంటూ గగ్గోలు పెడుతోంది. అదీకాకుండా దక్షిణ కొరియా కంప్యూటర్ ఆధారిత మిలటరీ విన్యాసాన్ని కూడా సోమవారమే ప్రారంభించింది. ఉత్తర కొరియా బెదిరింపులకు తలొగ్గకుండా ఉండేలా తన సామర్థ్యాన్ని పెంపొందించుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది దక్షిణ కొరియా.



# పర్యావరణ రక్షణలో పేద దేశాలకు అమెరికా, చైనా తమ వాటా చెల్లించాలి : ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్


**షర్మ్ ఎల్ షేక్:** వాతావరణ మార్పులపై పేద దేశాల పోరాటానికి అమెరికా, చైనా తదితర ఐరోపాయేతర సంపన్న దేశాలు తమవంతు ఆర్థికసాయం అందించాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మేక్రాన్ కోరారు. యూరప్ దేశాలు మాత్రమే తమ వాటాలు చెల్లిస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. ఈజిప్టులోని షర్మ్ ఎల్ షేక్‌లో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో జరుగుతున్న వాతావరణ సదస్సు(కాప్ 27) సందర్భంగా సోమవారం సైడ్ లైన్స్‌లో ఆఫ్రికన్ వాతావరణ ప్రచారకులతో మాట్లాడ్తూ మేక్రాన్ ఈ విజ్ఞప్తి చేశారు. తమవంతు వాటా చెల్లించాలని యూరప్‌యేతర ధనిక దేశాలపై ఒత్తిడి చేయాలని ఆయన వారికి సూచించారు.

కాలుష్యాలను తగ్గించడంలోనూ, పేద దేశాలకు ఆర్థిక సాయం విషయంలోనూ అమెరికా, చైనా ముందుకు రావాలని మేక్రాన్ కోరారు. ఈ రెండు దేశాలే వాతావరణంలోకి అధిక కాలుష్యాలు వెదజల్లాయన్నది గమనార్హం. వాతావరణంలో కర్బన ఉద్గారాలను తగ్గించడం కోసం పేద దేశాలకు అభివృద్ధి చెందిన దేశాలు ఆర్థికంగా, సాంకేతికంగా సాయమందించడమే ఈసారి సదస్సులో ప్రధానాంశం కానున్నట్లు తెలుస్తోంది. ఆధునిక చరిత్రలో పర్యావరణాన్ని కాలుష్యం చేయడంలో ముందు వరుసలో ఉన్న అమెరికా, చైనాలాంటి దేశాలు.. అభివృద్ధి చెందుతున్న దేశాలకుసాయమందించాలని భారత్, బ్రెజిల్‌సహా పలు దేశాలు కొంతకాలంగాడిమాండ్ చేస్తున్నాయి. తాజాగా మేక్రాన్ వారితో గొంతు కలిపారు.



కర్బన ఉద్గారాలను అత్యధికంగా వాతావరణంలోకి వదిలిన చైనా తరఫున ఈసారి జరుగుతున్న సదస్సుకు ఆ దేశ అధ్యక్షుడు జిన్‌పింగ్ హాజరు కావడంలేదు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తన దేశంలో మంగళవారం జరిగే మధ్యంతర ఎన్నికల దృష్ట్యా కాస్త ఆలస్యంగా సదస్సుకు రాను న్నట్లు తెలుస్తోంది. కాప్ 27 శిఖరాగ్ర సదస్సులో దాదాపు 100మంది దేశాధినేతలు సోమ, మంగళవారాల్లో ప్రసంగించ నున్నారు. పర్యావరణ రక్షణ కోసం చేపట్టే చర్యల కారణంగా తమ దేశాలకు జరిగే ఆర్థిక నష్టానికి పరిహారం చెల్లించాలనే అంశాన్ని ఈసారి సదస్సు ఎజెండాలో పెట్టించడం ద్వారా అభివృద్ధి చెందుతున్న దేశాలు విజయం సాధించాయి.

## సత్యేంద్ర జైన్ నుంచి బెదిరింపులు: సుకేశ్ చంద్రశేఖర్



**న్యూఢిల్లీ, నవంబరు 7:** ప్రస్తుతం ఓ కేసుకు సంబంధించి జైల్లో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు సత్యేంద్ర జైన్, జైళ్ల శాఖ డిజిపి సందీప్ గోయల్ నుంచి తనకు బెదిరింపులు వస్తున్నాయని ఆర్థిక నేరగాడు సుకేశ్ చంద్రశేఖర్ ఆరోపిం చాడు. ఈ మేరకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవ ర్నర్ వినయ్ కుమార్ సక్సేనాకు లేఖ రాశాడు. ఈ వ్యవహారంపై వెంటనే సిబిఐతో దర్యాప్తు చేయించాలని కోరాడు. ఆ దర్యాప్తు పూర్తయితే ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, సత్యేంద్ర జైన్‌ల అసలు రూపం తెలుస్తుందని పేర్కొన్నాడు. ఒకవేళ దర్యాప్తు మొదలుపెడితే తాను వారితో భేటీ అయిన విషయాలు, క్యాష్‌ను ఎన్నిసార్లు అందచేసింది. ఎక్కడెక్కడ ఇచ్చింది ఒటి సమాచారం కూడా ఇస్తానని తెలిపాడు. గతంలో తాను చేసిన ఫిర్యాదును బహిర్గతం చేయడంతో జైలు అధికారుల నుంచి తీవ్రమైన బెదిరింపులు ఎదుర్కొన్నట్లు సుకేశ్ వెల్లడించాడు. ఆప్ పార్టీ కార్యకర్తల నుంచి తనకు ముప్పు పొంచి ఉందని ఆరోపించాడు. సర్ వారికి బెదిరిపోయి ఈ అభ్యర్థన చేయడం లేదు. నాపై ఒత్తిడి తీవ్రంగా పెరిగిపోయింది. ఆప్ గురించి సమాచారం బయటపెట్టకముందే ఏదైనా అనుకోని ఘటన చోటు చేసుకోవచ్చు. ఈ వ్యవహారంపై సిబిఐ దర్యాప్తు చేయాలని ఆదేశించండి అని తన లేఖలో సుకేశ్ కోరాడు.

## రాజస్థాన్‌లో రోడ్డు ప్రమాదం: నలుగురి మృతి

**జైపూర్ :** రాజస్థాన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు యువకులు చనిపోగా, ఒకరు గాయపడ్డారు. సోమవారం ఉదయం శ్రీగంగానగర్ జిల్లా అనూప్‌గఢ్ పట్టణంలో ఈ ప్రమాదం జరిగింది. యువకుల బృందం కారులో ఓ పుట్టినరోజు ఫంక్షన్‌కు హాజరై తిరిగి వస్తుండగా డివైడర్ ఢీకొని బోల్తా పడింది. కారులో ఇరుక్కున్న మృతదేహాలను గ్యాస్ కట్టర్ సాయంతో బయటకు తీసినట్లు పోలీసులు తెలిపారు. మృతి చెందినవారిని జితేంద్ర(25),అంకుశ్(23),సాహిల్ జునేజా(22), రోహిత్(23)గా గుర్తించారు. ఈ ప్రమాదంలో గాయపడిన వసీం అక్రమ్‌ను ఆస్పత్రిలో చేర్పించామని పోలీసులు తెలిపారు. జితేంద్ర, అంకుశ్‌లిద్దరూ సోదరులు.

# ప్రపంచదేశాల్లో 63. 78కోట్లకు పెరిగిన కేసులు

### 66.05 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, నవంబరు 7:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతుండటం ఆందో ళన రేకెత్తిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా సోమవారం నాటికి 63.78 కోట్లమందికి కరోనాసోకి 66.05 లక్షలమంది చనిపోయారు. మరో 35,976 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.75కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.36 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.

యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 23.51 కోట్లకుపైగా ఉంటే వారిలో 19.46 లక్షలమంది చనిపోయారు. మరో 7690 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.87 కోట్లకుపైగా నమోదుకాగా మరో 44.67 లక్షలమంది ఇప్ప టికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు.

ఉత్తర అమెరికా దేశాల్లో 11.81 కోట్ల మందికిపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.55 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 11.36కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.32 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.47కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 14.90లక్షలమంది చనిపోయారు. మరో 9395 మందిపరి స్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 18.79కోట్లకుపైగా నమోదుకాగా మరో 53.61 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు.

దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.45 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.33 లక్షలమందిచనిపోయారు. మరో 10,102 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,32,477 మందిపరిస్థితి విషమంగా ఉంది.

ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితు లుంటే వారిలో 2,57,935మందిచనిపోయారు. మరో 1.20 కోట్లకుపైగా రికవరీకాగ ఆఇప్పటికీ 4,15,011 మంది వైరస్‌తో సతమతం అవుతున్నారు.

ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 21,748మందిచనిపోయారు. రికవరీలు 1.25కోట్లకుపైగా నమోదు కాగా మరో 1,48,367 మందిపరిస్థితి మరింత విషమించినట్లు తేలింది.



## పాక్ పోలీసుల ఖాతాల్లోకి కోట్లకొద్దీ సొమ్ము!

### విస్తుపోతున్న పోలీస్ అధికారులు

**ఇస్లామాబాద్, నవంబరు 7:** పాకిస్థాన్‌లో పోలీసుల ఖాతాల్లోకి కోట్లు వచ్చిపడుతున్నాయి. వాళ్లకు తెలియకుండానే వారి ఖాతాల్లోకి కోట్లాది డబ్బు వచ్చిపడుతోంది. దాంతో ఆ పోలీసులే షాక్ అవుతున్నారు. తాజాగా కరాచిలో ఒక ఇన్వెస్టిగేటివ్ పోలీస్‌అధికారి అమీర్‌గోపాంగ్ ఖాతాలో తనజీతంతోపాటు రూ. 10కోట్లు జమ అయ్యాయి. అవి ఎక్కడనుంచి వచ్చిపడ్డాయో ఎవరు వేసారో తెలియదు. అయితే అంత డబ్బు ఉందని తెలుసుకున్న ఆయన విస్మయం చెందాడు. బ్యాంకు అధికారులు ఆతని అకౌంట్‌ని బ్లాక్‌చేసి ఇంత డబ్బు ఎలా క్రెడిట్ అయిందనే దానిపై దర్యాప్తు మొదలుపెట్టారు.అతని డెబిట్‌కార్డును కూడా స్తంబింప చేసారు. ఎటువంటి లావాదేవీలు జరపకుండా బ్యాంకు అన్ని రకాల చర్యలు తీసుకుంది. అయితే ఇలాగే మరో ముగ్గురుపోలీస్ అధికారులకు కూడా జరిగింది. లర్కానా ప్రాంతంలో ఉండే వారి ఖాతాల్లోకి రూ.5 కోట్లు చొప్పున డబ్బు జమఅయింది. అంతడబ్బు ఎలా వచ్చిందో తెలియక అయోమయంలో పడ్డారు. వెంటనే అంతడబ్బు ఎలా క్రెడిట్ అయిందో తెలుసుకునే పనిలో ఉన్నారు. మొత్తానికి పాకిస్థాన్‌లో పోలీసులు జాక్‌పాట్ కొడుతున్నారు. నిమిషాల్లోనే కోటీశ్వరులైపోతున్నారు.

## టాంజానియా విమాన ప్రమాదంలో 19 మంది మృతి

**టాంజానియా, నవంబరు 7:** టాంజానియాలో ఆదివారం జరిగిన ప్రమాదంలో 19 మంది చనిపోయారని ఆ దేశ ప్రధాని సోమవారం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు దేశ ప్రజలందరి తరపున ఆయన సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ప్రధాని కాసిం మజాలివా పేర్కొన్నారు. ఆదివారం 43 మందితో వెళుతున్న చిన్న విమానం విక్టోరియా సరస్సులో కూలిన విషయం విదితమే. ఈ ప్రమాదంలో విమానంతో పాటు సరస్సులో పడిన 26 మంది ప్రయాణికులను కాపాడినట్లు ఆదివారం వార్తలు అందాయి. అయితే రెస్క్యూ బృందాలు కాపాడిన వాళ్లలో 24 మంది మాత్రమే తమ ప్రయాణికులను, మిగతా ఇద్దరు ప్రయాణికులు కాదని ఆ విమానాయన సంస్థ అధికారి ఒకరు వెల్లడించారు. ప్రెసిషన్ ఎయిర్ ట్రావెల్ కంపెనీకి చెందిన చిన్న విమానం ఒకటి ఆదివారం దార్ ఎ సలామ్ నుంచి బకోబా పట్టణానికి బయల్దేరింది. ఇందులో ఓ పసికందుతో పాటు 39 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది ప్రయాణిస్తున్నారు. సాంకేతికలోపం వల్ల విమానం విక్టోరియా సరస్సులో కూలింది. ఆ చుట్టుపక్కల ఉన్న జనం వెంటనే స్పందించి చాలా మంది ప్రయాణికులను కాపాడారు. దురదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు.

## తాలిబన్ వ్యవస్థాపకుని సమాధి గుర్తింపు

### తొమ్మిదేళ్ల పాటు రహస్యప్రాంతంలో సమాధి

**కాబూల్, నవంబరు 7:** తాలిబన్ వ్యవస్థాపకుడు ముల్లా ఓమర్‌సమాధి గురించి ఎట్టకేలకు తాలిబన్లు నోరువిప్పారు. తొమ్మిదేళ్లకిందట చనిపోయిన ఓమర్‌ను తా లి బ న్ ్ల ఒకరహస్యప్రాం త ్ ం ల ో సమాధిచేసారు. ట్విన్‌టవర్స్‌పై దాడి తర్వాత ఆఫ్ఘన్‌లో అమెరికా యుద్ధం ప్రారంభించడంతో అక్కడ తాలిబన్ల పాలన అంతమయింది. తదనంతర పరిణామాలతో తాలిబన్ వ్యవస్థాపకుడు ఆరోగ్యం గురించి అనేక రూమర్లు చెలరేగాయి. అయితే 2015 ఏప్రిల్‌లోముల్లా ఓమర్ మరణించినట్టు ప్రకటించిన తాలిబన్లు ఆ నేత రెండేళ్లకిందటే చనిపోయినట్లు తెలిపారు. అయితే ఆయన [illegible]


తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ విభాగము

ఫారం -VII
జిల్లా కలెక్టర్ భూసేకరణ విభాగము, ఆదిలాబాద్
(పబ్లికేషన్ ఆఫ్ డిక్లరేషన్)
(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1) మరియు రాష్ట్ర రూల్ 25(1) అనుసరించి)

జిల్లా కలెక్టర్ ఫైల్ నెం. ఙ1/848/2018 తేది: .08.2022
ఆర్డీఓ. ఫైల్ నెం. బి/275/2018 తేది: .08.2022

ఈ దిగువ నిర్దిష్ట పరిచిన ఆదిలాబాద్ జిల్లా బేల మండలములోని 1. కాంగార్‌పూర్, 2. ఖేదోడ, 3. గూడ, గ్రామములోని మొత్తము విస్తీర్ణము 6.24 గుంటలు భూమి ప్రజా ప్రయోజనార్థం ఇంటర్ స్టేట్ లోహార్ పెన్ గంగా ప్రాజెక్టు కాలువలు (3R. సబ్ మైనర్,23L, DL-19) నిర్మాణము నిమిత్తం సదరు భూసేకరణ ప్రకటన జారీ చేయనైనది. ఇట్టి ప్రాజెక్టు ప్రభుత్వ ఉత్తర్వులు నెం.58 ఐ అండ్ సి ఎ డి (ఎల్.ఏ ఆర్ & ఆర్ ఏ 12 శాఖ తేది: 25.07.2017. ననుసరించి భూసేకరణ పునరుపాధి పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 చాప్టర్- II మరియు- III పరిధి నుండి మినహాయింపు ఇవ్వబడినది.

కావున ఆదిలాబాద్ జిల్లా బేల మండలములోని 1. కాంగార్‌పూర్, 2. ఖేదోడ, 3. గూడ, గ్రామములోని మొత్తము విస్తీర్ణము 6.24 గుంటలు భూమి ప్రజా ప్రయోజనార్థం ఇంటర్ స్టేట్ లోహార్ పెన్‌గంగా ప్రాజెక్టు కాలువలు (3R సబ్ మైనర్, 23L,DL-19 ) నిర్మాణము నిమిత్తం అవసరమైనందున భూమిని సేకరించుటకు ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

షెడ్యూలు

గ్రామము : కాంగార్ పూర్ మరియు 2 గ్రామములు మండలం : బేల జిల్లా : ఆదిలాబాద్

| క్రమ సంఖ్య | సర్వే నెం. | బిట్ నెం. | సర్వే విస్తీర్ణం | పట్టా /మెట్ట /తరి | ఎంకాయ్ మెంట్ విస్తీర్ణం | పట్టాదార్ పేరు /తండ్రి పేరు | కాస్తుదార్ పేరు/ తండ్రి పేరు | చెట్లు/బోర్ వెల్/ ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1.కాంగార్‌పూర్ గ్రామము బేల మండలము (3R,సబ్ మైనర్23L,D-19) | | | | | | | | |
| 1 | 34/2 | 34/2 | 0.04 | పట్టా/ మెట్ట | 0.04 | శోభ భర్త: లక్షణ్ వైద్య | స్వంతం | లేదు |
| 2 | 35/2 | 35/బి | 1.07 | పట్టా/ మెట్ట | 0.18 1/2 | ఖెదెద్కర్ దీపక్ తండ్రి: దేవిదాస్ | స్వంతం | లేదు |
| 3 | 35/2 | 35/ ఎ2/1 | | పట్టా/ మెట్ట | 0.06 | పద్మర్ పూజ భర్త: తేజ్‌రావు | స్వంతం | లేదు |
| 4 | 35/2 | 35/ఎ | | పట్టా/ మెట్ట | 0.01 1/2 | కాట్కమ్ వసంత్ తండ్రి: మార్కుండి | స్వంతం | లేదు |
| 5 | 35/2 | 35/ఎ1 | | పట్టా/ మెట్ట | 0.21 | కాట్కమ్ రమేశ్ తండ్రి: మార్కుండి | స్వంతం | లేదు |
| 6 | 36/2 | 36/1 | 0.39 | పట్టా/ మెట్ట | 0.15 | కేశవ్ చరాడే తండ్రి: మార్కుండి | స్వంతం | లేదు |
| 7 | 36/2 | 36/ ఎ2 | | పట్టా/ మెట్ట | 0.16 | కాట్కమ్ రమేశ్ తండ్రి: మార్కుండి | స్వంతం | లేదు |
| 8 | 36/2 | 36/ ఎ3 | | పట్టా/ మెట్ట | 0.08 | కాట్కమ్ కిష్టన్న తండ్రి: మార్కుండి | స్వంతం | లేదు |
| 9 | 37/2 | [illegible] | 0.28 | పట్టా/ మెట్ట | 0.07 | [illegible] | స్వంతం | లేదు |
| 10 | 37/2 | [illegible] | | పట్టా/ మెట్ట | 0.06 | [illegible] | స్వంతం | లేదు |
| 11 | 37/2 | [illegible] | | పట్టా/ మెట్ట | 0.07 | [illegible] | స్వంతం | లేదు |
| 12 | 37/2 | [illegible] | | పట్టా/ మెట్ట | 0.07 | [illegible] | స్వంతం | లేదు |
| మొత్తం | | | 2.36 | | 2.36 | | | |
| 2.ఖేదోడ గ్రామము బేల మండలము (3R,సబ్ మైనర్23L,D-19) | | | | | | | | |
| 1 | 14/2 | [illegible] | 0.35 | పట్టా/ మెట్ట | 0.18 | [illegible] | స్వంతం | లేదు |
| 2 | 14/2 | [illegible] | | పట్టా/ మెట్ట | 0.16 | [illegible] | స్వంతం | లేదు |
| 3 | 15/2 | [illegible] | 1.11 | పట్టా/ మెట్ట | [illegible] | [illegible] | స్వంతం | లేదు |
| 4 | 15/2 | [illegible] | | పట్టా/ మెట్ట | 1.09 | [illegible] | స్వంతం | లేదు |
| 5 | 21/2 | 21/1 | 0.03 | పట్టా/ మెట్ట | 0.03 | [illegible] | స్వంతం | లేదు |
| మొత్తం | | | | | 2.09 | | | |
| 3.గూడ గ్రామము బేల మండలము (3R,సబ్ మైనర్23L,D-19) | | | | | | | | |
| 1 | 45/2 | [illegible] | 0.32 | పట్టా/ మెట్ట | 0.32 | [illegible] | స్వంతం | లేదు |
| 2 | 45/2 | [illegible] | 0.25 | పట్టా/ మెట్ట | 0.07 | [illegible] | స్వంతం | లేదు |
| 3 | 48 | [illegible] | | పట్టా/ మెట్ట | 0.07 | [illegible] | స్వంతం | లేదు |
| 4 | 48/2 | [illegible] | | పట్టా/ మెట్ట | 0.03 | [illegible] | స్వంతం | లేదు |
| 5 | 48/4 | [illegible] | | పట్టా/ మెట్ట | 0.03 | [illegible] | స్వంతం | లేదు |
| 6 | [illegible] | [illegible] | | పట్టా/ మెట్ట | 0.03 | [illegible] | స్వంతం | లేదు |
| 7 | 48/6 | [illegible] | | పట్టా/ మెట్ట | 0.01 | [illegible] | స్వంతం | లేదు |
| మొత్తం | | | 1.17 | | 1.17 | | | |
| సంపూర్ణ మొత్తం | | | 6.24 | | 6.24 | | | |

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) ప్రకారం [illegible]

DIPR. RO. NO: 846/LA/PP/Advt/Pub/2022-23

# 18న 56 టిఫా స్కానింగ్ యంత్రాలు ప్రారంభం



**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక టిఫా యంత్రాలను ప్రారంభించనున్నట్లు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు తెలిపారు. తల్లీబిడ్డల సంరక్షణ కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని.. అందులో భాగంగానే ఈ నెల 18న రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్ ద్వారా 56 టిఫా యంత్రాలను ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. గర్భిణులు టెస్టుల కోసం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, టి దయాగ్నస్టిక్ కేంద్రాల ద్వారా థైరాయిడ్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో టిఫా స్కానింగ్ నిర్వహిం చనున్నట్టు తెలిపారు. వీటితోపాటు 26 ఆప్తల్మిక్ ఎక్విప్‌మెంట్ కూడా ప్రారంభిం చనున్నట్టు తెలిపారు. సోమవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో టీఎస్ఎంఎస్ ఐడీసీ, ఎన్‌హెచ్ఎం పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి హరీష్ రావు నెలవారీ సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఎస్ఎంఎస్ఐడీసీ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేతా మహంతి, డీఎంఈ రమేష్‌రెడ్డి, టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, టీఎస్ఎంఎస్ఐడీసీ ఎండా చంద్రశేఖర్‌రెడ్డి, పబ్లిక్‌హెల్త్ డైరక్టర్ శ్రీనివాసరావు, సీఎం ఓఎస్‌డీ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. గాంధీ, నిమ్స్, జహీరాబాద్, హుస్నాబాద్, మల్కాజ్ గిరి, కామారెడ్డి జిల్లాల్లో ఏర్పాటు చేస్తున్న మాతాశిశు సంరక్షణ కేంద్రాల పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని 32 ఆసుపత్రుల అప్‌గ్రేడేషన్ పనులు, 13 జిల్లాల్లో కొత్తగా ఏర్పాటు చేస్తున్న తెలంగాణ దయాగ్నస్టిక్ పనులు వేగవంతం చేయాలన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఏర్పాటు చేస్తున్న 41 బస్తీదవఖానాలు డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయాలన్నారు. జిల్లాల్లో ఏర్పాటు చేస్తున్న బస్తీ దవఖానాల పనులు వేగ వంతం చేయాలన్నారు. డీఎంహెచ్‌వోలు బాధ్యత తీసుకొని సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్లు, స్థానిక ఎమ్మెల్యేల సహకారం తీసుకొని పనిచేయా లన్నారు. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యవేక్షించాలని మంత్రి హరీష్ రావు అధికారులను ఆదేశించారు. జీవన్‌దాన్ ద్వారా ఆర్గాన్ ట్రాన్స్‌ఫ్లాంట్ సర్జరీలు, బ్రెయిన్‌డెడ్ డిక్లరే షన్ పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలకు ప్రపంచ దేశాల ఆసక్తి

### ఐడిసి గ్లోబల్ ప్రెసిడెంట్ డా.సెర్గీ డ్వోరియనోవ్

**హైదరాబాద్, నవంబరు 7 ప్రభాతవార్త :** భారత్‌తో వ్యాపార, వాణిజ్య సంబంధాలతోపాటు సామాజిక, సాహిత్య రంగాలలో ద్వైపాక్షిక సంబందాలు పెపొందించుకునేందుకు ప్రపంచ దేశాలు ఆసక్తి చూపుతున్నాయని ఇంటర్నేషనల్ డిప్లొమాటిక్ క్లబ్ గ్లోబల్ ప్రెసిడెంట్ డా.సెర్గీ డ్వోరియనోవ్ అన్నారు. గచ్చిబౌలిలోని ఒక హోటల్‌లో అంతర్జాతీయ వ్యాపార, వాణిజ్య వర్గాలతో ఏర్పాటైన ది డిప్లమాటిక్ క్లబ్ సౌతిం డియా చాప్టర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సెర్గీ మాట్లాడుతూ ఈ యుగం యుద్ధాల కోసం కాదని, అంతర్జాతీయంగా అన్ని దేశాల మధ్య సోదర భావాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశ సంస్కృతిక, సాహిత సంపద ప్రచానికి శాంతిని, సౌభ్రాతృత్వాన్ని ప్రభోదిస్తుందన్నారు. ఇక్కడి హిమా లయాలు, మహాభారతంలో శ్రీ కృష్ణునికి ధర్మ బోధనలు ఆధ్యాత్మిక జీవితానికి మార్గ నిర్దేశనం చేస్తాయన్నారు. సౌత్ ఇండియా చాప్టర్ ప్రసిడెంట్ మూర్తి దేవరబొట్ల, వైస్ ప్రసిడెంట్ సూర్యగణేష్, వాల్మీకి, కార్యదర్శి డా.తస్నీమ్‌షరీఫ్ మాట్లాడుతూ 1.38 మిలియన్ల జనాభా కలిగిన భారత దేశంలో అగ్రికల్చర్, పౌల్ట్రీ ఇండస్ట్రీ, మీట్ ప్రొసెసింగ్, ఐటి ఫార్మా, వ్యాక్సినేషన్, అగ్రికల్చర్ కో ఆపరేటీవ్ టూరిజం రంగాలలో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యాక్రమంలో మాజీ ఐఏఎస్ అధికారి అజయ్‌మిశ్రా, అదనపు డిజిపి శ్రీధర్‌రావు, రీజనల్ పాస్‌పోస్టు అధికారి దాసరి బాలయ్య, డా.దీపక్ నర్వాల్, ఆశీస్ చీఫ్ వర్మ, హరికిషన్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ తదితరులు

## ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పు విచారకరం

### 11మంది జడ్జిల ధర్మాసనంతో విచారణకు రివ్యూ పిటిషన్ వేస్తాం

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి. ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు చెల్లుబాటు అవు తాయని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు విచారకరమని ఈ తీర్పుపై 11 మంది సుప్రీంకోర్టు జడ్జీల రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరపాలని రివ్యూపిటిషన్ దాఖలు చేస్తామని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈమేరకు సోమవారం రిజర్వేషన్లపై కోర్టు తీర్పు నేపథ్యంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం అత్యవసర మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాజ్యాంగంలో సామాజికంగా, విద్యారంగంలో వెనకబడిన కులాలకు రిజర్వేషన్లు కల్పించాలని పేర్కొన్నది కానీ ఆర్థికంగా వెనకబడిన వారికి రిజర్వేషన్లు కల్పించాలని ఎక్కడా లేదన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రాజ్యాంగ మౌళిక సూత్రాలకు విరుద్ధమని ఇది రాజ్యాంగపరంగా చెల్లుబాటు కాదన్నారు.

గతంలో మండల కమిషన్ సందర్భంగా 9 మంది జడ్జీల రాజ్యాంగ ధర్మాసనం రిజర్వేషన్ల గరిష్ట పరిమితి 50శాతం విధించిందని ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో 60శాతానికి పెరిగిందన్నారు. దీంతో గతంలో 9మంది జడ్జిలు ఇచ్చిన తీర్పును ముగ్గురు జడ్జీల ధర్మాసనం ఎలా ఓవర్‌టేక్ చేస్తారన్నారు. దీనిపై 11మంది జడ్జిలు గల ధర్మాసనం మాత్రమే గరిష్ట పరిమితి తొలగించాలి తప్పా ముగ్గురు జడ్జీలు తీర్పు ఇవ్వడం న్యాయ సాంప్రదాయాలకు విరుద్ధమన్నారు. ఈసమావేశంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నాయకులు కృష్ణుడు, సి.రాజేందర్, అనంతయ్య, రాజ్‌కుమార్, నీఃల్, హేమంత్, బలరాం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నా

### షోకాజ్ నోటీసు ఇచ్చినప్పుడు పాదయాత్రంలో ఎలా పాల్గొంటాను? : ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, నవంబరు 7 ప్రభాతవార్త :** తాను కాంగ్రెస్ పార్టీలో ఉన్నానని భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. తనకు జారీ చేసిన షోకాజ్ నోటీసుకు రెండు రోజుల క్రితం సమాధానం ఇచ్చానని తెలిపారు. తారిక్ అన్వర్ అందుబాటులో లేరన్నారు. ప్రస్తుతానికి తన నియోజకవర్గ పనుల కోసం తిరుగుతున్నానని, షోకాజ్ నోటీసు ఇచ్చినప్పుడు పాదయాత్రంలో ఎలా పాల్గొంటానని ప్రశ్నించారు. క్లీన్‌చిట్ వచ్చాయని తరువాత పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రంలో పాల్గొంటానని స్పష్టం చేశారు.



రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న రాయపోల్ గ్రామస్తులు

## లారీ ఢీకొని ఇద్దరు మహిళలు మృతి

### మరో మహిళకు తీవ్రగాయాలు

### న్యాయం చేయాలంటూ గ్రామస్తుల ధర్నా

**రాయపోల్, నవంబరు 7, ప్రభాతవార్త:** రోడ్డు పక్కన నుండి పొలం పనులకు వెళ్తున్న మహిళలను లారీ ఢీకొట్టడంతో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతి చెం దగా, మరో మహిళకు తీవ్రగాయాలైన సంఘటన సోమవారం రాయపోల్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు, గ్రామస్తులు తెలిపిన వివ రాల ప్రకారం.. రాయపోల్‌కు చెందిన చింతకింది కవిత(27), ఇప్ప శ్యామవ్వ (45), కొంగరి రాజమణి (30) సోమవారం ఉదయం వ్యవసాయ పనులకు, పత్తి తీయడానికి రోడ్డు వెంబడి బయలుదేరారు. ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్ సమీపంలో రోడ్డు పక్కనుండి నడుచు కుంటూ వెళ్తున్న క్రమంలో దౌల్తాబాద్ నుండి గజ్వేల్‌వైపు వెళ్తున్న లారీ అతివేగంతో వచ్చి ముగ్గురు మహిళలపై నుండి దూసుకెళ్లింది. లారీ టైర్లకింద పడిన చింతకింది కవిత అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికులు 108కు సమాచారం అందించడంతో ఇప్ప శ్యామలను, కొంగరి రాజమణిలను 108లో గజ్వేల్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ఇప్ప శ్యామల మృతి చెందింది. తీవ్రంగా గాయపడ్డ కొంగరి రాజమణిని గాంధీ ఆసుపత్రికి తరలించారు. శ్యామల భర్త దివ్యాంగుడు కావడంతో ఆ కుటుంబం ఇబ్బందుల్లో పడింది. స్థానికులు, గ్రామస్తులు బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం జరిగే వరకు ఇక్కడి నుండి కదిలేది లేదని రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు ఎంత చెప్పిన వినకపోవడంతో తొగుట సిఐ సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడంతో నిరసనను విరమించారు.

ఎమ్మెల్యేల కొనుగోలు కేసు..

## ముగ్గురు నిందితుల పిటిషన్‌పై సుప్రీం అసహనం

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** టిఆర్ఎస్ ఎంఎల్ఎల కొనుగోలు కేసులో నిందితులుగా వున్న రామచంద్రభారతి, సింహయాజులు, నందకుమార్‌లు దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. తమపై మొయినాబాద్‌లో నమోదైన కేసును కొట్టివేయాలని ముగ్గురు నిందితులు దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం మరోమారు విచారణ జరిపింది. రాజకీయాల కోసం కోర్టు లను వేదికగా చేసుకోవడం ఏమిటని ముగ్గురు నిందితులను సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఈ కేసులో ముగ్గురు నిందితుల తరపు న్యాయవాది తన వాదనలను వినిపిస్తూ ఈ కేసు అంతా బోగస్‌గా తెలిపారు. టిఆర్ఎస్ నేతలు కావాలని తన క్లయింట్లను ఇందులో ఇరికించి లేనిపోని సెక్షన్‌లను ఉపయోగించి అరెస్టుచేసి రిమాండుకు తరలించారని ఆయన వాదించారు. ఈ క్రమంలోనే తన క్లయింట్లపై నమోదైన కేసులను ఎత్తివేయాలని ఆయన కోరారు. అయితే ఈ వాదనలను తెలం గాణ సర్కారు తరపు న్యాయవాది ఖండించారు. ఈ కేసు విచారణ ప్రారంభ దశలో వుందని, ఇదే సమయంలో నిందితుల బెయిలు పిటిషన్ కింది కోర్టులో వున్నాయని ఆయన సుప్రీంకోర్టుకు తెలిపారు. దీంతో ఈ కేసు తదుపరి విచారణను ఈ నెల 14 వ తేదీకి వాయిదా వేస్తూ సుప్రీంకోర్టు ఆదేశించింది.

## రాష్ట్రంలో తాజా కేసులు 41

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 7:** రాష్ట్రంలో కరోనా పాజటివ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. సోమవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 41 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,40,623 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 6382 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,79,75,828 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36,093మంది కోలుకోగా (99.46 శాతం) సోమవారం 69 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 419కు చేరింది. సోమవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 31 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## మార్కెట్‌లోకి నకిలీ కోడిగుడ్లు !

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** మార్కెట్‌లో నకిలీ కోడిగుడ్లు విక్రయాలు జరుగుతున్నట్లు తెలియవచ్చింది. కొందరు స్వార్థపరులు అక్రమార్జనకు పాల్పడి మార్కెట్‌లో కృత్రిమ గుడ్లను సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సింథటిక్, ప్లాస్టిక్‌తో ఈ కృత్రిమ గుడ్లను తయారుచేస్తున్నట్లు సమాచారం. ఇవి చూసేందుకు అసలైన కోడి గుడ్లు వలె కనిపిస్తున్నాయని చెబుతున్నారు. ఈ గుడ్లను పగలగొట్టి చూస్తే అందులోని పచ్చ సొన, తెల్లసొన బాగా కలిసిపోతున్నట్లు గుర్తించారు. అంతేకాకుండా సింథటిక్, ప్లాస్టిక్‌తో తయారుచేసిన గుడ్లు నీటిలో మునిగిపోవని కొందరు వెల్లడిస్తున్నారు.

అయితే అసలైన గుడ్లు మాత్రం నీటిలో మునిగిపోవడంతో, అసలు, నకిలీ కోడి గుడ్లను సులభంగా గుర్తించవచ్చని వ్యాపారులు అంటున్నారు. అంతేకాకుండా ఈ కృత్రిమ గుడ్లును బహిరంగ ప్రదేశాల్లో ఉంచినప్పుడు వాటి దరిదాపులకు ఈగలు, చీమలు వంటివి రావని, వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులు సైతం హెచ్చరిస్తున్నారు. అదేవిధంగా నకిలీగుడ్లను తయారుచేయడానికి దాని షెల్‌మీద ప్లాస్టిక్‌ను ఉపయోగిస్తున్నారు. వాటిని మంట దగ్గర ఉంచినట్లయితే గుడ్డు నుండి కాలిన వాసన వస్తోంది. ఒక్కోసారి మంటలు కూడా వచ్చే అవకాశం ఉంటుందని స్పష్టం చేస్తున్నారు.

## 9, 10 తేదీల్లో ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లు

### తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం ఈ నెల 9, 10 తేదిల్లో స్పాట్ అడ్మిషన్లకు అవకాశం కల్పిస్తున్నట్టు తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్-2022 కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, కళాశాల విద్య కమిషనర్ నవీన్ మిత్తల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లను డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్) ద్వారా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే దోస్త్ ద్వారా 4 విడతల్లో అవకాశం కల్పించారు. ఆ తరువాత ప్రత్యేకంగా స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌ను నిర్వహించారు. ఇప్పుడు రాష్ట్రంలోని ప్రైవేటు కాలేజీల్లో అలాగే ఎయిడెడ్ కాలేజీల్లోని సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల్లో సీట్ల భర్తీ కోసం ఈ నెల 9, 10 తేదిల్లో స్పాట్ అడ్మిషన్లకు అవకాశం కల్పించినట్టు ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు గడువును పొడిగించాలి

### సిఇఒకు టిపిటిఎఫ్ వినతి

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** మార్చిలో జరగాల్సిన హైదరాబాద్- రంగా రెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీలో ఓటర నమోదుకు గడువును పెం చాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) డిమాండ్ చేసింది. క్షేత్ర స్థాయిలో ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి ఉపాధ్యాయులను చైతన్య పరచడంలో, అవగాహన కల్పించడంలో ప్రభుత్వం చేపట్టిన చర్యలు సక్రమంగా లేవని.. భౌతికంగా ఓటర్ల నమోదు ప్రొఫార్మ ఫాం-19 సబ్‌మిట్ చేయడానికి సరిపడా కౌంట్స్ లేకపోవడం వల్ల ఓటరుగా నమోదు చేసుకోవాల్సిన వారిలో అర్హులైన వారు చాలా మంది వెనకబడ్డారని సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ తెలిపారు. ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడానికి గత రెండు, మూడు రోజులుగా సర్వర్లు మొరాయించాయని.. సోమ వారం పూర్తిగా పనిచేయకపోవడంతో చాలామంది అర్హులైన వారు ఓటర్లుగా నమోదు చేసుకోలేకపోయారని చెప్పారు. ఈ నేపథ్యంలో అర్హులైన ఉపాధ్యా యులు ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి మరోవారం రోజులపాటు అవకాశం కల్పించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(సీఈవో)ని కోరుతున్నట్టు వారు తెలిపారు.

## మంత్రి కెటిఆర్ ఆరోపణల్లో నిజం లేదు



### మునుగోడు ఉపఎన్నికలో రాజగోపాల్‌రెడ్డిదే నైతిక విజయం

### బిజెపి జాతీయ కార్యవర్గసభ్యుడు వివేక్ వెంకటస్వామి

**హైదరాబాద్, నవంబరు 7 ప్రభాతవార్త :** రాష్ట్ర మంత్రి కెటిఆర్ చేసిన ఆరోపణలలో ఏ ఒక్కటి నిజం కాదని, ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నానని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కోకాపేటలో తమ కంపెనీ కోసం ల్యాండ్ కొనుగోలు చేస్తే, హవాలా లావాదేవీలు జరిగాయంటూ కెసిఆర్ తప్పుడు ప్రకటన చేశారంటూ మండి పడ్డారు. కంపెనీ కోసం భూమి కొనడం తప్పా అంటూ ప్రశ్నించారు. కోమటి రెడ్డి రాజ గోపాల్‌రెడ్డికి తాను డబ్బులు ఇచ్చారని కెటిఆర్ ఆరోపించడాన్ని తప్పుపట్టారు. జమున హైచరీస్‌పై లేని పోని ఆరోపణలు చేశార న్నారు. గుజరాత్ నుంచి తనకు రెండున్నర కోట్లు వచ్చాయని కెటిఆర్ చేసిన ఆరోపణలపై రాష్ట్ర పోలీసులతోనూ విచారణ చేయించుకోవచ్చునన్నారు. మంత్రి తమపై లేని పోని ఆరోపణలు చేశారని, మంత్రి కెటిఆర్ ఫెయిల్యూర్ లీడర్ అన్నారు. మునుగోడు ఉపఎన్నికలలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిదే నైతిక విజయం అన్నారు. కమ్యునిస్టు పార్టీలతో పొత్తుపెట్టుకోవడం, పోలీసుల సహకారంతో టిఆర్ఎస్ గెలిచిందన్నారు. పోలింగ్ రోజు కూడా నియోజక వర్గాలకు చెందిన టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మునుగోడులోనే తిష్టవేసి, విచ్చల విడిగా ఓటర్లకు డబ్బులు పంచిపెట్టారన్నారు. కమ్యునిస్టుల ఓట్లు, పోలీసుల మద్దతు లేకపోతే ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ గెలిచేది కాదన్నారు. రానున్న రోజుల్లో బిజెపి పుంజుకుంటుందని అ న్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో 65 నుంచి 70 స్థానాలను గెలు స్తామన్నారు. బిజెపి గెలుపుఖాయం అన్న ధీమాను వ్యక్తం చేశారు. కెసిఆర్ పరిపాలనలో సాగిన అవినీతి, అక్రమాలను త్వరలోనే భయటపెడతామన్నారు. దుబ్బాక, హుజురాబాద్, జిహెచ్ఎంసి ఎలక్షన్ తరువాత బిజెపి గ్రాఫ్ మరింత పెరుగుతుందన్నారు. తనపై ఒత్తిడి తీసుకుని వచ్చేందుకు పటాన్‌చెరువులో ఉన్న తమ ఫ్యాక్టరీని మూసి వేయించారన్నారు. బిజెపి అంటే బయంతోనే కెసిఆర్, కెటిఆర్ ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు, విమర్శలు చేస్తున్నానారు.

## నత్తనడకన ధాన్యం కొనుగోళ్లు

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వానాకాలం సీజనుకు సంబం ధించి ధాన్యం కొనుగోళ్లు నత్తనడకగా సాగుతున్నాయి. వానాకాలంలో 65 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. తద్వారా 1.50 కోట్ల టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. అయితే వానాకాలం మార్కెటింగ్ సీజను ప్రారంభమై దాదాపు 20 రోజులు అయినా ఇప్పటి వరకూ కేవలం 2,257 కొనుగోలు కేంద్రాలను మాత్రమే ప్రారంభించింది. రాష్ట్రం మొత్తం మీద దాదాపు 7 వేల కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించినా వాటికి అతీగతీ లేకుండా పోయింది. దీంతో రాష్ట్రంలోని 11 జిల్లాల్లో మాత్రమే కేంద్రాలను ఏర్పాటు చేసి ఇంత వరకూ 1.22 లక్షల టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేసింది. మిగిలిన జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాట్లు చేయకపోవంతో దళారులు, వ్యాపారులదే ఇష్టారాజ్యమైంది. వివిధ సాకులు చూపి తక్కువ ధరలకు కొనుగోలు చేస్తుండడంతో గత్యంతరం లేక రైతులు తమ ధన్యాన్ని కల్లాల్లోనే తెగనమ్ముకుంటున్నారు. వరి చేలు కోసి 15 రోజులు అయినా ఇంత వరకూ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించ లేదని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చెందుతున్నారు. మరోపక్క అరకొరకగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినా వాటి వద్ద ఇంకా పూర్తి స్థాయిలో గన్నీ బ్యాగ్‌లు, తేమ కొలిచే యంత్రాలు వంటి వాటిని ఏర్పాటు చేయకపోవడంతో ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగడం లేదు. దీంతో వడ్లను కల్లాలు, వ్యవసాయ మార్కెట్ యార్డులు, రోడ్లపై ఆరబోసుకున్న రైతులు వాటికి కావలి కాస్తున్నారు.

## దృష్టి మరల్చి ఎటిఎం డబ్బులను దొంగిలించిన వ్యక్తి అరెస్టు

**హైదరాబాద్ (అడ్డగుట్ట), నవంబరు 7, ప్రభాతవార్త:** ఎటిఎం వద్దకు డబ్బులు డ్రా చేసుకునేందుకు వచ్చే మహిళలు, వృద్ధుల దృష్టిమరల్చి దొంగతనాలకు పాల్పడుతున్న ఓ వ్యక్తిని చిలుకలగూడ పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం సికిందరాబాద్ డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అడిషనల్ డిసిపి యోగేశ్‌గౌతమ్ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్‌కు చెందిన బానోత్ రాజు (22) నగరంలోని పలు ఎటిఎంలలో మహిళలు, వృద్ధులను లక్ష్యంగా ఎంచుకొని దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఎటిఎంలో డబ్బులను డ్రా చేయడంలో అవగాహనలేని వృద్ధులకు, మహిళలకు సహకరిస్తున్నట్లు నటిస్తూ వారి వెనుకాలే నిలబడి ఎటిఎం పిన్‌నెంబర్ రహస్యంగా తెలుసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నాడు. చిలుకలగూడకు చెందిన మహ్మద్ షాదిక్ ద్విచక్రవాహనాల మెకానిక్‌తోపాటు మరికొంతమంది బాధితుల ఫిర్యాదు మేరకు చిలుకలగూడ పోలీసులు కేసు నమోదు చేసుకొని సీసీకెమరాల ఆధారంతో నిందితున్ని పట్టుకొని విచారించగా పలు ఎటిఎంలలో దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. ఎటిఎంల వద్ద డబ్బులు డ్రా చేసుకునేందుకు వచ్చే వ్యక్తుల దృష్టి మరల్చి డబ్బులను దొంగిలించేందుకు ప్రయత్నిస్తారని, అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. నిందితుడి నుంచి రూ.1 లక్ష 75 వేల రూపాయలను ఎటిఎం కార్డుల ద్వారా డ్రా చేసినట్లు తెలిపారు. అతని వద్ద నుంచి రూ.31 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ఎసిపి ఎస్.సుధీర్, చిలుకలూడ ఇన్‌స్పెక్టర్ జి.నరేశ్, డిఐ నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్ పరీక్ష


### టిఎస్‌పిఎస్‌సి కార్యదర్శి అనితారామచంద్రన్

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ నియామక పరీక్ష ప్రశాంతంగా జరిగింది. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా 16 జిల్లాల్లో 56 కేంద్రాల్లో పరీక్షను నిర్వహించినట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి అనితా రామచంద్రన్ ఒక ప్రకటనలో తెలిపారు. టీఎస్‌పీఎస్‌సీ 24 ఫుడ్‌సేఫ్టీ ఆఫీసర్స్ పోస్టుల భర్తీ కోసం జులై 21న నోటిఫికేషన్ నంబర్ 06-2022ను జారీ చేసింది.

ఈ పరీక్ష కోసం రాష్ట్ర వ్యాప్తంగా 16,381 మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 14,830 హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని కార్యదర్శి తెలిపారు. సోమవారం నిర్వహించిన కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(సీబీఆర్‌టీ) కు పేపర్-1కు 9488 మంది (57.92శాతం) హాజరు కాగా.. మధ్యాహ్నం నిర్వహించిన పేపర్-2కి 9535 మంది(58.21 శాతం) హాజరయ్యారు.

పరీక్ష సందర్భంగా అభ్యర్థుల బయోమెట్రిక్ వేలిముద్రలు తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 జిల్లాల్లో 56 కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షను కమిషన్ కార్యాలయంలో ఉన్న కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి కమిషన్ ఛైర్మన్ డాక్టర్ బి జనార్ధన్‌రెడ్డి, కమిషన్ సభ్యులతోపాటు కమిషన్ కార్యదర్శి పర్యవేక్షించారు.

## మతోన్మాద బిజెపిని తెలంగాణలో ప్రతిఘటిస్తాం




- కేంద్రానికి ఏజెంట్లుగా మారిన గవర్నర్లు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణలో బిజెపి మతోన్మాదాన్ని ప్రతి ఘటిస్తామని సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. వామపక్ష పార్టీలు బలపరిచిన టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించిన మనుగోడు ప్రజలకు సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఇది గొప్ప విజయమన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఉప ఎన్నిక రాలేదని స్పష్టం చేశారు. మునుగోడులో బీజేపీ ఓడినా తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీయేనని బండి సంజయ్ అంటున్నారని ఎద్దేవా చేశారు. సోమవారం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డితో కలిసి తమ్మినేని ఎంబీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ గడ్డ అని.. ఇక్కడ మతోన్మాద భావజాలాన్ని ప్రజలు అంగీకరించే ప్రసక్తేలేదన్నారు. బీజేపీ కుట్రలు, కుతంత్రాలను అడ్డుకుంటామని తమ్మినేని స్పష్టం చేశారు. ఈడీ, సీబీఐతో బెదిరించి ఎమ్మెల్యేల కొనుగోలుకు చేసిన ప్రయత్నాలను ప్రజలు చిత్తు చేశారని గుర్తు చేశారు. కమ్యూనిస్టుల ఐక్యతతోనే టీఆర్ఎస్ విజయం సాధ్యమైందన్నారు. మునుగోడులో టీఆర్ఎస్ గెలవడం వరకే కాకుండా ఇచ్చిన వాగ్ధానాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. వీలైనంత త్వరగా పోడుభూముల సమస్యను పరిష్కరించాలని, ఆక్రమణలో ఉన్న ప్రతిసాగుదారునికి పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. రైతులు, భూనిర్వాసితులు, ఆర్‌టీసీ కార్మికులు, కాంట్రాక్ట్ లెక్చరర్ల సమస్యలను పరిష్కరించాలని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. బీజేపీని ఎదుర్కోవాలంటే రపజా సమస్యలను పరిష్కరించడంతోపాటు కేంద్రం విధానాలను ప్రతిఘటించేందుకు ప్రజా ఉద్యమాలను నిర్మించాలన్నారు. ఈ నెల 12న రామగుండంలో ఎరువుల పరిశ్రమను ప్రారంభించడానికి వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా గవర్నర్లు కేంద్రానికి ఏజెంట్లుగా మారారని విమర్శించారు. కేరళ గవర్నర్ ఆరిఫ్ ఖాన్ మంత్రులను తొలగించాలనడం సరైంది కాదన్నారు. ఇలాంటి విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని, త్వరలోనే రాజ్‌భవన్ ముట్టడిస్తామని తెలిపారు. సీపీఐ, టీఆర్ఎస్‌తోపాటు కలిసివచ్చే ఇతర శక్తులతో కలిసి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా పోరాడుతామని తెలిపారు.



## గుజరాత్ ఎన్నికల్లో ప్రత్యర్థులుగా రవీంద్ర జడేజా భార్య, సోదరి?

**గాంధీనగర్, నవంబరు 7:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య, సోదరి ఒకే స్థానంలో వైరిపక్షాల తరఫున తలపడే అవకాశ మున్నట్లు భావిస్తున్నారు. రవీంద్ర జడేజా భార్య రివబా జడేజా 2019లో బిజెపిలో చేరారు. ఆమె ఈసారి ఎన్నికల్లో జామ్‌నగర్ నార్త్ అసెంబ్లీ స్థానానికి బిజెపి అభ్యర్థిగా నిలబడే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. జడేజా సోదరి నైనా జడేజా కాంగ్రెస్ తరఫున అదే స్థానం నుంచి పోటీ పడనున్నట్లు భావిస్తు న్నారు. ప్రస్తుతం ఆమె కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలిగా ఉన్నారు. ఆమెకు ఈ ఎన్నికల్లో టికెట్ ఇస్తారన్న ప్రచారం జరుగుతోంది. వీరిద్దరికీ వారి పార్టీల తరఫున టికెట్లు ఖరారు అయితే.. పోటీ ఆసక్తికరంగా మారనున్నది. ముఖ్యం గా జడేజా ఎవరికి మద్దతు ఇస్తారన్న దానిపై అంతా ఆసక్తిగా గమనించ నున్నారు. భార్య, సోదరి మధ్య జడేజా ఇరకాటంలో పడక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. 182 స్థానాలున్న గుజరాత్ అసెంబ్లీకి డిసెంబరు 1, 5 తేదీల్లో ఎన్నికలు జరగనున్నాయి. అదే నెల 8న ఫలితాలు వెలువడ్తాయి.

## అగ్రికల్చర్ డేటా మేనేజ్‌మెంట్ పాలసీకి రూపకల్పన

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణలోని వ్యవసాయ రంగంలో సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు గాను అగ్రికల్చర్ డేటా మేనేజ్‌మెంట్ పాలసీని రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. వ్యవసాయం, భూపరిపాలన, నీటిపారుదల, ప్రణాళిక విభాగాలతోపాటు, వ్యవసాయ యూనివర్సిటీ వంటి విభాగాల సమాచారం ఒకే చోట లభించేలా ఈ పాలసీ విధివిధానాలు ఉంటాయి. వివిధ ప్రభుత్వ విభాగాల భాగస్వామ్యంతో రైతులు, భూములు వివరాలు, వాతావరణం, భూసారం, చీడపీడలు తదితర అన్ని అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అందుబాటులోకి తెచ్చేలా అగ్రికల్చర్ డేటా మేనేజ్‌మెంట్ పాలసీ ఉంటుందని అధికారవర్గాలు వెల్లడించాయి.

## కోరమాండల్ ఇమిడాక్లోప్రిడ్ పురుగుమందుపై బ్యాన్

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** మెస్సర్స్ కోరమాండల్ ఇంటర్ నేషనల్ లిమిటెడ్ సంస్థ ఉత్పత్తిచేస్తున్న ఇమిడాక్లోప్రిడ్‌పై బ్యాన్ విధిస్తూ తెలంగాణ వ్యవసాయ శాఖ నిర్ణయం తీసుకుంది. బ్యాచ్ నెంబర్ సి 22052301 కలిగిన ఇమిడాక్లోప్రిడ్ అనే క్రిమిసంహారక పురుగుమందు హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని పరీక్షా కేంద్రంలో నాసిరకంగా తేలిందని సోమవారం వ్యవసాయ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల దీనిపై బ్యాన్ విధించామని, దీన్ని విక్రయించడం, వినియోగించడం, నిల్వ ఉంచడాన్ని నిలిపివేయడమైనదని వివరించారు. ఈ విషయాన్ని రైతులు గమనించాల్సిందిగా వ్యవసాయ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## 14 మంది అడిషనల్ కలెక్టర్లు బదలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 7 :** రాష్ట్రంలో పలువురు ఐఏఎస్ అధికారులు బదలీ అయ్యారు. ఈ మేరకు 14 మంది అడిషనల్ కలెక్టర్లను వివిధ జిల్లాలకు బదలీ చేస్తూ ప్రభుత్వం సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. అపూర్వ్ చౌహాన్ జోగులాంబ గద్వాల్‌కు అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)గా నియమితులయ్యారు. వరంగల్‌కు అదనపు కలెక్టర్‌గా అశ్వినీతానాజీ బదలీ అయ్యారు. అక్కడ ఉన్న హరిసింగ్‌కు పోస్టింగ్ ఇవ్వలేదు. ఆయనను సంబంధిత శాఖలో రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశించారు. మంచిర్యాల అదనపుకలెక్టర్‌గా బి.రాహుల్ నియమితులయ్యారు. నారాయణపేట్ అదనపు కలెక్టర్‌గా మయానక్ మిట్టల్ బదలీ అయ్యారు అక్కడ ఉన్న కందూరి చంద్రారెడ్డికి పోస్టింగ్ ఇవ్వలేదు. జగిత్యాల అదనపు కలెక్టర్‌గా మందా మకరందు నియమితులయ్యారు. అక్కడ ఉన్న జల్ద అరుణశ్రీకి పోస్టింగ్ ఇవ్వలేదు. జనగామ్ అదనపు కలెక్టర్‌గా ప్రఫుల్ దేశాయ్ నియమితులయ్యారు. అక్కడ ఉన్న అబ్దుల్ హమీద్‌కు పోస్టింగ్ ఇవ్వలేదు. మేడ్చల్ మల్కాజగిరి అదనపుకలెక్టర్‌గా అభిషేక్ అగస్త్య నియమితులయ్యారు. అక్కడ ఉన్న డి.జాన్ సామసన్‌కు పోస్టింగ్ ఇవ్వలేదు. నల్లగొండ అదనపు కలెక్టర్ కుషుబూ గుప్తా నియమితులయ్యారు. అక్కడ ఉన్న రాహుల్‌శర్మను వికారాబాద్ అదనపు కలెక్టర్‌గా బదలీ అయ్యారు.

## మొయినాబాద్ ఫాంహౌజ్ ఘటన

# బిజెపి పిటిషన్‌పై నేడు తీర్పు వెల్లడించనున్న హైకోర్టు

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన మొయి నాబాద్ ఫాంహౌజ్ ఘటనపై బిజెపి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో సోమవారం సుదీర్ఘంగా విచారణ సాగింది. టిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలను కొనుగోలు చేసేందుకు రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్ అనే ముగ్గురు వ్యక్తులు కుట్ర పన్నగా దీనిపై తాండూరు ఎంఎల్‌ఎ పైలట్ రోహిత్ రెడ్డి పోలీసులకు సమాచారం ఇవ్వడం తెలిసిందే. దీంతో సైబరాబాద్ పోలీసులు రంగంలో దిగి ఈ ముగ్గు రిని అరెస్టు చేసి జైలుకు తరలించడం విదితమే. దీని తరువాత సిఎం కెసిఆర్ సహా టిఆర్‌ఎస్ నేతలు ఈ గోల్‌మాల్ బాగోతానికి బిజెపి అగ్ర నేతలు కారణమని విమర్శించడంతో రాష్ట్రంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. తమపై టిఆర్‌ఎస్ నేతలు ఆరోపణలు, విమర్శలు గుప్పించడంతో బిజెపి ఎదురు దాడికి దిగింది.

అయితే ఈ కేసు అంతా బోగస్‌గా బిజెపి నేతలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణ సిబిఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారించాలని బిజెపి నేతలు త మ పిటిషన్‌లో కోరారు. ఇదే అంశంపై సోమవారం నాడు హైకోర్టులో వాడివేడిగా వాదనలు జరిగాయి. దీనిపై తెలంగాణ సర్కారు తరఫున అదనపు అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ ఈ కేసుపై బిజెపి నేతలు అనవసరంగా ఆవేశానికి లోనవుతున్నారని కోర్టుకు వివరించారు.

ఎంఎల్‌ఎల కోనుగోలు కేసు విచారణలో బిజెపి నేతలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయాల్సిన అవసరం లేదని ఆయన వాదించారు. ఈ కేసుతో బిజెపి నేతలకు ఎలాంటి సంబంధం లేదని ఆయన తెలిపారు. ఇలాంటి అంశాలపై గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన పలు తీర్పులను ఆయన హైకోర్టు ముందు ప్రస్తావించారు. ఒక్కో ఎంఎల్‌ఎకు 100 కోట్ల రూపాయలు ఇస్తామని ముగ్గురు నిం దితులు చెప్పారని, బిజెపిలో చేరకుంటే ఈడీ, సిబిఐల చేత దాడులు చేయించి, ఇబ్బందుల పాలు చేస్తామని బెదిరించారని, దీనికి సంబంధించిన అన్ని సాక్షాలు వు న్నాయని ఆయన కోర్టుకు వివరించారు. ఈ క్రమంలోనే బిజెపి నేతలు ఈ కేసును సిబిఐ చేత విచారణ చేయించాలని కోరుకుంటున్నారని ఆయన తెలిపారు.

ఈ కేసు విచారణ ఇప్పటికే సైబరాబాద్ పోలీసులు చేబట్టారని, ఇది ఇంకా ప్రారంభ దశలోనే వుందని, ఈ దశలో సిబిఐకి ఇవ్వడం సరికాదని ఆయన కోర్టుకు తెలిపారు. మరోవైపు బిజెపి తరఫున కర్నాటక మాజీ అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపించారు.

ఈ కేసు అంతా బోగస్‌గా ఆయన అభివర్ణించారు. టిఆర్‌ఎస్ నేతలు పక్కా వ్యూహంతో దీనిని అమలు చేశారని, ఇందులో పోలీసుల పాత్ర అనుమానాస్పదంగా వుందని, ఈ క్రమంలో సిబిఐ విచారణ వల్ల పూర్తి నిజాలు వెలుగులోకి వస్తాయని ఆయన తె లిపారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు దీనిపై మంగళవారం తీర్పును ఇవ్వను న్నట్లు పేర్కొంటూ సోమవారం నాటి విచారణను ముగించింది.

# నెమ్మదిగా యాసంగి సాగు

- ఇప్పటి వరకూ 2 శాతం నాట్లు
- 14 జిల్లాల్లో ప్రారంభం కాని సీజను

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త :** తెలంగాణలో ప్రస్తుత యాసంగి సీజనులో పంటల సాగు నెమ్మదించింది. రాష్ట్రంలోని 15 జిల్లాల్లో అసలు యాసంగి పంటల సాగే ప్రారంభం కాలేదు. మంచిర్యాల, ఆదిలాబాద్, పెద్దపల్లి, మెదక్, వరంగల్ రూరల్, భూపాలపల్లి, ఖమ్మం, రంగారెడ్డి, మల్కాజిగిరి నల్లగొండ, సూర్యాపేట్, భువనగిరి తదితర జిల్లాల్లో ఇంత వరకూ యాసంగి నాట్లు మొదలు కాలేదు. తెలంగాణ వ్యాప్తంగా యాసంగి సాగు సాధారణ విస్తీర్ణం 47,85,513 ఎకరాలు కాగా, దాదాపు 60 లక్షల ఎకరాల వరకూ పంటలను పండించే అవకాశం ఉన్నట్లు వ్యవసాయ శాఖ అంచనా వేసింది. వరిపై ఆంక్షలు లేకపోవడం, ఇతర పంటలకు భారీగా డిమాండ్ ఉండటం, రిజర్వాయర్లలో నీటి మట్టాలు పూర్తి స్థాయిలో ఉండటంతో యాసంగి సాగు విస్తీర్ణం మరో 15 లక్షల ఎకరాల వరకూ పెరుగుతుందని లెక్క వేస్తోంది.

సాధారణ విస్తీర్ణంలో ఇప్పటి వరకూ 2 శాతం మే 96 వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. గత ఏడాది ఇదే సమయానికి 2,90,438 ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. అయితే ఈ ఏడాది అందులో ఒక వంతు మాత్రమే సాగు కావడం గమనార్హం. శెనగలు గత ఏడాది ఇదే సమయానికి 60,400 ఎకరాల్లో సాగు కాగా, ఈ సారి అది ఇంత వరకూ 15,640 ఎకరాల్లోనే వేశారు. ప్రస్తుతం సాగైన 96 వేల ఎకరాల్లో అత్యధికంగా వేరుశెనగ 56,125 ఎకరాల్లో వేశారు. వరి నాట్లు 4,807 ఎకరాల్లోను, జొన్న 1,834 ఎకరాలు, మొక్కజొన్న 7,210 ఎకరాలు, మినుములు 6,876 ఎకరాలు, సన్‌ఫ్లవర్ వెయ్యి ఎకరాల్లోనూ సాగు చేశారు. అదేవిధంగా రాష్ట్రంలోనే అత్యధికంగా వనపర్తి జిల్లాలో 15.96 శాతం చొప్పున 23,277 ఎకరాల్లో యాసంగి పంట సాగైంది.

వికారబాద్ జిల్లాలో ఇంతవరకూ 13.70 శాతం మేర 9,446 ఎకరాల్లోను, నాగర్‌కర్నూల్‌లో 22,382 ఎకరాల్లోను వివిధ పంటలు సాగు చేశారు. కాగా యాసంగి సాగు నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు 10.21 లక్షల టన్నుల ఎరువులను కేటాయించింది. ఇందులో యూరియా 7.89 లక్షల టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 5.76 లక్షల టన్నులు, డై అమ్మోనియం ఫాస్ఫేట్ (డీఏపీ) 1.25 లక్షల టన్నులు, పొటాష్ 1.02 లక్షల టన్నులు, సూపర్ ఫాస్ఫేట్ 0.29 లక్షల టన్నులు ఉన్నాయి. గత యాసంగి సీజనులో యూరియా 8.50 లక్షల టన్నులు కేటాయించగా, ఈ సారి దాని కంటే 61 వేల టన్నులు తగ్గించి 7.89 లక్షల టన్నులకే పరిమితం చేసింది. ఇంకా అవసరం ఉన్నట్లయితే వానాకాలంలో మిగిలిన నిల్వలు వినియోగించుకోవాలని సూచించింది.

## డెయిరీ డెవలప్‌మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్‌గా సోమా భరత్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 7 :** తెలంగాణ స్టేట్ డెయిరీ డెవలప్‌మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా సోమా భరత్‌కుమార్ నియామకమయ్యారు. భరత్‌ను సిఎం కెసిఆర్ నియమించగా, ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన రెండేళ్లపాటు పదవిలో కొనసాగనున్నారు.

భరత్ నియామక ఉత్తర్వును సిఎం కెసిఆర్ చేతులమీదుగా సోమవారం ప్రగతిభవన్‌లో అందుకున్నారు. డెయిరీ డెవల ప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్‌గా నియమించినందుకు సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా, సోమా భరత్‌కుమార్ ప్రస్తుతం టిఆర్‌ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఆయన స్వస్థలం సూర్యాపేట జిల్లా వర్ధమానుకోట. వైశ్య సామాజిక వర్గానికి చెందిన సోమా భరత్‌కుమార్ వృత్తిరీత్యా అడ్వకేట్, సీనియర్ అడ్వకేట్‌గా సేవలందిస్తూనే.. ప్రజాస్వామిక స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములయ్యారు. తెలంగాణ ఉద్యమకాలం నుంచి నేటి వరకు టిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ అప్పగించిన బాధ్యతలను నిర్వహించడంతోపాటు పార్టీ వ్యవహారాల్లోనూ కీలక సేవలందించారు.

ఆయన సేవలను గుర్తించిన సిఎం కెసిఆర్ డెయిరీ డెవలప్‌మెంట్ చైర్మన్‌గా నియమించారు. ఆయన నియామకంపై తెలంగాణ వాదులు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# ఎవరూ అడ్డుకోలేరు

≫ టీవీలో రావు, పార్టీ కార్యకర్తల పనితీరును నేను స్వయంగా చూశాను. మీ అద్భుత పనితీరుకు నా ధన్యవాదాలు' అని ప్రకటించారు.

గతంలోనూ తెలంగాణకు రావడం, సమావేశాలకు హాజరవడం, తిరిగి వెళ్లిపోవడం ఇలా జరిగేది కానీ, ఈసారి నేను,కాంగ్రెస్ పార్టీ నేతలు,కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొని ప్రజలతో కలిసి ప్రయాణం చేశాం, ఎన్నో వర్గాల ప్రజలను కలిశాం. నేను నడుస్తుంటే ఎన్నో విషయాలు గమనించాను. ఈ రాష్ట్ర ప్రజలుకంటున్న కలలను టిఆర్‌ఎస్ ప్రభుత్వం కాలరేస్తోంది. ఆదివాసీలు,గిరిజనుల కోసం యుపిఏ ప్రభుత్వం ఎంతో చేసింది. కానీ, ఈ ప్రభుత్వం అంతా లాగేసుకుంటోంది. ఒక మాట స్పష్టంగా చెప్పగలను. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వస్తేనే ఎవరి భూములు వారికి దక్కుతాయి. అది జరగకుండా ఏ శక్తి అడ్డుకోలేదు. యాత్రలో భాగంగా రైతులతో మాట్లాడాను. సంతోషంగా ఉన్నానని ఒక్క రైతు కూడా నాతో చెప్పలేదు. తెలంగాణలో కలిసిన రైతుల్లో ఒక్కరికి కూడా వ్యవసాయం లాభసాటిగా లేదు. హింస,ద్వేషం,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా నేను భారత్ జోడో యాత్రను ప్రారంభించాను. లక్షల మంది ప్రజలు యాత్రను కొనసాగించేందుకు కావాల్సిన శక్తి ఇచ్చారు. ఈ యాత్రలో భాగంగా నేను ఎంతో నేర్చుకున్నాను. తెలంగాణలో చేసిన పాదయాత్రను నేను ఎప్పుడూ మర్చిపోను' అని రాహుల్‌గాంధీ అన్నారు.

అంతకు ముందు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాలకు టిఆర్‌ఎస్, బిజెపి అన్యాయం చేశాయన్నారు. జెండాలు ఎవరు కట్టారు? రాజ్యం ఎవరు ఏలుతున్నారు? జాతిని,దేశాన్ని అంతమొందించేందుకు ప్రధాని మోడీ కుట్ర చేస్తున్నారు. పదేపదే గాంధీ కుటుంబంపై దాడులు చేస్తున్నారు. దేశం కోసం త్యాగాలు చేసిన కుటుంబం... అవినీతికి పాల్పడుతుందా? సోనియాగాంధీ,రాహుల్ గాంధీ దేశానికి ఆదర్శంగా జీవనం సాగిస్తున్నారు. రాష్ట్ర ప్రజలు దేవుడి ముందు కూడా చెప్పుకోలేని సమస్యలు భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీకి చెప్పుకున్నారు. మోడీ,కెసిఆర్ ... గాలిలో తిరుగుతూ గాలి మాటలు చెప్తున్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే దేశంలో సమస్యలు తగ్గుతాయి' అని రేవంత్ అన్నారు. సభ అనంతరం తెలంగాణను వీడిన రాహుల్‌గాంధీ పాదయాత్ర మహారాష్ట్రలో అడుగు పెట్టింది.

గిఫ్ట్ లేదా సీతక్కా అని అడగడమే ఆలస్యం... రాహుల్‌కు రూ.20 వేల ఖరీదు చేసే షూ ఇచ్చిన ఎమ్మెల్యే

భారత్ జోడో యాత్ర పేరిట దేశ వ్యాప్త పాదయాత్రకు శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ సోమవారం తెలంగాణకు వీడ్కోలు చెబుతూ మహారాష్ట్రలో అడుగుపెట్టారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ,ములుగు ఎమ్మెల్యే సీతక్క మధ్య జరిగిన ఓ సంభాషణ,తెలంగాణకు వచ్చిన రాహుల్ గాంధీకి సీతక్క ఇచ్చిన బహుమతి ఆసక్తికరంగా మారింది. సంగారెడ్డిలో సీతక్కతో కలిసి రాహుల్ గిరిజన నృత్యం చేశారు. ఈ సందర్భంగా మీ రాష్ట్రానికి వచ్చిన ఈ సోదరుడికి గిఫ్ట్ లేదా సీతక్కా అని రాహుల్ అడిగారట. ఈ మాట విన్నంతనే 'మీరు అడగడమే మహా భాగ్యం' అన్నట్టుగా వ్యవహరించిన సీతక్క... రాహుల్ సెక్యూరిటీ సిబ్బంది వద్దకెళ్లి రాహుల్ షూ సైజు, ఆయన వాడే షూ కంపెనీ బ్రాండ్ గురించి తెలుసుకుని ఆ మరునాటికే రాహుల్‌కు షూ బహూకరించారట. తెలంగాణలోనే కాకుండా తమిళనాడులో జరిగిన రాహుల్‌గాంధీ పాదయాత్రకు కూడా సీతక్క హాజరైన సంగతి తెలిసిందే. ఈ షూ చూసి ముచ్చటపడ్డ రాహుల్... తన సోదరి తనకు గిఫ్ట్ ఇచ్చిందని పొంగిపోయాడట, ఇదే విషయాన్ని పార్టీ సీనియర్ నేత కేసీ వెణుగోపాల్‌కు చెప్పుకుని మరీ ఆయన సంబరపడిపోయారట, రాహుల్‌గాంధీకి షూ బహూకరించేందుకు సీతక్క దాదాపుగా రూ.20వేలు ఖర్చు చేసినట్లుగా పార్టీ శ్రేణులు చెప్పుకుంటున్నాయి.

## ప్రత్యేక రైలు సర్వీసులు నెలాఖరు వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, నవంబరు 7 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాల మధ్య తిరుగుతున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నెల ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. మచిలీపట్నం-కర్నూలుల మధ్య తిరిగే నెంబర్ 07067 ప్రత్యేక ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 29వరకు పొడిగించారు. ఈ రైలు ప్రతిశని, మంగళ, గురు వారల్లో మచిలీ పట్నం నుంచి బయల్దేరుతుంది. తిరుగుప్రయాణంలో ప్రతి ఆది, బుధ, శుక్రవారాల్లో కర్నూలు నుంచి మచిలీపట్నంకు వెళ్లే నెంబర్ 07068ప్రత్యేక ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 30 వరకు మచిలీపట్నం నుంచి తిరుపతికు ప్రతి ఆది,సోమ, బుధ, శుక్రవారాల్లో వారానికి 4 మార్లు తిరిగే (బయల్దేరే) నెంబర్ 07095 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 14 వరకు, తిరుపతి నుంచి మచిలీపట్నంకు ప్రతి సోమ, మంగళ, గురు, శనివారాల్లో బయల్దేరే నెంబర్ 07096 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 15 వరకు పొడిగించారు.


విశాఖ పట్నం నుంచి బెంగుళూరు కంటోన్‌మెంట్‌కు ప్రతి ఆదివారం బయలు దేరే నెంబర్ 08543 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 27 వరకు, బెంగుళూరు కంటోన్‌మెర్ నుంచి విశాఖ పట్నంకు ప్రతి సోమవారం బయల్దేరే నెంబర్ 08544 ప్రత్యేక వీక్లీ ఎక్సప్రెస్ ఈ నెల 28 వరకు, ప్రతి శనివారం భువనేశ్వర్ నుంచి తిరుపతి బయల్దేరే నెంబర్ 02809 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 26 వరకు, ప్రతి ఆదివారం తిరుపతి నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 02810 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 27 వరకు, బుధ వారం విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ బయల్దేరే నెంబర్ 08579 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 30 వరకు, ప్రతి గురువారం సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నంకు బయల్దేరే నెంబర్ 08580 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ డిసెంబర్ 01 వరకు, ప్రతి మంగళవారం విశాఖపట్నం నుంచి మహబూబ్ నగర్‌కు బయల్దేరే నెంబర్ 08585 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 29 వరకు, ప్రతి బుధవారం మహబూబ్‌నగర్ నుంచి విశాఖపట్నం బయల్దేరే నెంబర్ 08586 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 30 వరకు, ప్రతి సోమవారం విశాఖపట్నం నుంచి తిరుపతికు బయల్దేరే నెంబర్ 08583 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 28 వరకు, ప్రతి మంగళవారం తిరుపతి నుంచి విశాఖపట్నంకు బయల్దేరే నెంబర్ 08584 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 29 వరకు నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు పేర్కొన్నారు.

# తిరుమలేశుడు అందరిదేవుడు!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది భక్తుల ఇలవేల్పుగా ఖ్యాతిచెందాడు. శేషాచలంకొండల్లోని తిరుమలక్షేత్రంపై శ్రీవేంక టేశ్వరుడు సాలగ్రామశిల ద్వారా స్వయంభువుగా వెలిశాడని పురాణాల్లో పేర్కొనబడింది. ప్రపంచ నలుమూలల ఉన్న కోట్లాదిమంది హిందూ భక్తులు తమ ఇష్టమొచ్చిన రీతిలో కులదైవాన్ని శ్రీనివా సుడని, సప్తగిరీశుడని, ఏడుకొండలవాడ, పెరు మాళ్అని, బాలాజీఅని,తిరుమలప్ప, తిరుమలేశ అని కొలుస్తూ పిలుచుకొంటుంటారు. ఈ స్వామికి నిత్యం ఎన్నో రకాల సేవలు, కైంకర్యాలు తిరుమల ఆలయంలో జరుగుతుంటాయి. ఆ దేవదేవుడు కొలువైన ఆనందనిలయం అందరినీ సమ్మోహన పరిచే అతిలోకసౌందర్యమూర్తి.ఇంతటి సుకుమా రమైన దేవుడు "నేను వైకుంఠాన్నయినా విడిచి ఉంటాను గానీ, నా భక్తులను విడిచి ఒక్కక్షణమైనా వుండలేనంటూ" శ్రీవైకుంఠం నుండి దిగివచ్చిభూ లోకంలో వేంకటాచలంలో శిలామూర్తిగా వక్షస్థల శ్రీమహాలక్ష్మితో స్వయంవ్యక్తరూపంలో ఆవిర్భ వించాడు. ఆ వక్షస్థల లక్ష్మీవల్లే "శ్రీ"నివాసు డయ్యా డు.శిరస్సున కిరీటంతో,యజ్ఞోపవీతంతో, నడుమున నందకఖడ్గంతో పై కుడి ఎడమరెండు చేతుల్లో శంఖుచక్రాలను ధరించి కింది కుడిచేతిని వరదముద్రలో, ఉంచి తన పాదద్వయాన్ని శరణు వేడమన్నట్లుగా చూపిస్తున్నాడు. అలాగే క్రింద ఎడమచేతిని నడుముపై వుంచి కటి హస్తంతో మోకాళ్లను చూపుతున్నాడు. విచిత్రమైన ఈ భంగిమలో తానునిలిచిఉన్న ఈ చోటే సాక్షాత్తు శ్రీవైకుంఠంగా విరాజిల్లుతోంది. రోజువారీగా 90వేల మంది వరకు భక్తులు శ్రీనివాసుడిని దర్శించుకుని తమ కష్టాలు మొరపెడుతున్నారు. ప్రపంచంలో ఉన్న భక్తులు రోజూ తమ ఇష్టదైవం చెంతకు వచ్చి దర్శించుకునే అవకాశం లేదుకావున ఆయా ప్రాం తాల్లోనే వెంకన్నను భక్తులకు చేరువ చేస్తు న్నారు.ఇందుకు దేశం లోని కన్యాకుమారి నుం చి కాశ్మీర్ వరకు ప్రతి చోటా వెంకన్న ఆలయా లను తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మిస్తోంది.

## 2023లో మరికొన్ని ప్రాంతాల్లో శ్రీవారి ఆలయాల కుంభాభిషేకాలు

**2023లో మరో ఐదుచోట్ల ఆలయాల కుంభా భిషేకాలు:** ప్రసిద్ధ హిందూ దేవాలయం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాలను ఒక్కతిరుమలకే పరిమితంచేయకుండా దేశవ్యాప్తంగా ఉన్న ప్రతి రాష్ట్రంలోనూ ఆయా ప్రాంత భక్తులకు చేరువచే యాలనే తలంపుతో నిర్మాణాలు చేపడుతోంది. ఇప్పటికే తెలుగురాష్ట్రాల్లో అన్ని ప్రధాన నగరాల్లో టిటిడి ఆలయాలు ఉన్నాయి.




సమావేశంలలో ప్రసంగిస్తున్న ఎంసిపిఐ(యు) నేతలు

## బిజెపి ఫాసిజం, మతోన్మాదంపై ప్రజాపోరాటాలు నిర్మించాలి

ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సమావేశం

**హైదరాబాద్ (చిక్కడపల్లి), నవంబరు 7, ప్రభాతవార్త:** దేశంలో బిజెపి ఫాసిజం, మతోన్మాదంపై ప్రజాపోరాటాలు నిర్మించాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొ న్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలోని ఓంకార్‌భవన్‌లోని బిఎన్.హాల్‌లో 'పెరుగు తున్న బిజెపి, మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా వామపక్ష కమ్యూనిస్ట్ శక్తుల కర్తవ్యం' అనే అంశంపై ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు కుంభం సుకన్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాద గోని రవవి, కేంద్ర కమిటటీ సభ్యుడు గుర్రం విజయ్‌కుమార్, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యుడు చలపతిరావు, సిపిఐ(ఎంఎల్) రెడ్‌స్టార్ రాష్ట్ర కార్యదర్శి సైదయ్య, ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు వనం సుధాకర్, వి.తుకారాం నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు తాండ్ర కళావతి, పల్లె మురళీ, ఇ.కిష్టయ్య, ఈ.దశరథ్‌నాయక్, కర్ర దాన్య, బి.యాదగిరి, దుర్గా ప్రసాద్, దేవనూరి లక్ష్మి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు. బిజెపి దాని విధనాలను బలపరిచే ప్రాంతీయ పార్టీలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఐక్య ఉద్యమాలు చేపట్టాలని, ఎంసిపిఐ(యు) నిరంతర కృషి చేస్తుందన్నారు.

# ఆదాయం పెంపుపై దృష్టి సారించిన సర్కారు

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త :** అప్పులపైనే నెట్టుకొస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పెరుగుతున్న వ్యయాన్ని నియంత్రించడంతోపాటు, ఆదాయాన్ని పెంచుకోవాలని నిర్ణయించింది. ప్రధానంగా పలు పథకాలు తప్పనిసరి అమలు, ఉద్యోగుల జీత భత్యాలు వంటి ఖర్చులు పెరుగుతున్నందున ప్రత్యమ్నాయ మార్గాల్లో ఆదాయాన్ని పెంచుకోవడంపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో పన్ను వసూళ్ల లక్ష్యాన్ని పెంపొందించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆర్థిక శాఖ అధికారులు భావిస్తున్నారు. ప్రజలపై ఎక్కువ భారం పడకుండా అదనపు నిధులను సమీకరించే మార్గాలను అనుసరించేందుకు చర్యలు చేపట్టనున్నారు.

ఇదే సమయంలో పన్నేతర ఆదాయంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టేందుకు ఆర్థిక శాఖ ఇప్పటికే సంబంధిత అధికారులకు సూచించింది. రాష్ట్రంలో ఇసుకు అమ్మకాలు, రాజీవ్ స్వగృహ ఇండ్లు, నిరుపయోగ భూముల అమ్మకాలు, మైనింగ్ రాయల్టీ పెంపు, పన్ను లీకేజీలను అరికట్టడం వంటి అంశాలపై ఫోకస్ పెట్టాలని ఆదేశాలు కూడా వెళ్లాయి. ఈ ఏడాది భూముల విలువను సవరించినా, చాలా ప్రాంతాల్లో అంచనాల కంటే తక్కువ పెరిగిందని, అటువంటి ప్రాంతాల్లో మరోసారి భూముల విలువను పెంచాలనే నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. మరోపక్క నిధుల వినియోగంపై కఠినమైన ఆంక్షలు విధించింది. అత్యవసర, ప్రధానమైన పథకాలు, కార్యక్రమాలకే నిధులను ఖర్చు చేయాలని, కేంద్రం ఇచ్చే నిధుల్లో కోత, రాష్ట్రంలో పెరుగుతున్న వ్యయం, అందుకు అనుగుణంగా ఆదాయం రాకపోవడంతో తెలంగాణ ఖజానా పరిస్థితి క్లిష్టంగా తయారైంది. దీంతో ప్రధానంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలకు సంబంధించి ముఖ్యమైన వాటికే నిధులను విడుదల చేయాలని అధికారులకు సమాచారం అందింది. కేంద్ర వ్యవహార శైలి కారణంగా ఎఫ్ఆర్‌బిఎంలో కోత, గ్రాంట్ ఇన్‌ఎయిడ్ అంచనాల్లో కోత వంటి వాటితో 2022-23 ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్‌లో ఏకంగా 45 వేల కోట్ల రూపాయల మేర లోటు ఏర్పడనుందని అంచనా. గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద కేంద్ర సాయం అంచనాల్లో 20 నుండి 30 వేల కోట్ల రూపాయల మేర లోటు ఏర్పడుతుందని ఆర్థిక శాఖ అధికారవర్గాలు లెక్కకడుతున్నాయి. ఈ నేపథ్యంలో అప్పులతోనే నెమ్మదిగా నెట్టుకొస్తోంది. ఇప్పటికే బడ్జెట్‌లో చూపే అప్పులు రూ.3.36 లక్షల కోట్లు ఉండగా, వీటికి సంబంధం లేకుండా చేసిన అప్పులు మరో రూ.1.40 లక్షల కోట్లు ఉన్నాయి. ప్రస్తుత 2022-23 వార్షిక అంచనా బడ్జెట్‌లో రూ.53 వేల కోట్ల అప్పులు చేసేందుకు నిర్ణయించినా కేంద్రం రూ.8,814 కోట్లు కోత పెట్టింది. దీంతో రూ.44,186 కోట్లు మాత్రమే అప్పులు చేసేందుకు అవకాశం ఉంది. ఇందులో భాగంగా డిసెంబరు నెలాఖరుకు రూ.28,578 కోట్లకు చేరుకోనున్నాయి. అక్టోబరు నుండి డిసెంబరు వరకూ మూడో క్వార్టర్‌కు సంబంధించి రూ.8,578 కోట్ల అప్పు సేకరించనుంది. ఆ మేరకు రిజర్వ్ బ్యాంక్‌కు ఇండింటెట్ కూడా పెట్టింది. అందులోనూ ఎక్కువ వడ్డీకి రుణాలు చేయాల్సి వస్తోంది. మరోపక్క పాత అప్పుల కిస్తీలు, వాటి వడ్డీలకు నెల నెలా చెల్లింపులు పెరుగుతున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో వడ్డీలకే దాదాపు రూ.19 వేల కోట్లు కట్టాల్సి వస్తోంది. ఇందుకు గాను ప్రతీ నెలా సగటున రూ.1,583 కోట్లను బడ్జెట్ నుండి చెల్లిస్తోంది. ఈ విధంగా ఈ ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు నెలాఖరుకు రూ.9,500 కోట్లు కట్టింది. ఇవి కాకుండా పాత అప్పుల వాయిదాలకు కనీసం నెలకు రూ.2 నుండి 3 వేల కోట్ల వరకూ కడుతోంది. ఈ నేపథ్యంలో ప్రతీ నెలా దాదాపు 4 వేల కోట్ల రూపాయలకు పైగా కిస్తీలు, వాటికి వడ్డీలకే పోతుండటంతో తప్పనిసరి పరిస్థితుల్లో అప్పులు చేయాల్సి వస్తోందని ఆర్థిక శాఖ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. దీనికి తగినట్లుగా కొత్తగా పింఛన్ల మంజూరు, దళితబంధు పథకం రెండో విడత అమలు, అలాగే తాజాగా ప్రకటించిన గిరిజన బంధు, వ్యవసాయ రుణాల మాఫీకి నిధులు సమకూర్చడం, కొత్త పోస్టుల భర్తీ నేపథ్యంలో ఉద్యోగుల జీతభత్యాలు పెరగం వాటికి తప్పనిసరిగా నిధులు అవసరమైన నేపథ్యంలో ఇతర వాటికి నిధుల ఖర్చు విషయంలో ఆంక్షలు విధిస్తూనే అదే సమయంలో నిధుల సమీకరణ, ప్రత్యమ్నాయ ఆదాయ మార్గాలను పెంచే దిశగా చర్యలు చేపట్టినట్లు ఆర్థిక శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

### పన్నేతర రెవెన్యూపై ఆశ
### పన్ను వసూళ్లకు లక్ష్యాలు పెంపు!
### వ్యయాన్ని నియంత్రించేందుకు చర్యలు

# మా కుటుంబానికి ఇదో స్పెషల్ సినిమా ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్

అల్లు శిరీష్, అనూఇమ్మాన్యుయేల్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం ఊర్వశివో రాక్షసివో.. ఈచిత్రానికి విజేత సినిమా ఫేమ్ రాకేష్ శశి దర్శకత్వం వహించారు.. మెగా నిర్మాత అలు అరవింద్ సమర్పణలో జీఏ 2 పిక్చర్స్ బ్యానర్‌పై ధీరజ్ మొగిలినేని ఈచిత్రాన్ని నిర్మించారు.. ఈచిత్రం నవంబర్ 4న విడుదలై మంచి విజయం అందుకుంది..అందులోభాగంగా సినిమా సక్సెస్‌మీట్‌ను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హాజరయ్యారు.అనంతరం అల్లు అర్జున్‌మాట్లాడారు.. ఈ



సినిమాను హిట్ చేసిన ప్రేక్షక దేవుళ్లకు థాంక్స్ అన్నారు. మా కుటుంబానికి ఇదో స్పెషల్ సినిమా అన్నారు. దీని తర్వాత ఎన్ని సినిమాలు వచ్చినా.. ఈసినిమా మా కుటుంబానికి ఒక స్వీట్‌మెమొరీ అన్నారు.. మాకు హిట్ ఇచ్చిన రాకేష్ శశికి థాంక్స్ అన్నారు.. ఈసినిమా రివ్యూస్‌లో కూడ శిరీష్ నటన గురించి చూస్తుంటే ఆనందం అన్పించిందన్నారు. పుష్ప1 తగ్గేదేలే అంటే.. పుష్ప2 అసలు తగ్గేదేలే అనేట్టుగా ఉండబోతోందని అన్నారు. నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ, పాన్‌స్టార్‌గా ఎదిగిన బనీ, ఇపుడిప్పుడే ఎదుగుతున్న శిరీష్ నాకు ఇంతకంటే ఆనందం ఏముంటుందని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు రాకేష్ శశి, నిర్మాత బన్నీవాసు, అనూఇమ్మాన్యుయేల్, అల్లు శిరీష్ తదితరులు మాట్లాడారు.

# 'బుట్టబొమ్మ' టీజర్ విడుదల

వరుస చిత్రాల నిర్మాణంలోనే కాకుండా, వైవిధ్యమైన చిత్రాల నిర్మాణ సంస్థగా టాలీవుడ్‌లో ప్రఖ్యాతిగాంచిన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ , ఫార్చ్యూన్స్ ఫోర్ సినిమాస్‌తో కలిసి నిర్మిస్తున్న మరో చిత్రం బుట్టబొమ్మ.. అవిక సురేంద్రన్, అర్జున్‌దాస్, సూర్య వశిష్టలు నాయిక, నాయికలుగా నిర్మిస్తున్న ఈచిత్రానికి నాగవంశీ ఎస్. సాయిసౌజన్య నిర్మాతలు.. శౌరి చంద్రశేఖర్ రమేష్








దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. కాగా సోమవారం ప్రముఖ దర శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా బుట్టబొమ్మ ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు.. ఆద్యంతం ఆకట్టుకుంటూ ఆసక్తిని రేకెత్తిస్తోంది.. ప్రధాన పాత్రల తీరుతెన్నులు, అనిక సురేంద్రన్, అర్జున్‌దాస్, సూర్య వశిష్టల అభినయం ఆకట్టుకుంటోంది.. ఈసందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, గ్రామీణ నేపథ్యంలో సాగే ప్రేమకథా చిత్రమని తెలిపారు. సహజంగా సాగుతూ ఆకట్టుకుంటుందన్నారు. ప్రేమలోని పలు సున్నితమైన పార్శ్వాలను స్పృశిస్తూ చిత్ర కథ, కథనాలు ఉంటాయనానరు.. విడుదలైన ఈ వీడియోనుచూస్తే ఆయన మాటలు నిజమనిపిస్తున్నాయి.. గణేష్‌కుమార్ రావూరి మాటలు అందిస్తు న్నారు.. నిర్మాణం పనులు పూర్తికావచ్చాయి. విడుదల తేదీకి సంబంధించిన వరాలను త్వరలో ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.

# 'హనుమాన్' టీజర్ రిలీజ్ డేట్

క్రియేటివ్ డైరెక్టర్‌ప్రశాంత్ వర్మ ఫస్ట్‌ఎవర్ ఒరిజినల్ ఇండియన్ సూపర్‌హీరోస్‌చిత్రం హనుమాన్'తో వస్తున్నారు. యంగ్ హీరోగా తేజ సజ్జ టైటిల్ రోల్ పోషిస్తున్నారు. అమృత అయ్యర హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈ క్రేజీ పాన్‌ఇండియా చిత్రాన్నికె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు..



శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు. ఎపుడెపుడా అని ఎదురుచూస్తున్న ఈసినిమా టీజర్ విడుదల తేదీని ప్రకటించారు.. నవంబర్ 16న ఈచిత్రం టీజర్‌ను విడుదల చేస్తున్నామని తెలిపారు.. ఈసందర్భంగా పోస్టర్‌ను విడుదలచేశారు. పోస్టర్‌లో రంగుల చొక్కా, పంచె ధరించి ఒక కొండపై నిల్చుని శంఖం పూరిస్తూ తేజ సజ్జ కన్పించారు.పొడవాటి జుట్టు, గడ్డం, కంప్లీట్ బాడీ ట్రాన్స్ ఫర్మేషన్‌లో తేజ లుక్‌అద్భుతంగా ఉంది.. ఈచిత్రంలో ప్రత్యేక శక్తులు కలిగిన సూపర్ హీరోగా కన్పించనున్నారాయన.. వరలక్ష్మి శరత్‌కుమార్, వినయ్ రాయ్, రాజ్ దీపక్ శెట్టి కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ ఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తోంది..

# క్రైమ్ థ్రిల్లర్ మూవీగా అధర్వ

పెగ్గో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై యంగ్‌హీరో కార్తీక్ రాజు ప్రధానపాత్రలో తెరకెక్కుతున్న కొత్త చిత్రం అధర్వ.. క్రైమ్ థ్రిల్లర్ మూవీగా డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రాబోతోంది.. ఈసినిమాకు మహేష్



రెడ్డి దర్శకత్వం వహించారు.. సుభాష్ నూతలపాటి నిర్మాణ బాధ్యతలు చేపట్టారు... నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో రాబోతున్న ఈచిత్రానికి విజయ, ఝాన్సీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు.. ఓవైపు షూటింగ్ జరుపుకుంటూనే ప్రమోషన్స్‌ను స్టార్ట్‌చేశారు.. ఈసినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచేశారు. తెలుగు, తమిళ, కన్నడ,మలయాళ భాషల్లో ఏకకాలంలో ఎంతో గ్రాండ్‌గా రూపొందుతున్న ఈసినిమాపై హైప్ తీసుకొచ్చారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది చిత్రం..హీరో కార్తీక్‌రాజు పవర్‌ఫుల్ రోల్ చేస్తున్నారు. సిమ్రాన్‌చౌదరి, ఐరా కీలకపాత్రల్లో కన్పించనున్నారు. అరవింద్ కృష్ణ, కబీర్‌సింగ్ దుహాన్, గగన్ విహారి,రామ్ మిట్టకంటి, కిరణ్ మచ్చ , మారి ముత్తు, ఆనంద్ విజయరామరాజు నటిస్తున్నారు. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు.

# చెఫ్ అన్విత రవళి శెట్టి



యంగ్ టాలెంట్ నవీన్ పోలిశెట్టి, అందాల తార అనుష్కశెట్టి హీరో హీరోయిన్లుగా యూవీ క్రియేషన్స్ సంస్థ ఓచిత్రాన్ని నిర్మిస్తోంది.. ఈ సినిమాకు పి.మహేష్ బాబు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో అనుష్క చెఫ్ పాత్రలో నటిస్తున్నారు. ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటోంది.. కాగా సోమవారం అనుష్క శెట్టి పుట్టిన రోజుసందర్భంగా ఆమె ఈచిత్రంలో పోషిస్తున్న అన్విత రవళి శెట్టి క్యారెక్టర్ లుక్ పోస్టర్‌ను యూనిట్ విడుదల చేసింది.. ఈ లుక్‌లో ఆమె కిచెన్‌లో డెలీషియస్ ఫుడ్ ప్రిపేర్ చేస్తున్నట్టు కన్పిస్తోంది. ఈస్పెషల్ పోస్టర్‌లో అనుష్కకు బర్త్‌డే గ్రీటింగ్స్ తెలిపారు.. వచ్చే ఏడాది వెండితెరపైకి ఈచిత్రం రాబోతోంది.. ఈ మూవీపై సినీ ప్రేమికుల్లోమంచి

# స్టార్‌భామ సమంత లేటెస్ట్ లుక్



సౌత్‌స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు.. తన తదుపరి చిత్రం 'యశోద'తో మళ్లీ ప్రేక్షకులకు చేరువకానున్నారు. ఈ శుక్రవారం ప్రపంచ వ్యాప్తగా థియేటర్లలో ఈచిత్రం విడుదల కాబోతోంది.. ఇదిలా ఉండగా దీనికి ముందు ఆమె తన సోషల్ ప్రొఫైల్స్‌ను తీసుకుని ఆసక్తికరమైన విషయా లను ప్రకటించారు..కొద్దిరోజుల క్రితం ఆమె తనకరు మైయోసైటిస్ ఉన్నట్టు తెలిపారు. కాగా ఇవాళ యశోదను ప్రమోట్ చేస్తున్నాను..అంటూ పోస్ట్‌పెట్టారామె..ఈచిత్రంలో సమంతతో పాటు ఉన్ని ముకుందన్, వరలక్ష్మీశరత్ కుమార్,రావురమేష్, మురళీ శర్మ, సంపత్ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీదేవి మూవీస్ పాన్‌ఇండియన్ మూవీగా నిర్మిస్తోంది.. హరి, హరీష్ దర్శకత్వం వహించారు. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. కాగా మరోవైపు సమంత లేటెస్ట్ లుక్ టాక్‌ఆఫ్‌ది టౌన్‌గా మారింది.. తను షేర్ చేసిన ఆ లుక్ ఫొటో వైరల్‌గా మారుతోంది..

# 'భేదియా' మూవీ నుంచి 'చిలిపి వరాలే ఇవ్వు..'



సూపర్‌హిట్ చిత్రాలను డిస్ట్రిబ్యూషన్ చేసిన గీతా ఫిలిం డిస్ట్రిబ్యూషన్ సంస్థ రీసెంట్‌గా కాంతార చిత్రంతో మంచి హిట్ అందుకుంది.. ఇపుడు వరుణ్ ధావన్ నటిస్తున్న భేదియా చిత్రంతో మరో హారర్-కామెడీ యూనివర్స్ సినిమాను తెలుగు ప్రేక్షకులకు అందించటానికి సిద్ధమవుతోంది.. వరుణ్ ధావన్, కృతిసనోన్ నటిస్తు న్న ఈసినిమా నుంచి తుమ్కేశ్వరి అనే మొదటిపాట ఇటీవల విడుదలైంది. ఆ పాటకు మంచి స్పందన వచ్చింది. ఆ పాట విజయ వంతమైన తరుణంలో భేదియా నుంచి ఇపుడు ' చిలిపి వరాలే ఇవ్వు' అనే వీడియో సాంగ్‌ను అధికారి కంగా విడుదల చేశారు.. భేదియా చిత్రానికి సచిన్ జిగర్‌సంగీతం అంది స్తున్నారు..ఈ పాటను కార్తీక్ ఆలపించారు.. ఈ వీడియో సాంగ్ మంచి ఫీల్‌ను క్రియేట్ చేస్తోంది.. ఈచిత్రానికి అమితాబ్ భట్టాచార్య, యనమండ్ర రామకృష్ణ సాహిత్యం అందించారు. 2018లో వచ్చిన స్త్రీ, 2021లో వచ్చిన రూహి తర్వాత దినేష్ విజన్ యొక్క హారర్, కామెడీ యూనివర్స్‌లో వస్తున్న చిత్రమిది.. అమర్ కౌశిక్ దర్శకత్వం వహించారు. హిందీ, తమిళ, తెలుగులో పాన్‌ఇండియాస్థాయిలో నవంబర్ 25న థియేటర్లలోకి ఈచిత్రం రాబోతోంది. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తెలుగులో గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా భేదియా చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నారు.

# ఈ స్పందన హ్యాపీగా ఉంది: సుధీర్

సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న పక్కా మాస్ అండ్‌యాక్షన్ ఎంటర్‌టైనర్ గాలోడు.. గౌహ్నా సిప్పి హీరోయిన్‌గా నటించింది, రాజశేఖర్‌రెడ్డి పులిచర్ల దర్శకత్వం వహించారు.. ప్రకృతి సమర్పణలో సంస్కృతి ఫిలింస్ ఈచిత్రాన్ని నిర్మింస్తోంది తాజాగా విడుదలైన ఈచిత్రం ట్రైలర్ మంచి హిట్‌టాక్ అందుకుంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. హీరో సుధీర్



మాట్లాడుతూ, గాలోడు ట్రైలర్‌కుమంచి స్పందన వస్తోందన్నారు.. కోవిడ్ టైంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని సినిమాపూర్తిచేసి రిలీజ్‌కు రెడీగా ఉన్నామని తెలిపారు. తనకు అవకాశం ఇచ్చిన దర్శకుడికి థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు రాజశేఖర్ పులిచర్ల, హీరోయిన్ గౌహ్నా సిప్పి తిదతరులుమాట్లాడారు. ఈచిత్రం నవంబర్ 18న గ్రాండ్‌గా రిలీజ్ చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# 'మాటల మాంత్రికుడు'కి బర్త్‌డే విషెస్

ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ సోమవారం తన పుట్టినరోజు జరుపుకున్నారు. కాగా సూపర్‌స్టార్ మహేష్ బాబు తాజాగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఎస్ఎస్ఎంబి 28 మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే. హారిక, హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై సూర్యదేవర రాధాకృష్ణ ఎంతో భారీస్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.





ఈచిత్రంలో పూజాహెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇదిలా ఉంటే మహేష్, త్రివిక్రమ్ మంచి స్నేహితులు. త్రివిక్రమ్ పుట్టినరోజు సందర ్భంగా సూపర్‌స్టార్ మహేష్ బాబు ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. 'నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న త్రివిక్రమ్ గారికి ప్రత్యేక శుభాకాంక్షలు.. మీరు ఎల్లపుడూ ఆనందం, ఆరోగ్యంతో వర్ధిల్లాలి ..' అంటూ స్పెషల్‌గా తన సోషల్ మీడియా అకౌంట్స్ ద్వారా పోస్ట్‌చేశారు. మహేష్ పెట్టిన పోస్ట్ ఇపుడు వైరల్ అవుతోంది.

# కమల్‌హాసన్, మణిరత్నం కాంబినేషన్‌లో

రాజ్‌కమల్ ఫిలింస్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్, రెడ్ జెయింట్ మూవీస్ క్రేజీ కాంబినేషన్‌లో కమల్‌హాసన్ 234వ చిత్రం 2024లో థియేటర్లలో రాబోతోందని మేకర్స్ ప్రకటించారు.. ఇందులో కమల్‌హాసన్ ప్రధానపాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రానికి మణిరత్నం దర్శకత ్వం వహిస్తున్నారు.. ఈచిత్రానికి సంగీతం ఏఆర్ రెహమాన్ అందిస్తున్నారు.. ఇద్దరు దిగ్గజాలు మ్యూజికల్ కలయిక లో వచ్చిన నాయగన్ కల్ట్ క్లాసిక్‌గా నిలిచింది.. దాదాపు 35 సంవత్సరాల తర్వాత మరోసారి ఆ



మ్యాజిక్ రిపీట్ కాబోతోంది.. కమల్‌హాసన్,మణిరత్నం, ఆర్.మహేంద్రన్, శివ అనంత్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. కమల్‌హాసన్ మాట్లాడుతూ, 35 సంవత్సరాలక్రితం మణిరత్నంతో పనిచేసినపుడు ఎంత ఉత్సాహంగా ఉన్నానో..ఇపుడు అంతే ఉత్సాహంగా ఉందన్నారు. ఒకేరకమైన మనస్తత్వంతో ఉన్న వారితో కలిసి పనిచేయటం గొప్ప ఉత్తేజాన్నిస్తోందన్నారు. ఈ ఉత్సాహంలో రెహమాన్ కూడ తోడుకావటం జరిగిందన్నారు.మిస్టర్ ఉదయనిధి స్టాలిన్‌తోకలిసి ఈ వెంచర్‌ను ప్రజంట్ చేయటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని అన్నారు. దర్శకుడు, నిర్మాత మణిరత్నం మాట్లాడుతూ, కమల్‌సార్‌తో మళ్లీ కలిసి పనిచేయటం సంతోషంగా, గౌరవంగా, ఉత్సాహంగా ఉందన్నారు. నటుడు,నిర్మాత ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ, కమల్‌గారి 234వ చిత్రాన్ని ప్రజెంట్ చేయటం గొప్ప గౌరవం, ఒక అద్భుతమైన అవకాశం అన్నారు. ఈ గొప్ప అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు అని అన్నారు. ఈచిత్రానికి సంబంధించిన మరిన్నివివరాలను త్వరలోనే తెలియజేస్తామన్నారు.

# నందమూరి కళ్యాణ్‌రామ్ 'అమిగోస్'



టాలీవుడ్‌లో డిఫరెంట్ కాన్సెప్ట్ చిత్రాలను చేస్తూ డీసెంట్ ఫ్యాన్ బేస్‌ను క్రియేట్ చేసుకున్న హీరో నందమూరి కళ్యాణ్ రామ్.. రీసెంట్‌గా బింబిసార చిత్రంతో సూపర్ హిట్ సాధించారు. ఈ భారీ విజయం తర్వాత ఆయన హీరోగా నూతన దర్శకుడు రాజేందర్ రెడ్డితో తన తదుపరి చిత్రం చేస్తున్నారు. ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీమూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఎన్‌కెఆర్ 19 చిత్రానికి 'అమిగోస్' అనే టైటిల్‌ను సోమ వారం మేకర్స్ ప్రకటించారు.. విభిన్న మైన పాత్రలు, సినిమాలు చేసే హీరో కళ్యాణ్‌రామ్ నటిస్తున్న ఈచిత్రం టైటిల్ కూడ డిఫరెంట్‌గా ఉండటంతో అందరిలో ఓ క్యూరియాసిటీ క్రియేట్ అయ్యింది. నిర్మాణ కార్యక్రమాలు తుది దశకుచేరుకున్నాయి.. అమిగోస్ అనేది స్పానిష్ పదం.. ఓస్నేహితు డిని సూచించటానికి లేదా రిఫర్ చేయటానికి ఈ పదాన్ని ఉపయోగిస్తుంటారు. ఈ టైటిల్ అనౌన్స్ చేయటంతోపాటు స్టైలిష్ ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ సినిమా కాన్సెప్ట్ ఏంటనే విషయాన్ని సూచిస్తోంది. కళ్యాణ్‌రామ్ పాత్ర మూడు షేడ్స్‌లో ఉంటుందనే విషయాన్ని ఈ పోస్టర్ ఎలివేట్ చేస్తోంది.. ఈ పోస్టర్‌తో సినిమాపైఉన్న అంచనాలను మేకర్స్ పెంచేశారు.. ఈ మూవీని వచ్చేఏడాది ఫిబ్రవరి 10న విడుదలచేస్తునానరు.. ఐనల్ షెడ్యూల్ చిత్రీకరణతో పాటు పోస్ట్‌ప్రొడక్షన్ పనులను పూర్తిచేయటంతో యూనిట్ బిజీగా ఉంది.. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీమేకర్స్ నిర్మిస్తున్న ఈచిత్రంలో కళ్యాణ్‌రామ్‌కు జోడీగా అషికా రంగనాథ్‌నటిస్తోంది.. గిబ్రాన్ సంగీతం అందిస్తున్నారు.

# ఫుల్ జోష్ సినిమా 'రాజయోగం'

సాయిరోనక్, అంకిత సాహా, బిస్మి నాస్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం రాజయోగం.. ఈచిత్రాన్ని శ్రీ నవబాలా క్రియేషన్స్, వైష్ణవి నటరాజ్ ప్రొడక్షన్స్ పతాకాలపై మణి లక్ష్మణ్‌రావు నిర్మిస్తున్నారు. వైవిధ్యమైన కథాంశంతో దర్శకుడు రామ్‌గణపతి రూపొందిస్తున్నారు. తుది హంగులు హద్దుకుంటున్న ఈసినిమా డిసెంబర్ 9న విడుదలకు సిద్ధమవుతోంది.. తాజాగా ఈసినిమా టీజర్‌ను



విడుదల చేశారు. విశ్వక్‌సేన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నిర్మాత మణి లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ, ఆద్యంతం ఆకట్టుకునేలా ఈచిత్రం ఉంటుందన్నారు. మాటీమ్ అందరికీ రాజయోగం తెస్తుందని ఆశిస్తున్నామన్నారు. రెండు గంటలపాటు ఇంటిల్లిపాది నవ్వుకునేలాసినిమా ఉంటుందన్నారు. అవుట్ పుట్ చాలా బాగా వచ్చిందన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు అరుణ్ మురళీధరన్, హీరోయిన్ అంకిత సాహా, హీరోయిన్ బిస్మి నాస్, దర్శకుడు రామ్ గణపతి, హీరో సాయిరోనక్ తదతరులు మాట్లాడారు. అజయ్ ఘోష్, ప్రవీణ్, గిరి, భద్రం, షకలక శంకర్, తాగుబోతు రమేష్ .చిత్రం శీను, తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.

# మృతకణాలు పోవాలంటే..

ప్రకాశవంతమైన చర్మం కావాలని కోరుకోనివారు ఎవరైనా ఉంటారా? అయితే కొన్ని సందర్భాల్లో చర్మ ఛాయ తగ్గి జీవం కోల్పోయినట్లుగా తయారవుతుంది. దీనికి కారణం చర్మంపై మృతకణాలు పేరుకుపోవడమే. మరి వీటిని తొలగించుకోవాలంటే బ్యూటీపార్లర్‌కే వెళ్లాల్సిన పనిలేదు. వంటింట్లో ఉండే సహజసిద్ధమైన పదార్థాలతో తయారుచేసుకున్న ప్యాక్‌లు, స్క్రబ్‌లు ఉపయోగిస్తే సరిపోతుందంటున్నారు నిపుణులు.




**ముఖానికి ఇవి! ....** ముఖంపై పేరుకున్న మృతకణాల్ని ఈ ప్యాక్స్ ద్వారా తొలగించుకోవచ్చు.

- సమాన పాళ్లలో చందనం, బియ్యపిండి, శెనగపిండి తీసుకోవాలి. దీనికి కొద్దిగాపాలు రోజ్‌వాటర్ కలిపి చిక్కటి మిశ్రమంలా చేసుకోవాలి. దీన్ని ముఖానికి అప్లై చేసి ఇరవై నిమిషాల పాటు అలా వదిలేయాలి. ఆ తర్వాత మృదువుగా చర్మాన్ని రుద్దుతూ ప్యాక్‌ని తొలగించి చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి.
- పది బాదం గింజల్ని తీసుకొని రాత్రంతా పాలల్లో నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం తొక్క తీసి గింజలను మెత్తగా చేసుకోవాలి. ఇలా చేసేటప్పుడు పూర్తిగా పేస్ట్‌గా మారిపోకుండా కాస్త బరకగా ఉండేలా జాగ్రత్తపడాలి. దీనిని రెండు టీస్పూన్ల తేనె కలిపి మిశ్రమంగా తయారుచేసుకోవాలి. దీని ముఖానికి, మెడకు అప్లై చేసి పది నుంచి పదిహేను నిమిషాల పాటు ఆరనిచ్చి గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకుంటే సరిపోతుంది.
- నారింజ తొక్కల పొడి, పెరుగు సమపాళ్లలో తీసుకొని పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లాగా వేసుకొని 15 నుంచి 20 నిమిషాలు ఆరనివ్వాలి. ఆ తర్వాత చేతివేళ్లను కొద్ది తడిచేసుకొని గుండ్రంగా, మృదువుగా రుద్దుకుంటే ముఖంపై పేరుకొన్న మృతకణాలు తొలగిపోతాయి.



**మేని మెరుపుకి...** పంచదారతో తయారుచేసిన స్క్రబ్‌ని ఉపయోగించి చర్మంపై చేరిన మృతకణాలను సులభంగా తొలగించుకోవచ్చు. దీనికోసం అరకప్పు చక్కెరలో రెండు నుంచి మూడు టేబుల్ స్పూన్ల ఆలివ్ నూనె, అంతే పరిమాణంలో తేనె, కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి మిశ్రమంగా చేయాలి. దీన్ని చర్మానికి రాసుకొని మృదువుగా మర్దన చేసుకోవాలి. ఆ తర్వాత గోరు వెచ్చని నీటితో స్నానం చేస్తే సరిపోతుంది. ఈ చిట్కాను వారానికి రెండు సార్లు పాటిస్తే చర్మంపై పేరుకున్న మృతకణాలను ఎప్పటికప్పుడు తొలగించుకోవచ్చు. అయితే ఈ మిశ్రమాన్ని తయారు చేయడానికి ఉపయోగించే పంచదార చాలా సన్నగా ఉండేలా చూసుకోవాలి.



**అధరాలకు...** కొన్ని సందర్భాల్లో గులాబీ రంగులో ఉండే పెదవులు సైతం నల్లగా, పొడిబారినట్లుగా తయారవుతాయి. దీనికి కారణం కూడా మృతకణాలే. దానిమ్మ గింజలను ఉపయోగించడం ద్వారా పెదవులను తిరిగి పూర్వపు స్థితికి తెచ్చుకోవచ్చు.

- దీనికోసం కొన్ని దానిమ్మ గింజలను తీసుకొని మెత్తగా చేసుకోవాలి. దీనికి కొంచెం మిల్క్‌క్రీంను కలిపి పెదవులకు రాసుకొని మృదువుగా మర్దన చేసుకొంటే మృతకణాలు తొలగిపోతాయి.
- కొన్ని దానిమ్మ గింజలను తీసుకొని పంచదార, కొద్దిగా ఆలివ్ నూనెతో మిశ్రమంగా చేసి దాంతో పెదవులను మర్దన చేసుకోవడం ద్వారా కూడా ఫలితం ఉంటుంది. ఈ చిట్కాలను పాటించిన అనంతరం చల్లటి నీటితో పెదవులను శుభ్రం చేసుకొని ఆరిన తర్వాత లిప్‌బామ్ రాసుకోవాలి.



**చేతులు..** కొందరిలో ముఖం ప్రకాశవంతంగానే ఉన్నా.. చేతులు మాత్రం జీవం కోల్పోయినట్లుగా తయారవుతాయి. దీనికోసం ఉప్పుతో తయారుచేసిన స్క్రబ్‌ని ఉపయోగిస్తే మంచి ఫలితం కనిపిస్తుంది. కొద్దిగా ఉప్పులో లావెండర్ నూనె కలిపి మిశ్రమంగా తయారుచేసుకోవాలి. ముందుగా చేతులను నీటితో శుభ్రం చేసుకొని ఈ మిశ్రమాన్ని ప్యాక్‌లాగా వేసుకోవాలి. ఆ తర్వాత మృదువుగా రుద్దుతూ ప్యాక్‌ని తొలగించుకోవాలి. ఈ చిట్కాను అప్పుడప్పుడూపాటించడం ద్వారా చేతులపై చేరిన మృతకణాలు, మురికి తొలగిపోతాయి.



**పాదాల విషయంలో ఇలా..** మృత కణాలు పేరుకు పోవడం వల్ల పాదాలు సైతం మృదుత్వాన్ని కోల్పోయి నిర్జీవంగా తయారవుతాయి. అయితే కాస్త సమయం కేటాయిస్తే పాదాలను తిరిగి మృదువుగా తయారుచేసుకోవచ్చు. దీనికోసం ముందుగా గోరువెచ్చని నీళ్లలో పాదాలను ఉంచాలి. అరగంట తర్వాత అరచెక్క నిమ్మరసంలో రెండు టేబుల్ స్పూన్ల చొప్పున ఆలివ్ ఆయిల్, బ్రౌన్ షుగర్ కలిపి మిశ్రమంగా తయారుచేసుకోవాలి. దీనితో పాదాలను పావుగంట పాటు మృదువుగా మర్దన చేసుకోవాలి. ఆ తర్వాత నీటితో కడిగి పొడిగా తుడుచుకొని మాయిశ్చరైజర్ రాసుకోవాలి. స్క్రబ్ చేసుకోవడానికి ఉపయోగించిన మిశ్రమం పాదాలపై చేరిన మృతకణాలు, మురికిని తొలగించడంతో పాటు తేమను అందిస్తుంది. ఈ పద్ధతిని వారానికోసారి పాటించడం ద్వారా పాదాల్ని అందంగా ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. ❑

# గిరిబిడ్డల జీవితాల్లో వెలుగులు

**రైతు కష్టం వృథా కాకూడదనుకున్నారు. అందాకే.. అక్షరజ్ఞానం లేకున్నా గిరిబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపడం కోసం దళారులని ఎదురించారు. ఏడు మండలాల రైతులని ఏకం చేసి వాళ్లకు సారథ్యం వహిస్తున్న సరస్వతి స్ఫూర్తి గూర్చి తెలుసుకుందాం.**



శ్రీకాకుళం జిల్లాలోని చిన్న కిట్టాలపాడు సరస్వతిది. గిరిజన మహిళ. చిన్నవయసులోనే పెళ్లి, అయిదేళ్లకే భర్త వదిలేశాడు. ముగ్గురు పిల్లలు. అయినా కుంగిపోలేదావిడ. వాళ్లకు మంచి భవిష్యత్తు ఇవ్వడమే లక్ష్యంగా బతికారు. పశువులు కాయడం, పోడు వ్యవసాయంతో నచ్చిన ఆదాయమే జీవనాధారం. కష్టపడి పండించినా దళారులు తక్కువ ధరకే తీసుకునేవారు. దీన్ని గమనించిన సరస్వతి వాళ్లని ప్రశ్నించారు. అయినా మార్పు లేకపోవడంతో మరికొందరిని కూడగట్టుకొని బయట అమ్మడం ప్రారంభించారు. ఈ క్రమంలో ఎన్నో ఒత్తిళ్లు అయినా తగ్గలేదు. తన ప్రయాణానికి చుట్టుపక్కల గ్రామాలూ తోడయ్యాయి. వీళ్ల పోరాటాన్ని గమనించిన విద్యా పౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ఆరేళ్ల క్రింతం వీళ్ల గ్రామాన్ని దత్తత తీసుకుంది. పొలం పనులు లేనప్పుడు కూలికెలితేనే ఇక్కడి ప్రజలకు ఆదాయం. వీళ్లకు ఉపాధి కల్పించాలని ఈ సంస్థ ఎల్ఇడి బల్బులబల తయారీ పరిశ్రమ నెలకొల్పింది. సరస్వతి అందులో కార్మికురాలిగా చేరి, తోటి మహిళల్నీ చేర్పించారు. ఆర్థికంగా వారి కుటుంబాలు నిలదొక్కుకునేలా చేశారు. పంటను బహిరంగ విపణిలో అమ్ముకునేలానూ సంస్థ సాయమందించేది. రైతులు పండించిన ధాన్యాలు, జీడిపిక్కలు, చీపుర్లు, చింతపండు, పసుపు వంటి వాటిని సేకరించి సంస్థకు అందించే వారు. వాళ్లు విశాఖ పట్నం, శ్రీకాకుళం, విజయవాడ, హైదరాబాద్ తదితర డిమాండ్ ఉన్న ప్రాంతాల్లో అధిక ధరలకు వీటిని విక్రయిస్తున్నారు.

**ఏడొందల మందికి నాయకత్వం....** స్థానిక రైతులంతా నాబార్డు ఆధ్వర్యంలో 'గ్రీన్‌బర్డ్ రైతు ఉత్పత్తిదారుల సంఘం'గా ఏర్పడ్డారు. ఈమె నాయకత్వ లక్షణాలను గుర్తించిన స్వచ్ఛంద సంస్థ 2019లో సంఘానికి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా పోటీ చేయించింది. దళారీ వ్యవస్థ, దాని నిర్మూలనపై రైతులకు అవగాహన కల్పిస్తూ... వారి పంటకు మార్కెట్లో అధిక లాభాలొచ్చేలా చేస్తున్నారు. అందుకే 2020లో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ ఈమెను ఛైర్‌పర్సన్‌గా ఎన్నుకున్నారు. మొదట్లో 100 మందితో ఉండే ఈ సంఘం సభ్యుల సంఖ్య ప్రస్తుతం 700కు చేరింది. నాబార్డు ఈమెను ఈ ఏడాది ఉత్తమ మహిళా ఛైర్‌పర్సన్‌గా ఎంపికచేసింది. పెసలు, మినుములను పప్పులుగా మార్చడానికి కావాల్సిన యంత్రాల కొనుగోలు కోసం రూ.5లక్షలు సమున్నతి పథకం ద్వారా రుణంగా తీసుకొన్నారు. వీటిని మార్కెట్లకు తరలించడానికి వీలుగా వాహనాన్నీ కొనుగోలు చేశారు. ఇప్పుడీ సంఘం టర్నోవర్ రూ.40 లక్షలు. ఇంతచేస్తున్నా ఈమెకు సంతకం మినహా ఏమీరాదు. సమస్యను గుర్తించడం, ప్రశ్నించేతత్వం ఉంటే ఏదైనా సాధ్యమటారీమె. ఆడపిల్లల్నీ డిగ్రీలు చదివించారు. కొడుకు స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. ❑

# పర్వతాసనంతో ఉత్సాహం

రక్తం సవ్యంగా సరఫరా కాకపోవడం, కండరాల బలంగా లేకపోవడం.. అనేక జబ్బులకు కారణమవుతాయి. పర్వతాసనంతో ఆ రెండు సమస్యలూ నయమై శారీరక, మానసిక ఆరోగ్యం చేకూరడమే కాదు రోజంతా ఉత్సాహంగా ఉంటుంది. మీరే ప్రయత్నించండి..



**ఎలా చేయాలి..** కొండ ఆకృతిని తలపించేదే పర్వతాసనం. ముందుగా నిలబడి మెల్లగా శ్వాస వదులుతూ రెండు చేతులూ రెండు పాదాల పక్కన పెట్టాలి. ముందు కుడికాలును, తర్వా ఎడమకాలును వెనక్కి జరపాలి. పాదాలు పూర్తిగా కింద అనించి ఉంచాలి. తల, భుజాలు మోకాళ్లవైపు వెళ్లాలి. వీపు, మోకాళ్లు వంచకూడదు. తిన్నగా ఉండేలా చూడాలి. ఈ స్థితిలో ఉండగలిగినంత సేపు ఉండి, మెల్లగా మోకాళ్లను కింద పెట్టేసి కూర్చున్న స్థితిలో సేదతీరాలి. ఈ ఆసనం మొదలు పెట్టినప్పుడు కొంచెం తల బరువుగా ఉంటుంది. అలా అనిపిస్తే వెంటనే రిలాక్స్ అయిపోండి తర్వాత మళ్లీ చేయొచ్చు.

**ఇవీ ప్రయోజనాలు ...**

- ఈ ఆసనం వల్ల రక్తప్రసరణ సాఫీగా సాగుతుంది. శరీర భాగాలు బిగుసుకుపోక, కదలికలు తేలికవుతాయి.
- జీర్ణప్రక్రియ మెరుగవుతుంది. మానసిక ఒత్తిడి తగ్గుతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి.
- చర్మం కాంతిమంతమవుతుంది. జుట్టు కుదుళ్లు దృఢంగా ఉంటాయి.
- . ఈ ఆసనం వల్ల కండరాలు బలాన్ని పుంజుకుంటాయి. వెన్నునొప్పి, మోకాళ్ల నొప్పులు రావు. నిద్రలేమి నుంచి బయటపడొచ్చు. సైనస్ సంబంధ సమస్యలన్నీ తగ్గుతాయి. ❑

# చెలి చిట్కా



కొందరికి ప్రయాణం పడక వాంతులు, తలతిరగడం వంటి సమస్యలంఎదురవుతాయి. ప్రయాణానికి కనీసం అరగంట ముందు అలల్లం వేసి మరిగించిన నీటితో కాస్త తేనె కలిపి గోరువెచ్చగా తీసుకుంటే సమస్య ఉండదు.

# అమ్మ ఆత్మీయ స్పర్శ ..

అమ్మతనం గురించి ఎంత చెప్పినా తక్కువే. ప్రతి మహిళా ఈ దశను ఆస్వాదించాలను కుంటుంది. కొత్తగా ఇంట్లోకి వచ్చిన పాపాయి బాధ్యతల్ని సమన్వయం చేసుకునే విషయంలో మాత్రం కాస్తంత ఒత్తిడికి గురవుతుంటారు అమ్మలు. అలాంటివారికోసమే ఈ సలహాలు.



- పాపాయిని ఎత్తుకోవడమూ, బుజ్జగించడమూ ఎలానో ఏ తల్లికీ ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఒక్కో చిన్నారి ఒక్కోలా ఉండొచ్చు. కాబట్టి ఇతరులతో పోల్చొద్దు. మీ బుజ్జాయి అవసరాలు క్రమంగా మీకే అర్థమవుతాయి. దానికోసం పెద్దగా ఆందోళన పడనక్కర్లేదు.
- మీ ఆత్మీయ స్పర్శ పాపాయిని మానసికంగా దృఢంగా ఉండేలా చేస్తే, పాలు చిన్నారిని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ విషయంలో అపోహలకు తావివ్వకండి. మీరు ఒత్తిడిని జయించాలన్నా, తల్లిపాలు శిశువుకి సమృద్ధిగా అందాలన్నా.. మీరూ సమతుల పోషకాహారాన్ని తీసుకోవాలి. అప్పుడే ఇద్దరికీ మంచిది. 3. పాపాయి రాకపూర్వం ఇంటి నిర్వహణ మాత్రమే ఉండేది. ఇప్పుడు తనని చూసుకుంటూనే ఆ పనులూ చేసుకోవాలి. ఇది కత్తిమీద సామే. రెండింటినీ సమన్వయం చేసుకోలేకపోతే ఒత్తిడి తప్పదు. ఇలాంటప్పుడు సరైన సమయ ప్రణాళికలు వేసుకుని ఓ క్రమపద్ధతిలో పూర్తి చేస్తేసరి. సులువుగా పనుల పూర్తవుతాయి. ఒత్తిడీ తగ్గుతుంది. ❑

# నువ్వుల చట్నీ

నువ్వులు-200 గ్రాములు, వెల్లుల్లిరెబ్బలు-ఆరు, నిమ్మరసం-కొద్దిగా, పంచదార-ఒక టీస్పూన్, కొత్తిమీర-ఒక కట్ట, పచ్చిమిర్చి-నాలుగు, ఉప్పు-తగినంత.

**కావలసినవి:** నువ్వులు-200 గ్రాములు, వెల్లుల్లి రెబ్బలు-ఆరు, నిమ్మరసం, కొద్దిగా, పంచదార-ఒకటీస్పూన్, కొత్తిమీర - ఒక కట్ట, పచ్చిమిర్చి-నాలుగు, ఉప్పు-తగినంత.



**తయారీ :** ముందుగా నువ్వులను వేగించాలి. తరువాత మిక్సీలో వేసి పొడి చేయాలి. తరువాత అందులో కొత్తిమీర, పచ్చిమిర్చి, వెల్లు రెబ్బలు వేసి మరోసారి పట్టుకోవాలి. ఇప్పుడు నిమ్మరసం వేయాలి. కొద్దిగా ఉప్పు, పంచదారవేసి మరోసారి గ్రైండ్ చేసుకోవాలి. సర్వింగ్ బౌల్‌లోకి తీసుకున్ని అన్నం లేదా చపాతీలో వడ్డించాలి. ❑

# మహిళా సౌభాగ్యం 'కార్తికం'

**మహిళలకు** కోరిన వరాలు నిచ్చే సౌభాగ్య మాసం ఈ కార్తీక మాసం, ఉదయం దగ్గర్లోనే వున్న నదీ స్నానం ఆచరించి, శివాలయానికి వెళ్లి శివలింగానికి అభిషేకం చేయడం ఉత్తమం కార్తీకం ఎంతో విశిష్టమైనది. ఈ మాసంలోనే మహిళలు శ్రద్ధతో శివ పూజలు చేస్తారు. సాయంత్రం వాకిలి ముంగిట ముగ్గులు వేస్తారు. శ్రీలక్ష్మీదేవిని స్వాగతిస్తూ, అత్యంత భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. ఈ కార్తీక మాసంలో విష్ణు సహస్రనామం జరిపించాలి. కొందరు లలితా సహస్రనామం, మరికొందరు శ్రీ దుర్గా, లక్ష్మి, సరస్వతిలను ఆరాధిస్తారు. మానవులకు పవిత్రమైన సందేశం అందజేసినది ఈ మాసం కావడం విశేషం కొన్ని ప్రాంతాలలో ఈ మాసంలో నోములు చేస్తారు. స్త్రీలు పసువు, పారాణి, ధరించి, ఆకిట్లో ముత్యాల ముగ్గులు వేసే కార్తీక మాసంనకు శుభ ఆహ్వానం పలుకుతారు. తెలుగింటి మహిళలు భక్తి శ్రద్దలతో చేసుకునే పండుగ వాతావరణం ఈ మాసంలోనే మనకు కనిపిస్తుంది. ఈ మాసంలో సంధ్య సమయంలో దీపాలు వెలిగించి కైలాస గిరినాధుని అమ్మవారిని పూజస్తే సకల పౌభాగ్యాలు సిద్ధిస్తాయని నమ్మకం. అందరికీ శుభములు కలిగించే కార్తీక మాసం. మాసం ఎంతో శుభ దాయకం. అని పండితులు చెబుతారు. ముఖ్యంగా తెలుగు వారి పండుగలు ప్రారంభం అయ్యేది. ఈ మాసంలోనే కావడం విశేషం. కార్తీక మాసంలో హయగ్రీవ అవతారం ఉద్భవించింది. ఈ లోకానికి ధర్మస్థాపన అన్ని విధాలుగా సకల శుభకార్యాలకు పండుగల స్వీకారం ఈ మాసశుభ సమయం, శుభ ముహుర్తాలు కలిగివున్న మాసం ఈ కార్తీక మాసం హిందూ ధర్మ వికాసం కోసం అన్ని విధాలుగా శుభ ప్రదం ఈ మాసం మహిళలు తమ తమ ఇష్టదైవాలనుకార్తీక మాసంలో కొలిస్తే కార్యసిద్ధి కాగలదు. విశిష్టమైన గాయత్రీ దేవి మంత్రం భువికి వచ్చిన మాసం ఈ పవిత్రమైన మాసం ఈ కార్తీక మాస శుభోదయం కావడం విశేషం. ఈ మాసంలోనే కార్తీక దీపాలు నదిలో వదులుతారు. ఇది చాలా మంచి శుభములు కలిగిస్తుంది. మహిళలు భక్తి శ్రద్దలతో చేసుకునే పండుగ మాసం ఈ కార్తీక మాసం.

**- ఎల్.ప్రఫుల్ల చంద్ర**

ఆధ్యాత్మికం

# ఇలా సర్దితే సౌకర్యమే !

**మనం ఎక్కువ సమయం గడిపే వంటగది ఏ మాత్రం అసౌకర్యంగా ఉన్నా.. దాని ప్రభావం ఇతర పనులపైనా పడుతుంది. మానసికంగానూ ఒత్తిడికి గురి చేస్తుంది. గది ఎంత చిన్నగా ఉన్నా.. చిన్న చిన్న చిట్కాలతో సౌకర్యవంతంగా తీర్చిదిద్దుకోవచ్చు.**

- పదార్థాలన్నీ కనిపించేటట్లు పెట్టుకుంటే.. వంట చేసేటప్పుడు హడావిడి తగ్గుతుంది. అందుకోసం పదార్థాలను పారదర్శకంగా ఉండే సీసాల్లో పోసి స్టిక్కర్ వేస్తే సరి. అలానే నిత్యం అవసరమయ్యే ఉప్పు, కారం, పసుపూ, తాలింపు గింజలు వంటి వాటిని చిన్న చిన్న బాటిళ్లలో వేసుకుని ఓ ట్రేలో పెట్టుకోండి. పచ్చళ్లు ఓ దాంట్లో, కాఫీ,టీ పొడి.. పంచదారల్ని మరో దాంట్లోపెడితే సరి. వంట చేసేటప్పుడు అవసరమైనది మాత్రం దగ్గర పెట్టుకుంటే సౌకర్యంగా ఉంటుంది. స్థలమూ సర్దుబాటు అవుతుంది.



- అల్మారాలను సర్దేటప్పుడు వాటి అడుగున సాధారణంగా వార్తాపత్రికలను వేస్తుంటాం. ఇవి కొన్ని రోజులకే పాతబడిపోతాయి. తరచూ మార్చాలంటే తీరిక దొరకదు అలాని వదిలేస్తే. చూడ్డానికీ బాగోదు. ఈ సారి వాటికి బదులుగా చార్ట్‌పేపర్లను వాడి చూడండి. ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయి. అలానే. ప్రత్యేకంగా వస్తోన్న డిజైనర్ షెల్ఫ్ షీట్స్‌నీ ఎంచుకోవచ్చు. వీటి వెనుక ఉన్న కాగితం తీసేస్తే నేరుగా అరలో అతికించేయొచ్చు. జిడ్డూ, నీళ్లూ వంటిపడ్డా. సులువుగా తుడిచేయొచ్చు.
- సరకులు తెచ్చాక కొన్నింటిని సీసాల్లో, డబ్బాల్లో పోస్తాం. మరికొన్ని మాత్రం అవసరమైనపప్పుడు చింపి అలానే పెట్టేస్తుంటాం. ఇలా తెరిచిన ప్యాకెట్లు చాలానే ఉంటాయి. ఇవి వంట గదిని చిందరవందరగా కనిపించేలా చేస్తాయి. తర్వాత ఆయా పదార్థాలూ పెద్దగా ఉపయోగపడవు. ఇలాంటి వాటిని పెట్టేందుకు ఓ పెద్ద ప్లాస్టిక్ డబ్బాని ఎంచుకోండి. ఓ సీలర్ కూడా కొనుక్కుంటే ప్యాకెట్లను సీల్‌చేసి అందులో భద్రపరిచేయొచ్చు. అవసరమున్నప్పుడు వాడుకోవచ్చు. ❑

# నెదర్లాండ్స్‌కు పాక్ రిటర్న్‌గిఫ్ట్!





**అడిలైడ్:** టి20 ప్రపంచకప్ సంచలనాలకు వేదిక అవుతోంది. అనుక్షణం ఉత్కంఠతో సాగుతోంది. సూపర్12 చివరిరోజుకూడా అదేజరిగింది. సెమీఫైనల్‌రేసుకు పక్కా అనుకున్న దక్షిణాఫ్రికా ఊహించని రీతిలో ఇంటిముఖం పట్టింది. ఇంటికెళ్లేందుకు బ్యాగ్‌లుసిద్ధంచేసుకున్న పాకిస్థాన్ జట్టు అనూహ్యంగా సెమీస్‌కు దూసుకువెళ్లింది. నెదర్లాండ్స్ జట్టు. ఈ చిన్నజట్టు ఉత్తమ ఆటతీరుతో సఫారీలకు షాకిచ్చింది. ఆజట్టు సెమీస్ ఆశలను సఫాచేసింది. తన తొలిమ్యాచ్‌లోభారత్‌చేతిలో అనూహ్యంగా ఓటమి పాలయిన పాకిస్థాన్ ఆ తర్వాత జింబాబ్వేపైనా అదేరీతిలో ఓటమిపాలయి సెమీస్ అవకాశాలను సంక్లిష్టంచేసుకుంది. తర్వాత గ్రూప్‌లో మిగతా మ్యాచ్‌ల ఫలితాలకోసం ఎదురుచూసింది. దక్షిణాఫ్రికాను భారత్ ఓడించాలని పాకిస్థాన్ ఫ్యాన్స్ కూడా ప్రార్థనలుచేసారు. అనంతరం భారత్‌ను బంగ్లాదేశ్ ఓడించాలని ఇదేవిధంగా కోరుకున్నారు. అయినా ఇవేమీ జరగలేదు. ఇక పాక్ ఆశలన్నీ వదిలేసుకున్న దశలో నెదర్లాండ్స్ సంచలనం నమోదుచేసింది. ఓటమి తర్వాత సఫారీలు మైదానంలో కంటతడిపెట్టుకున్నారు. దక్షిణాఫ్రికా ఓటమి పాలవడంతో అప్పటికే మెరుగైన రన్‌రేట్‌తో ఉన్న పాకిస్థాన్ అనూహ్యంగా సెమీస్‌రేసులోకి వచ్చింది. దీనికితోడు బంగ్లాదేశ్‌పై కాస్త కష్టపడటంతో మరోవిజయం నమోదుచేసి సెమీస్‌లోకి ఒకింత గర్వంగా అడుగుపెట్టింది. అయితే ఈ క్రెడిట్‌మొత్తం నెదర్లాండ్స్‌దే. డచ్ ఆటగాళ్లు ఇచ్చిన గిఫ్ట్‌కు పాక్‌ఫ్యాన్స్ థాంక్స్ చెపుతున్నారు. ఈక్రమంలో జట్టుకు పాక్ రిటర్న్ గిఫ్ట్‌కూడా ఇచ్చింది. పాక్ బంగ్లాదేశ్‌ను ఓడించడంతో నెదర్లాండ్స్‌కు తదుపరి టి20 ప్రపంచకప్‌లో పెద్దజట్లతోపాటు నేరుగా ఎంట్రీలభించింది. ఒకవేళ ఆమ్యాచ్‌లో బంగ్లాదేశ్ గెలిచి ఉంటే ఆరుపాయింట్లతో గ్రూపులో రెండోస్థానంలో నిలిచేది. అప్పుడు నెదర్లాండ్స్ నెక్ట్‌వరల్డ్‌కప్‌కోసం క్వాలిఫై మ్యాచ్‌లు ఆడాల్సి వచ్చేది. బంగ్లాదేశ్‌పై పాకిస్థాన్ విజయం సాధించి సెమీస్ బెర్త్‌ను ఖాయంచేసుకోవడంతోపాటు నెదర్లాండ్స్‌కు రిటర్న్ గిఫ్ట్‌కూడా ఇచ్చింది. సెమీస్‌లో ఇంగ్లండ్‌తో భారత్ ఈనెల పదవ తేదీ తలపడుతుంది. పాక్‌న్యూజిలాండ్‌నుతొమ్మిదవ తేదీ ఓడిస్తే చిరకాలప్రత్యర్థులమధ్య మరో ఆసక్తికరపోరుకు వేదిక సిద్ధం అవుతుంది. 2007 తరాహా మెగాఫైనల్‌పోరుజరగాలని అందులోభారత్ విజయం సాధించాలని టీమిండియా ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.



# సూర్య క్రీజులో ఉంటే బౌలర్లకు వణుకే

**అడిలైడ్:** టి20 ప్రపంచకప్‌లోసెమీస్‌పోరులో రెండోమ్యాచ్‌గా జరిగే ఇంగ్లండ్ వర్సెస్ భారత్ మ్యాచ్‌లో స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్‌పైనే అందరి ఫోకస్ పడింది. భారత్‌జట్టులో ఎస్కేవైను ఓడించడమే లక్ష్యంగా ఇంగ్లండ్‌జట్టుకెప్టెన్ ఇప్పటికే ప్రకటించిన నేపథ్యంలో సెమీస్ మ్యాచ్‌లో ఇపుడు ఇతర బౌలర్లకు సూర్యకుమార్ అంటే వణుకుపుడుతున్నట్లు స్పష్టం అవుతోంది,. భారత్ అంటేనే అక్కసుతో రగిలిపోయే పాకిస్థాన్‌నుంచి కూడా సూర్యకుమార్‌పై ప్రశంసలు కురుస్తున్నాయి. మాజీ కెప్టెన్ వసీం అక్రమ్ అయితే ఎస్కేవైను పొగడ్తలతో ముంచెత్తాడు. విరాట్ కోహ్లీ ఆటతోకాకుండా మాస్‌ఆటతో ఎస్కేవై రెచ్చిపోతున్నాడని ఫీల్డ్‌కు తగ్గట్లు తన బ్యాటింగ్‌లోమార్పులుచేసుకుని పరుగులు సాధిస్తున్నట్లు తెలిపాడు. ఎస్కే యాదవ్ స్ట్రైకింగ్‌లో ఉంటే ఎలాంటి ఫీల్డింగ్ పెట్టాలో తెలియక ప్రత్యర్థి కెప్టెన్లు తలలు బాదుకుంటున్నారు. ఇక బౌలర్లు అయితే ఎటువంటి బంతులు వేయాలో అర్థంకాక బౌలింగ్‌ను మర్చిపోతున్నారు. జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో సూర్యకుమార్‌లోని అసలైన మిస్టర్ 360 ఆటగాడని ప్రపంచం చూసింది. ఔట్‌సైడ్ స్టంప్‌వేసిన బంతులను ఫైన్‌లెగ్ స్క్వేర్‌లెగ్ దిశలతోపాటుకవర్స్ మీదుగా భారీ షాట్లు ఆడిపరుగులు సాధించిన ఆతడి బ్యాటింగ్‌కు సలాం కొడుతున్నారు. అందువల్లే సెమీస్‌లో సూర్యను ఔట్‌చేయడమే మా టార్గెట్ అంటూ ఇంగ్లండ్ కెప్టెన్ జోస్‌బట్లర్‌పేర్కొన్నాడంటే సూర్య బ్యాటింగ్ తీరు ఏస్థాయిలో ఉందో అవగతం అవుతుంది.





# టి20 వరల్డ్‌కప్‌లో ఐసిసి బెస్ట్ మ్యాచ్‌లు ఇవే

**మెల్‌బోర్న్:** ప్రపంచకప్‌లో పోటీ జట్లమధ్యజరిగినా కూడా కేవలం సూపర్12దశలోనే మంచి ఉత్కంఠగా సాగాయి. ఈ ఏడాది మొదటిరౌండ్‌లోనే షాకింగ్‌ఫలితాలు వచ్చాయి. ఈదశలోనే వెస్టిండీస్ మెగా టోర్నీనుంచి నిష్క్రమించింది. రెండుసార్లు కప్పుగెలిచిన జట్టు కనీసం సూపర్12 దశకు కూడా చేరుకోలేకపోయింది. ఈదశలో సూపర్ 12దశలో బెస్ట్ మ్యాచ్‌ల జాబితాను విడుదలచేసింది. మొత్తం 8 మ్యాచ్‌ల వివరాలున్నాయి. ఐసిసి ప్రకటించిన జాబితాలో నెదర్లాండ్స్, సౌతాఫ్రికా మ్యాచ్ తొలి స్థానంలోఉంది. టి20 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా చరిత్రనుదృష్టిలో ఉంచుకుంటే ఈసారి జట్టుసెమీస్‌కు చేరకపోవడం అందరికీ పెద్దషాక్‌ఇచ్చింది. గ్రూప్దశలో చివరిమ్యాచ్‌లో సఫారీలు పసికూన నెదర్లాండ్స్ చేతిలో ఓటమిపాల్యయ్యారు. ఇక బెస్ట్‌మ్యాచ్‌ల జాబితాలో ఐసిసి తొలిర్యాంక్ ఇచ్చింది. తర్వాత భారత్ పాకిస్థాన్ మ్యాచ్‌మధ్య జరిగిన ఉత్కంఠ మ్యాచ్‌కు రెండోస్థానం వచ్చింది. విరాట్‌కోహ్లీ కెరీర్‌లోనే మంచి ఇన్నింగ్స్‌తో ఈమ్యాచ్‌ను గెలిపించాడు. ఐసిసి ప్రకటించిన ఎనిమిది ఉత్తమమ్యాచ్‌ల్లో తొలిరెండు స్థానాలు నెదర్లాండ్స్ సౌతాఫ్రికా,భారత్‌పాకిస్థాన్‌లు ఆక్రమించాయి.మూడోస్థానంలో ఇంగ్లం డ్‌పై ఐర్లాండ్ విజయం, పాకిస్తాన్‌తో జింబాబ్వే, బంగ్లాదేశ్ జింబాబ్వే, ఆరోస్థానంలో ఆస్ట్రేలియా ఆఫ్ఘనిస్తాన్, ఏడోస్థానంలో భారత్ దక్షిణాఫ్రికా, ఎనిమిదోస్థానంలో ఆస్ట్రేలియా న్యూజిలాండ్ మ్యాచ్‌లు నిలిచాయి.

# సెమీస్ మ్యాచ్‌కు ఇంగ్లండ్ జట్టుకు షాక్

## స్టార్ బ్యాటర్ డేవిడ్ మలాన్ ఔట్

**అడిలైడ్:** టి20 ప్రపంచకప్‌చివరిఘట్టానికి చేరుకుంది. 12 జట్లతో ఆరంభమైన సూపర్12 ముగిసింది. గ్రూప్‌వన్, గ్రూప్2లలో టాప్2లో నిలి చిన మొత్తం నాలుగుజట్లు సెమీఫైనల్స్‌కు చేరుకున్నాయి. గ్రూప్వన్‌నుంచి న్యూజిలాండ్, ఇంగ్లండ్ జట్లు సెమీస్‌కు చేరుకోగా గ్రూప్2నుంచి భారత్ పాకిస్థాన్ జట్లు సెమీస్‌చేరాయి. నవంబరు తొమ్మిదిన తొలిసెమీస్‌లో పాకిస్థాన్‌తో న్యూజిలాండ్ పదోతేదీ జరిగే సెమీస్‌లో భారత్ వర్సెస్ ఇంగ్లండ్ పోటాపోటీ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈమ్యాచ్‌కు ముందు ఇంగ్లండ్‌జట్టుకు భారీ షాక్‌తగిలింది. జట్టు స్టార్ బ్యాటర్ గాయంతో భారత్‌తోజరిగే మ్యాచ్‌లో ఆడే అవకాశం లేదు. సెమీస్‌కు చేరాలంటే తప్పక నెగ్గాల్సిన మ్యాచ్‌లో శ్రీలంకతో ఇంగ్లండ్ తలపడిన సంగతి తెలిసిందే. స్టార్‌బ్యాటర్ ఈమ్యాచ్‌లోనే డేవిడ్ మలన్ గాయపడ్డాడు. గజ్జల్లో ఆతడికి గాయం కావడంతో మ్యాచ్‌మధ్యలోనే మైదానం వీడిపోయాడు. ఇంగ్లండ్ ఛేదనలో ఓపెనర్లు బోణీ చేసారు. ఓపెనర్లు పెవిలియన్‌కు చేరాక ఇంగ్లండ్ ఇన్నింగ్స్ కుప్పకూలింది. కీలకసమయంలో మలాన్ రాకపోవడంతో వోక్స్‌లోకలిసి స్టోక్స్ ఇంగ్లండ్‌ను గెలిపించాడు.

# హమ్మయ్య ఆ అంపైర్ సెమీస్‌కు లేదు..

## రిచర్డ్ కెటిల్‌బరోపై క్రికెట్‌ఫాన్స్ మండిపాటు

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ సెమీఫైనల్ మ్యాచ్‌లకు సంబంధించిన మ్యాచ్‌ప్రతినిధులు అంపైర్లు, రిఫరీ జాబితాను ఐసిసి సోమవారం విడుదలచేసింది. సిడ్నీ వేదికగా న్యూజిలాండ్ పాకిస్థాన్‌జట్లమధ్య తొమ్మిదిన తొలిసెమీస్‌కు ఆన్‌ఫీల్డ్ అంపైర్లుగా మరయిస్ ఎరాస్మస్, రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్‌లు ఉంటారు. రిచర్డ్ కెటిల్‌బొరో, మైఖేల్ గాఫ్‌లు థర్డ్, ఫోర్త్ అంపైర్లుగా వెల్లడి అయ్యారు. ఈ మ్యాచ్‌కు రిఫరీగా క్రిస్‌బ్రాడ్ వ్యవహరించనున్నాడు. ఇక పదోతేదీ అడిలైడ్ వేదిగా భారత్ ఇంగ్లండ్ జట్లమధ్య జరిగే రెండో సెమీస్‌కు కుమారధర్మసేన, పాల్ రిఫిల్ ఫీల్డ్ అంపైర్లుగాను, క్రిస్ గఫానీ, రాడ్‌టక్కర్ థర్డ్, ఫోర్త్ అంపైర్లుగా డేవిడ్‌బూన్ మ్యాచ్ రిఫరీగా ఉంటారు. ఐసిసి టోర్నీల్లో టీమిండియాకు అచ్చిరాని అంపైర్‌గా ముద్రపడిన రిచర్డ్ కెటిల్‌బరో ఇంగ్లండ్‌తోమ్యాచ్‌కు ఐసిసి జాబితాలో లేకపోవడంతో భారత్‌పాన్స్ సంతోషంగా ఉన్నారు. కెటిల్‌బరో అంపైర్‌గా లేనందున టీమిండియా సెమీస్ గండం దాటినట్లేనని ఇంగ్లండ్‌పై గెలుపు మనదేనని ఫైనల్‌కు ఎవరువచ్చినా టీమిండియా విజయం ఆపలేరని ధీమాతో ఉన్నారు.

తొమ్మిదేళ్లుగా టీమిండియా ఐసిసి టైటిల్ గెలవకపోవడానికి పరోక్ష కారణం అయిన కెటిల్‌బోరో లేడుకాబట్టి రోహిత్‌సేన విజయంలాంఛనమేనన్న వాదన వినిపిస్తోంది. అయితే 2013నుంచి ఐసిసి టోర్నీల్లో కెటిల్‌బరో అంపైర్‌గా వ్యవహరించిన ప్రతి నాకౌట్ మ్యాచ్‌లోను టీమిండియా ఓటమి పాలయింది. దీనితో కెటిల్‌బోరోపై భారతీయుల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది.

# వచ్చే టి20 ప్రపంచకప్‌కు 12 జట్లు ఖరారు!





న్యూఢిల్లీ: వచ్చే ఏడాదిజరిగే టి20 ప్రపంచకప్‌లో ఆడే 12 జట్లు ఇప్పటికే ఖరారయ్యాయి. ఈ ఏడాదిగ్రూప్‌దశలో పోరాడిన నెదర్లాండ్స్, శ్రీలంకజట్లు కూడా ఈ జాబితాలోఉన్నాయి. ఈ ప్రపంచకప్‌లో టాప్ ఎనిమిదిస్థానాల్లో నిలిచిన జట్లు వచ్చే ఏడాదిప్రపంచకప్ ఆడేందుకు నేరుగా అర్హత సాధించాయి. వీటిలో నెదర్లాండ్స్‌కూడా ఈసారిచేరింది. ప్రస్తుత టి20 కప్ దాదాపు చివరిదశకు చేరింది. మరో వారంరోజుల్లో ఈ మెగా టోర్నీ ముగుస్తుంది. ఈ క్రమంలోనే అభిమానులు వచ్చే ప్రపంచకప్‌గురించి చర్చలు ప్రారంభిస్తారు. యుఎస్‌ఎ, వెస్టిండీస్ వేదికలుగా 2024లో ఈ మెగా టోర్నీ జరుగుతుంది. అయితే ఈటోర్నీలో ఆడేందుకు ఇప్పటికే 12 జట్లు అర్హత సాధించాయి. సఫారీలపై విజయంతో వచ్చే ఏడాదిజరిగే ప్రనపంచకప్‌లో ఆడేందుకు నెదర్లాండ్స్ నేరుగా అర్హత సాధించింది.మొత్తం 20 జట్లు ఆడే ఈ టోర్నీలో 12 జట్లు ఖరారుకావడం గమనార్హం. ఈఏడాది ప్రపంచకప్‌లో టాప్ ఎనిమిదిగా నిలిచిన జట్లు ఈజాబితాలోకి వచ్చాయి. బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌లు కూడా ర్యాంకింగ్స్‌తో అర్హత సాధించాయి. టోర్నీకి ఆతిథ్యం ఇస్తున్న కారణంగా అమెరికా, వెస్టిండీస్‌కూడా ఈజాబితాలో ఉన్నాయి. ప్రపంచకప్ అర్హతసాధించిన జట్లలో భారత్, ఇంగ్లండ్, పాకిస్థాన్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, నెదర్లాండ్స్, శ్రీలంక, యుఎస్‌ఎ, వెస్టిండీస్ జట్లు ఉన్నాయి.

# వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 7:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. ఓ దశలో అమ్మకాలతో 600 పాయింట్లకుపైగా సెన్సెక్స్ నష్టపోయింది. కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో తిరిగి సూచీలు పుంజుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలతో పాటు దేశీయంగా విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు మార్కెట్లను ముందుకు నడిపించాయి. ఉదయం సెన్సెక్స్ 61,188.13 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 234.79 పాయింట్లు పెరిగి 61,185.15 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 85.65 పాయింట్లు పెరిగి 18,202.80 పాయింట్ల వద్ద స్థిరపడింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, టాటా స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, మారుతీ సుజుకి, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి, నెస్లే ఇండియా వంటి షేర్లు పుంజుకున్నాయి. ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, సన్‌ఫార్మా, టైటాన్ కంపెనీ, కోటాక్ మహీంద్రా బ్యాంకు, డాక్టర్ రెడ్డీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎన్‌టిపిసి, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు నష్టపోయాయి. బ్రిటానియా ఇండస్ట్రీస్ షేరు ఇంట్రాడేలో 10శాతానికిపైగా పెరిగింది. చివరికి 8.43శాతం లాభంతో రూ.4,125 వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.92 వద్ద స్థిరపడింది.



# మళ్లీ పెరగనున్న సిమెంట్ ధరలు !

**న్యూఢిల్లీ, నవంబరు 7:** వ్యాపారాలను కాపాడుకోవడం కోసం కంపెనీలు ధరలను పెంచనున్నట్లు తెలుస్తోంది. గ్లోబల్ ఫైనాన్స్ సర్వీసెస్ లిమిటెడ్ నివేదిక ప్రకారం నవంబర్‌లో సిమెంట్ ధరను బస్తాకు రూ.10 నుంచి రూ.30 వరకు పెంచాలని యోచిస్తున్నాయని వెల్లడైంది. గత నెలలో ఇప్పటికే బస్తాకు మూడు నుంచి నాలుగు రూపాయలు పెరగ్గా, మళ్లీ 10-30 రూపాయల వరకు పెంచేందుకు సిమెంట్ కంపెనీలు సిద్ధమవుతున్నాయి. సిమెంట్ ఉత్పత్తి, ముడిసరకు ధరల ఆధారంగా ప్రతి నెలా సిమెంట్ బస్తా ధర 2 నుంచి 3శాతం పెరుగుతోంది. తూర్పు, దక్షిణ ప్రాంతాల్లో ఒక శాతం, ఉత్తర, మధ్య ప్రాంతాల్లో ఒకటి నుంచి రెండు శాతం మధ్య సిమెంట్ ధరలు పెరుగుతాయని గ్లోబల్ ఫైనాన్స్ సర్వీసెస్ లిమిటెడ్ పేర్కొంది. అందుకే నవంబర్‌లో సిమెంట్ కంపెనీలు దేశవ్యాప్తంగా సిమెంట్ ధరలను రూ.10-30 మధ్య పెంచాలని చూస్తున్నాయని వెల్లడించింది. వర్షాకాలం, పండుగల జాప్యం కారణంగా అక్టోబర్‌లో నిర్మాణ రంగం చాలా నష్టపోయిందని, అదే సమయంలో అక్టోబర్‌లో కార్మికుల కొరత ఏర్పడిందని తెలుస్తోంది. అయితే పండుగలు ముగియడంతో కంపెనీలు ధరలు పెంచే పనిలో పడ్డారు. అక్టోబర్‌లో పండుగల సీజన్ కారణంగా సిమెంట్ ధరల ద్రవ్యోల్బణం చాలా తక్కువగా ఉంది. రానున్న రోజుల్లో నిర్మాణ రంగం మరింతగా పెరగనున్నందున సిమెంట్ ధర కూడా పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. సిమెంట్ ధరల పెంపుతో నిర్మాణ రంగానికి కచ్చితంగా పెద్ద ఎదురుదెబ్బ తగులుతుందని తెలుస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో సిమెంట్ ముడిసరుకు ధర దాదాపు 30శాతం తగ్గింది. దీంతో సిమెంట్ ఉత్పత్తి వ్యయం తగ్గుతుందని రియల్ ఎస్టేట్ రంగం చెబుతోంది. కానీ సిమెంట్ కంపెనీలు మాత్రం ధరను పెంచే యోచనలో ఉండడం పెద్ద షాక్‌కు కారణమైంది.



# ట్విట్టర్ ఉద్యోగులకు గడువు ఇవ్వాల్సిందే



**న్యూఢిల్లీ, నవంబరు 7:** ట్విట్టర్‌లో భారీస్థాయిలో ఉద్యోగుల కోతపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఎలాన్ మస్క్ తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర ఐటి శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఖండించారు. దీనివల్ల ప్రభావితమయ్యే ఉద్యోగులకు కొంత సమయం ఇచ్చి ఉండాల్సిందని తెలిపారు. "భారత్‌లో ట్విట్టర్ తమ ఉద్యోగుల్ని తొలగించిన తీరుని మేం ఖండిస్తున్నాం. మరో ఉద్యోగంలోకి మారేందుకు వారికి తగినంత సమయం ఇచ్చి ఉండాల్సింది" అని వైష్ణవ్ తెలిపారు. ట్విట్టర్‌ను సొంతం చేసుకున్న ఎలాన్ మస్క్ ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగుల్ని తొలగించిన విషయం విదితమే. ఖర్చుల్ని తగ్గించుకోవడం, కంపెనీ నష్టాల్ని అదుపు చేయడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన తన నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. తొలగింపులో భాగంగా భారత్‌లోని సంస్థ ఉద్యోగులను కూడా తొలగించారు. భారత్‌లో 230 మంది ట్విట్టర్‌లో పనిచేస్తున్నారు. వీరిలో దాదాపు 180 మందిని ఇంటికి పంపినట్లు సమాచారం.


# వాహన విక్రయాలు రయ్..రయ్

**న్యూఢిల్లీ, నవంబరు 7:** పండగ సీజన్ అయిన అక్టోబర్‌లో వాహన విక్రయాలు గణనీయంగా పెరిగాయి. గత యేడాదితో పోలిస్తే రిటైల్ అమ్మకాల్లో 48శాతం వృద్ధి నమోదైనట్లు వాహన డీలర్ల సమాఖ్య ఫాడా తెలిపింది. 2021 అక్టోబర్‌లో 14,18,726 వాహనాల రిజిస్ట్రేషన్‌లుగా కాగా, గత నెలలో అవి 20,94,378 యూనిట్లకు చేరాయి. కొవిడ్ విక్రయాలతో పోలిస్తే అమ్మకాలు 8శాతం పెరిగాయి. ప్రయాణ, వాణిజ్య, ద్విచక్ర ట్రాక్టర్లు, త్రిచక్ర వాహనాలు ఇలా అన్ని విభాగాల్లో వృద్ధి నమోదు కావడం గమనార్హం. ప్రయాణికుల వాహనాల రిటైల్ విక్రయాలు 41శాతం పెరిగి 3,25,645 యూనిట్లకు చేరాయి. ద్విచక్ర వాహనాల్లో 51 శాతం వృద్ధితో 15,71,165 యూనిట్లు, వాణిజ్య వాహనాల విక్రయాలు 25శాతం పెరిగి 74,443 యూనిట్లుగా నమోదయ్యాయి. త్రిచక్ర వాహన విక్రయాల్లో 66శాతం, ట్రాక్టర్ అమ్మకాలు 17శాతం పెరిగాయి.



# ప్రభుత్వ రంగ బ్యాంకులు భేష్

**న్యూఢిల్లీ, నవంబరు 7:** ప్రభుత్వ రంగ సంస్థ బ్యాంకు ఆఫ్ బరోడా (బిఒబి) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఆకర్షణీయ ఫలితాలు సాధించింది. జులై-సెప్టెంబరులో నికర లాభం 59శాతం పెరిగి రూ.3,313 కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం కూడా రూ.20,271 కోట్ల నుంచి రూ.23,080 కోట్లకు పెరిగింది. నికర వడ్డీ ఆదాయం మరింత అధికంగా 34శాతం పెరిగి రూ.10,714 కోట్లకు చేరింది. నికర వడ్డీ మార్జిన్లు 0.48 శాతంమెరుగై 3.33 శాతానికి చేరింది. స్థూల మొండి బకాయిలు 8.11శాతం నుంచి 5.31 శాతానికి, నికర ఎన్‌పిఎలు 2.83శాతం నుంచి 1.16 శాతానికి దిగివచ్చాయి. మొండి రుణాలకు ప్రొవిజన్లు రూ.2,754 కోట్ల నుంచి భారీగా తగ్గి రూ.1,628 కోట్లకు పరిమితమయ్యాయి. కనీస మూలధన నిష్పత్తి 15.25 శాతంగా నమోదైంది. అదేవిధంగా ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు (ఐఒబి) ఫలితాలు కూడా అనుకున్న రీతిలో ఉన్నాయి. జులై-సెప్టెంబర్‌లో నికర లాభం 33శాతంత పెరిగి రూ.501 కోట్లకు చేరింది. గతేడాది ఇదే కాలంలో రూ.376 కోట్లు మాత్రమే సాధించింది. మొత్తం ఆదాయం రూ.5,028 కోట్ల నుంచి రూ.5,852కోట్లకు చేరింది. స్థూల మొండి బకాయిలు 10.66శాతం నుంచి 8.53 శాతానికి, నికర ఎన్‌పిఎలు 2.77 శాతం నుంచి 2.56 శాతానికి దిగివచ్చాయి. వడ్డీ ఆదాయం రూ.4,255 కోట్ల నుంచి రూ.4,718 కోట్లకు పెరిగింది.





## అనిల్ కోసం ముఖేష్ తహతహ

**ముంబై, నవంబరు 7:** అనిల్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇన్‌ఫ్రాటెల్ దివాలా తీసిన విషయం విదితమే. అయితే ఈ కంపెనీ ఆస్తులను సొంతం చేసుకునే ప్రయత్నంలో ఉంది. అయితే ఆ సెటిల్‌మెంట్ ఎట్టకేలకు రెండేళ్ల తర్వాత ముగుస్తోంది. రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ ముంబైలోని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌లో తాజాగా దరఖాస్తును దాఖలు చేసింది. ఈ దరఖాస్తులో రిలయన్స్ ఇన్‌ఫ్రాటెల్ కంపెనీని, దాని ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎస్క్రో ఖాతాలో 3,720 కోట్ల రూపాయలను డిపాజిట్ చేసేందుకు సిద్ధమని వెల్లడించింది. దీని ద్వారా దివాలా తీసిన రిలయన్స్ కమ్యూనికేషన్ టెలికం టవర్ అండ్ ఫైబర్ ఆస్తులను జియో చేజిక్కించుకోనుంది.



అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ కమ్యూనికేషన్స్ టెలికం మార్కెట్లో తీవ్ర పోటీ కారణంగా కస్టమర్లను కోల్పోయింది. దీంతో బ్యాంకులకు చెల్లించాల్సిన రుణాలను డీఫాల్ట్ అయి కంపెనీ దివాళా తీసింది. అయితే కంపెనీకి రిలయన్స్ ఇన్‌ఫ్రాటెల్ కింద ఉన్న ఆస్తులను కొనుగోలు చేసేందుకు రిలయన్స్ జియో ఎంపికైంది. అయితే ఆస్తులను సొంతం చేసుకోవడంలో జాప్యం జరుగుతోంది. అయితే రిజల్యూషన్ నిధుల పంపిణీపై రుణదాతల మధ్య వివాదాలు కొనసాగుతున్నందున వాటి విలువ తగ్గుతోందని అక్టోబరు 20న ఎన్‌సిఎల్‌టికి సమర్పించిన నివేదికలో జియో తెలిపింది. ముఖేష్ అంబానీ, అనిల్ అంబానీల మధ్య కొన్నేళ్లుగా అనేక సమస్యలు ఉన్నప్పటికీ రిలయన్స్ కమ్యూనికేషన్స్ దివాళా తీయడంతో అనిల్ అంబానీ సామ్రాజ్యం కుప్పకూలింది. దీంతో ఆర్ కామ్ ఆస్తులను కొనుగోలు చేసేందుకు ఎవరూముందుకు రాకపోవడంతో ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ జియో ఆసక్తి చూపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.